


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



మాజీ మంత్రి
## ముద్రగడ మృతి
సీఎం చంద్రబాబు, లోకేష్ సంతాపం

- వివరాలు 4 లో..

# పాలనలో టెక్నాలజీ అనుసంధానం

- బిజినెస్ రూల్స్‌లో సంస్కరణలు అవసరం
- క్రౌడ్ సోర్సింగ్ ద్వారా ఫిర్యాదుల సమాచారం
- ఫైళ్ల క్లియరెన్స్ పేరిట అభివృద్ధి ఆలస్యం కాకూడదు
- 2017తో పోలిస్తే రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 20 శాతం వృద్ధి
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు

ప్రభుత్వ పాలనలో టెక్నాలజీ అనుసంధానం ద్వారా అవసరం లేని బిజినెస్ రూల్స్‌ను సంస్కరించుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. బిజినెస్ రూల్స్ రీ డ్రాఫ్ట్ చేసేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేసి సంస్కరణలు తీసుకు రావాలని నిర్దేశించారు. సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖలు అందిస్తున్న పౌరసేవలు, రాష్ట్రంలో యూరియా లభ్యతపై మంగళవారం సమీక్షించారు. దేవాదాయ, రహదారులు భవనాలు, ఆర్టీసీ, రవాణా, అగ్నిమాపక, వ్యవసాయ శాఖలు అందిస్తున్న వివిధ సేవలు, ప్రజల నుంచి వ్యక్తమవుతున్న సంతృప్త స్థాయిపై సూచనలు జారీ చేశారు. ప్రోయాక్టివ్ గవర్నెన్స్ అందించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

2






## డేటా డ్రైవెన్ గవర్నెన్స్‌తో
# రియల్ టైమ్ రిజల్ట్స్

నెలవారీ ఆర్థిక నివేదికలతో ఆశించిన పురోగతి

మంత్రులు, కార్యదర్శులతో సమీక్షలో సీఎం చంద్రబాబు

డేటా డ్రైవెన్ గవర్నెన్స్‌తో రియల్ టైమ్‌లో ఫలితాలు సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించారు. దీనికోసం దేశంలోనే మొదటిసారిగా మంత్లీ ఎకనామిక్ రిపోర్టుల ద్వారా వృద్ధిని సమీక్షించుకుంటున్నామని తెలిపారు. ఇక నుంచి ప్రతీ నెలా నెలవారీ ఆర్థిక నివేదికలను విడుదల చేస్తామని..దానికి అనుగు ణంగా రాష్ట్ర పురోగతి కోసం ప్రభుత్వ శాఖలు పని చేయాలని స్పష్టం చేశారు. సచివాలయంలో మంగళవారం మంత్రులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో ఎంఈఆర్‌పై మంగళవారం నిర్వహించిన సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం చేశారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టమ్ ద్వారా ఈ అర్జీలను వేగంగా పరిష్కరించి ప్రజలకు స్వాంతన కలిగించేలా జీరో పెండెన్సీ లక్ష్యం కావాలని నిర్దేశించారు.

3



2

## పర్యాటక పోలవరం

- టూరిజం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్
- అఖండ గోదావరిలో భాగంగా ప్రణాళిక
- ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- పాల్గొన్న అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు

## ఏపీలో సర్ గడువు పొడిగింపు

24 వరకు పెంచుతూ ఈసీ ఆదేశాలు




ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఐఆర్) షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం సవరించింది. సర్ గడువును ఈనెల 24 వరకూ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. 2026 జూలై 1ను అర్హత తేదీగా నిర్ణయించి సవరణ ప్రక్రియను కొనసాగించనున్నట్లు వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ మంగళవారం ఉదయం 10 గంటల సమయానికి 99.66 శాతం డిజిటలైజేషన్ పూర్తి అయింది. కొన్ని జిల్లాల్లో డిజిటలైజేషన్ ప్రక్రియ పెండింగ్‌లో ఉంది.

- వివరాలు 4 లో..

## ట్రస్టులు, దాతల ప్రివిలేజెస్‌లో మార్పులు

- విరాళాల నిర్వహణలో పారదర్శకతకు కొత్త నిబంధనలు
- టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

- వివరాలు 7 లో..

# సీమకు మరో భారీ పెట్టుబడి






- దాల్మియా సిమెంట్ రెండో దశ ప్లాంట్ విస్తరణ
- రూ.3,100 కోట్ల పెట్టుబడులతో శ్రీకారం
- నేడు కడప జిల్లాలో పనులకు శంకుస్థాపన
- ప్రభుత్వానికి పెరగనున్న రాయల్టీ ఆదాయం
- కడపకు చేరుకున్న మంత్రి నారా లోకేష్

ప్రజా ప్రభుత్వ పాలనలో రాయలసీమకు పెద్దఎత్తున పరిశ్రమలు తరలివస్తున్నాయి. పరిశ్రమల రాకతో ముఖ్యంగా రాయల సీమలోని కడప జిల్లా రూపురేఖలు శరవేగంగా మారుతున్నాయి. ఇప్పటికే సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ప్లాంట్‌లు క్యూ కట్టాయి. మే 22న జమ్మలమడుగు నియోజకవర్గం కొండాపురం మండలంలో సేల్ సౌర విద్యుత్ ప్రాజెక్టును ఇప్పటికే మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. రెండు నెలల వ్యవధిలోనే కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం మండలం చిన్నకొమెర్ల సమీపంలో దాల్మియా భారత్ సిమెంట్ పరిశ్రమ రెండో ప్లాంట్ విస్తరణ పనులకు బుధవారం లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు.దాల్మియా సిమెంట్ పరిశ్రమ రూ.3,100 కోట్ల పెట్టుబడితో ప్లాంట్ విస్తరణ పనులు చేపట్టనుంది. దాంతో కొత్తగా మరో 700 మందికి ఉపాధి లభిస్తుంది.

4

## హైదరాబాద్ చేరుకున్న ఏపీ వాసుల మృతదేహాలు



- అక్కడి నుంచి స్వగ్రామాలకు తరలింపు
- బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం
- కుటుంబాలకు ధైర్యం చెప్పిన మంత్రి
- ప్రవాసాంధ్రులకు అండగా ఏపీఎన్నార్టీ

- వివరాలు 9 లో..

అబద్ధాల పునాదులపై
## పుట్టిన గొడ్డలి పార్టీ



- మత్స్యకారుల దారుణంగా మోసగించారు
- రూ.10 లక్షల సాయాన్ని 'ముష్టి' అనడం జగన్ అవినీతి మనస్తత్వానికి నిదర్శనం
- అభివృద్ధిపై ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చకు సిద్ధం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

- వివరాలు 6 లో..

# పాలనలో టెక్నాలజీ అనుసంధానం

- బిజినెస్ రూల్స్‌లో సంస్కరణలు అవసరం
- క్రౌడ్ సోర్సింగ్ ద్వారా ఫిర్యాదుల సమాచారం
- ఫైళ్ల క్లియరెన్స్ పేరిట అభివృద్ధి ఆలస్యం కాకూడదు
- అవకాశాలు అందిపుచ్చుకునేలా నిబంధనల్లో వెసులుబాటు
- 2017తో పోలిస్తే రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 20 శాతం వృద్ధి
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు




అమరావతి(చైతన్యరథం): ప్రభుత్వ పాలనలో టెక్నాలజీ అను సంధానం ద్వారా అవసరం లేని బిజినెస్ రూల్స్‌ను సంస్కరించు కోవాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. బిజినెస్ రూల్స్ రీ డ్రాఫ్ట్ చేసేందుకు ఓ కమిటీని ఏర్పా టు చేసి సంస్కరణలు తీసుకురావాలని నిర్దేశించారు. సచివా లయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖలు అందిస్తున్న పౌరసేవలు, రాష్ట్రంలో యూరియా లభ్యతపై సమీక్షించారు. దేవాదాయ, రహదారులు భవనాలు, ఆర్టీసీ, రవాణా, అగ్నిమాపక, వ్యవసాయ శాఖలు అందిస్తున్న వివిధ సేవలు, ప్రజల నుంచి వ్యక్తం అవుతున్న సంతృప్త స్థాయిపై సూచనలు జారీ చేశారు. ప్రోయాక్టివ్ గవర్నెన్స్ అందించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఉన్నతాధికారులు సరైన నాయకత్వం అందిస్తేనే చిట్టచివరి వ్యక్తి వరకూ పాలనా ఫలితాలు అందుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో మెరుగైన ఫలితాలు అందేలా నిర్ణయాలు ఉండాలని సూచించారు. దేవాదాయశాఖలో ప్రసాదాల నాణ్యతతో పాటు ఆధ్యాత్మికతను మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని 21 ప్రముఖ దేవాలయా ల్లో విస్తృతమైన పొటెన్షియల్ ఉందని .. సరైన ప్రణాళిక ద్వారా వీటిని గ్రోత్ సెంటర్లుగా తీర్చిదిద్దాలని సూచనలు ఇచ్చారు. ఈ దేవాలయా లను ఆనుకుని ఆర్థిక కార్యకలాపాలు విస్తృతంగా పెరగాలన్నారు. పర్యాటక కార్యకలాపాలు పెరిగేం దుకు కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇక నుంచి అన్ని ఫిర్యాదులకు సంబంధించి క్రౌడ్ సోర్సింగ్ ద్వారా సమాచారం తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతీ అర్జీదారుకూ తగిన సమాధానం కూడా ఇవ్వాలని సూచించారు. అగ్నిమాపక శాఖలో సేవల ప్రమాణాలు పెంచాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో యూరియా సరఫరాపై రైతు సంఘాలు, ఆర్ఎస్‌కేల ద్వారా విస్తృ త ప్రచారం చేయాలని..యూరియా దుర్వినియోగం కాకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.



### మానవీయ కోణంలో అర్జీల పరిష్కారం

క్షేత్రస్థాయిలో ఉద్యోగులు, అధికారులు తప్పు చేస్తే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది..దీన్ని దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తగా వ్యవహ రించాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని బస్టాండ్‌లలోనూ ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపర్చాలని సూచించారు. బస్సులు ఖచ్చితమైన సమయానికి వచ్చే అంశంపై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో అవకాశాలను అంది పుచ్చుకోవాలని సూచించారు. గత పాలనలో రాజకీయ కక్షతో కొందరి భూములను 22ఏ కింద పెట్టి వివాదంలోకి నెట్టారన్నారు. ఇప్పటికీ 27 లక్షల మందికి పట్టాదారు పాసుపుస్తకాలు అందించామని, ఇంకా 72 లక్షల మందికి జారీ చేయాల్సి ఉందన్నారు. శెట్టిపల్లి భూ వివాదాన్ని పరిష్కరించటం ద్వారా రైతుల సమస్యలు తీరటంతో పాటు రూ.900 కోట్ల విలువైన భూమి ప్రభుత్వానికి వచ్చిందన్నారు. ఇలాంటి అవకాశాలనే అన్ లాక్ చేయాల్సి ఉందని అధికారులకు సూచించారు. పీజీఆర్ ఎస్‌తో పాటు వివిధ రకాలుగా వచ్చే ప్రతీ అర్జీ, ఫిర్యాదునూ మానవతా కోణంతో పరిష్కరించాలని సూచించారు. ఆర్థిక, ఆర్థికేతర అంశాలతో పాటు వ్యక్తిగత, సామాజిక అంశాల్లో వచ్చే ఫిర్యాదులపై తగిన నిర్ణయాలు వేగంగా తీసుకోవాలన్నారు. రొటీన్ గా ఉండే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అప్పుడే ప్రజల్లో సంతృప్తి వ్యక్తం అవుతుందని పేర్కొన్నారు. గ్రీవెన్స్‌లో పరిష్కారం ఆధారంగా ఫిర్యాదులు తగ్గుతున్నాయా లేక పెరుగు తున్నాయో విశ్లేషించాలని సూచించారు. సమస్యలు పరిష్కారం అయితే ఫిర్యాదుల సంఖ్య తగ్గుతుందన్నారు. అనంతరం ఆర్టీజీఎస్ రూపొందించిన గవర్నెన్స్ దట్ నెవర్ స్లీప్స్ మాసపత్రికను ఆవిష్కరించారు. ఈ సమీక్షకు మంత్రి పార్థసారథి వర్చువల్‌గా, ఆర్టీజీఎస్ నుంచి సీఎస్ సాయిప్రసాద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# పోలవరానికి పర్యాటక శోభ

- టూరిజం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్
- అఖండ గోదావరిలో భాగంగా ప్రణాళిక
- ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష పాల్గొన్న అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు

అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ జీవనాడి, బహుళార్థ సాధక ప్రాజెక్టు పోలవరానికి పర్యాటక శోభను తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రణాళికలు రచిస్తోంది. పోలవరం డ్యామ్‌తో పాటు గోదావరి నదీ తీరాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టిపెట్టారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు ప్రాంతంతో పాటు ప్రాజెక్టు దిగువన, ఎగువన టూరిజం డెవలప్‌మెంట్‌కు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. ఈ అంశంపై సీఎం క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్, టూరిజం శాఖ అధికా రులతో పాటు ఏజెన్సీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవా రం రాత్రి సమావేశమయ్యారు. నదీతీరం వెంట టూరిజం ప్రాజె క్టులతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రాజెక్టు వద్ద కేబుల్ బ్రిడ్జ్ డిజైన్, స్పిల్ వే బ్యూటిఫికేషన్ సహా మాస్టర్ ప్లాన్‌పై చర్చించారు. టూరిజం ప్రాజెక్టుల అభివృద్ధిలో అనుభవం ఉన్న నిప్పాన్ కోయి సంస్థ ప్రతినిధులు సీఎంకు ప్రజెంటేషన్ ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు సమీపంలో నదికి ఇరు వైపులా పర్యాటక ప్రాజెక్టులు ఏర్పాటుపై చర్చించారు. పోలవరం ప్రాజెక్టు ఎగువన భద్రాచలం సమీపం వరకు ఏపీ భూభాగంలో టూరిజం అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. సమృద్ధిగా నీటి వనరులు, పచ్చని కొండలు, అటవీ ప్రాంతాలతో మంచి పర్యాటక ప్రాంతంగా పోలవరం మారుతుందని భావిస్తున్నారు. ఎకో టూరిజం, రాక్ క్లైంబింగ్, వెల్‌నెస్ సెంటర్స్, డెస్టినేషన్ వెడ్డింగ్స్ వంటి వాటికి అనుకూలంగా మార్చాలని సూచించారు. ఈ నేపథ్యంలో పలు ప్రాజెక్టులు చేపట్టడం ద్వారా పర్యాటక రంగంలోనూ పోలవరాన్ని ప్రత్యేకంగా నిలపాలని పేర్కొన్నారు.



### నిప్పాన్ కోయి సంస్థ ప్రతిపాదనలు

ఇంజనీరింగ్ టూరిజం, రివర్ ఫ్రంట్ టూరిజం, అడ్వెంచర్ టూరిజం డెవలప్‌మెంట్‌కు ఈ ప్రాంతం అత్యంత అనుకూలమన్న ఏజెన్సీ..వాటర్ స్పోర్ట్స్‌కు సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని వివరించింది. స్పిల్ వే దిగువన నది మధ్యలో 500 ఎకరాల ఐ లాండ్ స్థలాన్ని అభివృద్ధి చేసే విషయంలో పలు డిజైన్ల ప్రతిపాదనలను అందించారు. అలాగే మధ్యలో ఉండే వాటర్ బాడీలు, కొండలను పర్యాటక ప్రాంతాలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలను సంస్థ ప్రతి నిధులు వివరించారు. స్పిల్ వే దిగువన కేబుల్ బ్రిడ్జ్ డిజైన్లపైనా ప్రజెంటేషన్ ఇచ్చారు. ఐలాండ్‌గా ఉన్న ప్రాంతంతో పాటు చుట్టుపక్కల మొత్తం 1,500 ఎకరాల్లో తీసుకురాదగిన ప్రాజెక్టులపై నిప్పాన్ కోయి సంస్థ ప్రజెంటేషన్‌లో పలు ప్రతిపాదనలు చేసింది. ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడంతోపాటు.. పర్యాటకంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రానికి ఆదాయం వస్తుందని, స్థానికంగా ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రజెంటేషన్ సందర్భంగా పలు సూచనలు చేశారు. అఖండ గోదావరి ప్రాజెక్టు కింద ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున పర్యాటక ప్రాజెక్టులు తీసుకువస్తామని స్పష్టం చేశారు. అధికారులు ఆ మేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమీక్షలో మంత్రి కందుల దుర్గేష్, అధికారులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# డేటా డ్రైవెన్ గవర్నెన్స్‌తో
# రియల్ టైమ్ రిజల్ట్స్





- నెలవారీ ఆర్థిక నివేదికలతో ఆశించిన పురోగతి
- పారిశ్రామికంగా అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యం
- అర్జీల పరిష్కారం, క్షేత్రస్థాయి పర్యటనలు తప్పనిసరి
- ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించాలి
- సుపరిపాలనతోనే ఫలితాలు, ప్రజలకు మెరుగైన సేవలు
- మంత్రులు, కార్యదర్శులతో సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): డేటా డ్రైవెన్ గవర్నెన్స్‌తో రియల్ టైమ్ రిజల్ట్స్ సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశించారు. డేటా డ్రైవెన్ గవర్నెన్స్ ఆధారంగా పాలనను మరింత సులభతరం చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. దీనికోసం దేశంలోనే మొదటిసారిగా మంత్లీ ఎకనామిక్ రిపోర్టుల ద్వారా వృద్ధిని సమీక్షించుకుంటున్నామని తెలిపారు. ఇక నుంచి ప్రతీ నెలా నెలవారీ ఆర్థిక నివేదికలను విడుదల చేస్తామని, దానికి అనుగుణంగా రాష్ట్ర పురోగతి కోసం ప్రభుత్వ శాఖలు పనిచేయాలని స్పష్టం చేశారు. సచివాలయంలో మంగళవారం మంత్రులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో ఎంఈఆర్‌పై మంగళవారం నిర్వహించిన సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం చేశారు. నెలవారీ ఆర్థిక నివేదికల ద్వారా ఎప్పటికప్పుడు రెవెన్యూ రాబడులను అంచనా వేసేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. అధికారులు, ఉద్యోగుల నెలవారీ పనితీరును, నైపుణ్యాలను కూడా ఎప్పటికప్పుడు అంచనా వేసు కుని ముందుకువెళతామని తెలిపారు.

## వనరుల సమర్థ వినియోగం ప్రభుత్వ లక్ష్యం

2019-2024 మధ్య అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నం అయ్యాయి. రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. సంక్షేమం, అభివృద్ధి, సుపరి పాలన కోసం రెండేళ్లుగా సమిష్టిగా పనిచేశాం. ప్రభుత్వ ఆలోచన లను అధికార యంత్రాంగం సమర్థంగా అమలు చేసింది. క్షేత్రస్థాయిలో కొంతవరకు ఆశించిన మార్పులు సాధించగలిగాం. మరిన్ని రంగాల్లో మరింతగా మెరుగుపడాలి. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా స్వర్ణాంధ్ర-2047 విజన్ రూపకల్పన చేశాం. తలసరి ఆదాయం, జీఎస్డీపీ లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. సుపరిపాలన అందించేలా ప్రతీ సోమవారం ఆర్టీజీఎస్ నుంచి సమీక్షలతో పాటు నాలుగు సార్లు మంత్రులు, కార్యదర్శుల సమావేశాలు, 7 సార్లు కలెక్టర్ల సదస్సులు నిర్వ హించాం. 19 ఎస్ఐపీబీ సమావేశాలు, 52 క్యాబినెట్ సమావే శాల ద్వారా పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. గత పాలనలో ఏపీపై పారిశ్రామికవేత్తలకు నమ్మకం పోయింది. మేం అధికారంలోకి వచ్చాక పరిస్థితిలో మార్పు తెచ్చాం. దేశంలోనే అత్యధిక పెట్టుబడులు ఆకర్షించాం. ఏపీ పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానంగా మారింది. పెట్టుబడులు, ఉపాధి అవకా శాలు పెరిగాయి. వనరులను సమర్థంగా వినియోగించుకోవాల న్నదే మా ప్రభుత్వ లక్ష్యం. ఏపీని పారిశ్రామికంగా అగ్రగామిగా నిలబెట్టాలనే ఆలోచనతో పనిచేస్తున్నాం. రాయలసీమ, ఉత్తరాం ధ్ర, కోస్తాంధ్ర ఇలా అన్ని




జిల్లాల్లో అపారమైన వనరులు, పెట్టుబ డి అవకాశాలు ఉన్నాయి. రేర్ ఎర్త్ మినరల్స్, సిలికా, గ్రానైట్, బాక్సైట్ సహా విలువైన వనరులను వాల్యూ అడిషన్ చేసేలా ప్రణాళికలు రూపొందించాం. ఇన్నోవేషన్ ద్వారా మెరుగైన ఫలితాలను సాధించేందుకు అవకాశం ఉంది. టెక్నాలజీ, వనరులు, నాలెడ్జి మన దగ్గర ఉన్నాయి. దానిని అందిపుచ్చుకునే నాయకత్వం మనకు కావాలి. పాలసీలు తీసుకురావటం సులభమే అయినా వాటిని అమలు చేయటమే అత్యంత కీలకం. ఇక నుంచి నెల వారీ ఆర్థిక నివేదికల ద్వారా ముందుకువెళ్లాలని నిర్ణయించాం. ప్రతీనెలా ఒకసారి కార్యదర్శులు, హెచ్‌వోడీల సమావేశం ద్వారా ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షించుకుం దామని తెలిపారు.

## అర్జీలు వేగంగా పరిష్కరించి ప్రజలకు స్వాంతన

గత పాలనలో కొన్ని ప్రభుత్వ శాఖల్లో పనితీరు మెరుగ్గా లేకపోవటంతో ప్రజల నుంచి పెద్దఎత్తున అర్జీలు వచ్చాయి. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టమ్ ద్వారా ఈ అర్జీలను వేగంగా పరిష్కరించి ప్రజలకు స్వాంతన కలిగించాలి. గత పాలకుల వల్ల రెవెన్యూ శాఖలో అధికంగా ఫిర్యాదులు వచ్చాయి. భూ వివాదాలకు సంబంధించిన అర్జీలను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాల్సి వచ్చింది. పీజీఆర్ఎస్‌లో జీరో పెండెన్సీ అనేది లక్ష్యం కావాలని అన్ని శాఖలకూ నిర్దేశిస్తున్నాను. శెట్టిపల్లి, వట్టిచెరుకూ రు, కంగుంది, గుటుపల్లి లాంటి ప్రాంతాల్లో భూ సమస్యలు పరిష్కరించాం. రీసర్వే ప్రక్రియ ద్వారా రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను ప్రతీ నెలా 9 తేదీన పంపిణీ చేస్తు న్నాం. ఇంకా 72 లక్షల పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేయాల్సి ఉంది. ప్రభుత్వ శాఖలు ఆర్జీల పరిష్కారం కోసం నిబంధనల్లో మార్పులు తీసుకురావడం, లేదంటే చట్టాలను సవరించే అంశంపై విశ్లేషణ చేయాలి. మెరుగ్గా పనిచేస్తే 15 శాతం వృద్ధి రేటును సాధించే అవకాశం ఉంది. పాలన సులభ తరం చేసేందుకు, రెవెన్యూ వసూళ్లు పెంచుకునేలా కొన్ని ఏఐ టూల్స్ కూడా రూపొందించాం. ఈ ఏడాది వివిధ ప్రభుత్వ శాఖ ల్లో 24 శాతం మేర రెవెన్యూ వసూళ్లు పెరిగాయి. జీఎస్డీపీ వృద్ధి రేటు 2017తో పోలిస్తే గత ఏడాదిలో 20 శాతం మేర పెరిగిం ది. కీలక స్థానాల్లో పనిచేస్తున్న కొందరు వ్యక్తులు అభివృద్ధి నిరోధ కులుగా పనిచేయటం సరికాదని హెచ్చరించారు.

## సుపరిపాలనను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లాలి

ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలోనూ పర్యటించాలి. ప్రజల సమస్యలు, వాస్తవాలు తెలియాలంటే క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే. వినూత్న ఆలోచనలతోనే సుపరిపాలనను క్షేత్రస్థాయికి తీసుకు వెళ్లాలి. మూడో ఏడాదిలోకి అడుగుపెట్టినప్పటికీ విద్యుత్ ఛార్జీల ను పెంచలేదు. ఐదేళ్ల పాటు విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని చెప్పిన మాటను నిలబెట్టుకున్నాం. తొలిసారి ట్రూ డౌన్‌ను కూడా అమలు చేస్తున్నాం. పట్టిసీమ నీటితో గోదావరి నుంచి కృష్ణా డెల్టా ఆయకట్టుకు నీరు అందించగలుగుతున్నాం. రాష్ట్రంలో చేపట్టిన జల సంరక్షణ కార్యక్రమాలు చక్కగా జరుగుతున్నాయి. ఎల్‌నినో కారణంగా తలెత్తిన తీవ్ర వర్షాభావ పరిస్థితులపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించాలి. ఒక మంచి అధికారి సమస్యలను పరిష్కరిస్తే... అద్భుతంగా పనిచేసే అధికారి అసలు సమస్యలనేవే తలెత్తకుండా చూస్తారనే కోణంలో అందరూ పనిచేయాలి. ముందుచూపుతో అంతా పనిచేస్తేనే మెరుగైన పాలనను, ఫలితా లను ప్రజలకు అందించగలం. 2027 మార్చి నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ఆగస్టు 14 తేదీన అనకాపల్లికి పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను విడుదల చేస్తాం. సెప్టెంబరు 1న వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను కూడా జాతికి అంకితం చేస్తాం. రాష్ట్రంలోని 36 ప్రాజెక్టుల ను కూడా ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం. ప్రతీ నెలా జరిగే మంత్లీ ఎకనామిక్ రిపోర్టుల ఆధారంగా ఎప్పటికప్పుడు సమీక్షిం చుకుని ముందుకువెళదామని పిలుపునిచ్చారు. రాష్ట్రాభివృద్ధిలో సహకరిస్తున్న అధికారులు, ఉద్యోగులందరికీ అభినందనలు తెలిపారు. ఈ సమావేశానికి మంత్రులు, సీఎస్ సాయిప్రసాద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, ఆయా శాఖల కార్యదర్శులు, హెచ్‌ఓడీలు హాజరయ్యారు.






చైతన్యరథం

# సీమకు పెట్టుబడుల వరద

- దాల్మియా సిమెంట్ రెండో దశ ప్లాంట్ విస్తరణ
- రూ.3,100 కోట్ల పెట్టుబడులతో శ్రీకారం
- నేడు కడప జిల్లాలో పనులకు శంకుస్థాపన
- ప్రభుత్వానికి పెరగనున్న రాయల్టీ ఆదాయం
- పాల్గొననున్న మంత్రి నారా లోకేష్



అమరావతి(చైతన్యరథం): ప్రజా ప్రభుత్వ పాలనలో రాయల సీమకు పెద్దఎత్తున పరిశ్రమలు తరలి వస్తున్నాయి. పరిశ్రమల రాకతో ముఖ్యంగా రాయల సీమలోని కడప జిల్లా రూపురేఖలు శరవేగంగా మారుతున్నాయి. ఇప్పటికే సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ప్లాంట్‌లు క్యూ కట్టాయి. ఈ ఏడాది మే 22న జమ్మలమడుగు నియోజకవర్గం కొండాపురం మండలంలో సేల్ సౌర విద్యుత్ ప్రాజెక్టును మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. రెండు నెలల వ్యవధిలోనే కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం మండలం చిన్నకొమెర్ల సమీపంలో దాల్మియా భారత్ సిమెంట్ పరిశ్రమ రెండో ప్లాంట్ విస్తరణ పనులకు బుధవారం లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు.

### రూ.3,100 కోట్ల పెట్టుబడి.. 700 మందికి ఉద్యోగాలు

దాల్మియా సిమెంట్ పరిశ్రమ రూ.3,100 కోట్ల పెట్టుబడితో ప్లాంట్ విస్తరణ పనులు చేపట్టనుంది. మైలవరం మండలంలోని చిన్నకొమెర్లలో ప్లాంటులో దాల్మియా సిమెంట్ ఏడాదికి 2.5 మిలియన్ టన్నుల క్లింకర్, 3.6 మిలియన్ టన్నుల సిమెంట్ ఉత్పత్తి చేస్తోంది. కొత్త ప్లాంట్ విస్తరణతో క్లింకర్ సామర్థ్యం 6.1 మిలియన్ టన్నులు, సిమెంట్ ఉత్పత్తి 9.6 మిలియన్ టన్నులకు చేరనుంది.ఇప్పటివరకు ఉన్న ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 950 మంది ఉపాధి పొందుతున్నారు. ఈ ప్లాంట్ విస్తరణతో కొత్తగా మరో 700 మందికి ఉపాధి లభిస్తుంది. మొత్తంగా 1,650 మందికి ఉపాధి, ఉద్యోగాల కల్పన జరగ నుంది. ఈ పెట్టుబడుల వల్ల అనుబంధ పరిశ్రమల్లో కూడా అదనపు ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి.

### ప్రభుత్వానికి ఏటా రూ.325 కోట్ల ఆదాయం

ప్రస్తుతం సంస్థ పన్నులు, మైనింగ్ రాయల్టీల రూపంలో రాష్ట్ర ఖజానాకు ఏడాదికి రూ.102 కోట్లు చెల్లిస్తోంది. ప్రతిపాదిత విస్తరణ పూర్తయిన తర్వాత ఈ వార్షిక ఆదాయం రూ.325కోట్లకు పెరుగుతుంది. దాల్మియా సంస్థ రెండో దశ విస్తరణ పనులను అత్యుత్తమ ప్రమాణాలతో గ్రీన్ ఇండస్ట్రీగా మార్చేందుకు కృషి చేయనుంది. సిమెంట్ పరిశ్రమకు అవసర మైన 80శాతం విద్యుత్‌ను పునరుత్పాదక విధానంలో తీసుకోనుంది. మొత్తం ప్రాజెక్ట్ విస్తీర్ణంలో 33శాతం గ్రీన్ బెల్ట్ అభివృద్ధి ద్వారా జీవ వైవిధ్య పరిరక్షణ,పరిశ్రమలో ఉపయోగించిన నీటిని పూర్తిగా పునర్వినియోగం చేసే జీరో లిక్విడ్ డిశ్చార్జ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తారు. సుమారు రూ.100 కోట్ల పెట్టుబడితో 130 అధిక సామర్థ్య బ్యాగ్ ఫిల్టర్లు ఏర్పాటు చేయనున్నారు.

### దేశంలో నాలుగో అతిపెద్ద సిమెంట్ తయారీ సంస్థ

దాల్మియా భారత్ గ్రూప్ ఎనిమిది దశాబ్దాలకు పైగా సిమెంట్, చక్కెర, విద్యుత్ రంగాల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తూ 54.7 మిలియన్ టన్నుల వార్షిక సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం, రూ.14,800 కోట్ల వార్షిక టర్నోవర్‌తో దేశంలో నాలుగో అతిపెద్ద సిమెంట్ తయారీ సంస్థగా నిలిచింది. సంస్థకు 12 రాష్ట్రాల్లో 19 సిమెంట్ కర్మాగారాలు, గ్రైండింగ్ యూనిట్లు ఉన్నాయి. ప్రస్తుతం దేశంలోని 23 రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వ హిస్తూ 33,000 మందికి పైగా డీలర్లు, సబ్-డీలర్ల నెట్‌వర్క్ ద్వారా వినియోగదారులకు సేవలందిస్తోంది.



## మాజీ మంత్రి ముద్రగడ మృతి

### సీఎం చంద్రబాబు, లోకేష్ సంతాపం

అమరావతి(చైతన్యరథం): మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం(73) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం సాయంత్రం పరిస్థితి విషమించడంతో మృతిచెందారు. ఆయన మృతికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ముద్రగడ మృతిపై మంత్రి నారా లోకేష్ ఒక ప్రకటనలో సంతా పం వ్యక్తం చేస్తూ నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఏపీలో సర్ గడువు పొడిగింపు

### 24 వరకు పెంచుతూ ఈసీ ఆదేశాలు

అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్‌ఐఆర్) షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం సవరించింది. సర్ గడువును ఈనెల 24వరకూ పొడిగిస్తూ ఆదేశాలు జారీచేసింది. 2026జూలై 1ను అర్హత తేదీగా నిర్ణయించి సవరణ ప్రక్రియను కొనసాగించనున్నట్లు వెల్లడించింది. సవరించిన షెడ్యూల్‌ను రాష్ట్రంలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని ఎన్నికల అధికారులను ఈసీ ఆదేశించింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 15 నుంచి జూలై 24వరకు బూత్‌స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు)ఇంటింటి సర్వే నిర్వహించనున్నారు. ఇదే గడువులో పోలింగ్‌కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను కూడా పూర్తి చేయనున్నారు.అనంతరం జూలై 31న ఓటర్ల ముసాయిదా జాబితాను (డ్రాఫ్ట్) ప్రచురించనున్నారు. ముసాయిదా జాబితా విడుదలైన తర్వాత జూలై 31నుంచి ఆగస్టు 30వరకు ఓటర్ల నుంచి క్లెయిమ్‌లు,అభ్యంతరాలను స్వీకరించనున్నారు. అందిన దరఖాస్తులు, అభ్యంతరాలను సెప్టెంబర్ 28 లోగా పరిశీలించి పరిష్కరించాల్సి ఉంటుంది. అనంతరం అక్టోబర్ 3, 2026న రాష్ట్రంలోని అన్నినియోజకవర్గాలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం అధికారికంగా ప్రచురించనుంది.ఈషెడ్యూల్ ప్రకారం ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపులు, చిరునామా సవరణలు వంటి ప్రక్రియలు నిర్దేశిత గడువులో పూర్తిచేయాలని ఎన్నికలసంఘం స్పష్టం చేసింది.

### 99.66 శాతం డిజిటలైజేషన్ పూర్తి



రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్) ఎన్యూమ రేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. జూలై 14న ఉదయం 10 గంటల సమయానికి రాష్ట్రం లో 99.66 శాతం డిజిటలైజేషన్ పూర్తి అయింది. రాష్ట్రంలోని మొత్తం 4.16 కోట్ల (4,16,27,694)మంది ఓటర్లలో ఇప్పటి వరకు 4.14 కోట్ల(4,14,86,830) మంది ఎన్యూమ రేషన్ ఫారా లు డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. గడిచిన ఒక్క రోజులోనే రాష్ట్రవ్యాప్తంగా 12.29లక్షల(12,29,224) ఫారాల డిజిటలైజేషన్ పూర్తి అయింది.

### 100 శాతం పూర్తయిన జిల్లాలు ఇవే

ఏలూరు, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, పోలవరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో 100 శాతం ప్రక్రియ పూర్తయింది. అలాగే శ్రీకాకుళం, పశ్చిమగోదావరి, మార్కాపురం, అనకాపల్లి, విజయనగరం, నంద్యాల, ప్రకాశం జిల్లాలోనూ 100శాతానికి ప్రక్రియ చేరింది. దీంతో మొత్తం 13 జిల్లాల్లో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయింది. కొన్ని జిల్లాల్లో డిజిటలైజేషన్ ప్రక్రియ పెండింగ్‌లో ఉంది.

### టీడీపీ కేడర్ ఆరోగ్యంపై

## లోకేష్ ప్రత్యేక దృష్టి

### 175 నియోజకవర్గాల్లో ఉచిత వైద్య పరీక్షలు

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ ఆలోచన మేరకు రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ కేడర్ (పార్టీ పదవుల్లో ఉన్నవారు)కి ఉచిత హెల్త్ స్క్రీనింగ్ నిర్వహించడానికి కార్యాచరణ రూపొందిస్తున్నారు. దీనిని స్థానిక ఎమ్మెల్యే/నియోజకవర్గ ఇన్చార్జి ఆధ్వర్యంలో పార్టీ వైద్య విభాగం సమన్వయంతో నిర్వహించాలి. ఏ నియోజకవర్గానికి చెందిన వారు ఆయా నియోజకవర్గంలోనే ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. Complete Blood Picture (CBP), HbA1c, Random Blood Sugar (RBS), Liver Function Test (LFT), Lipid Profile, Serum Creatinine వంటి ముఖ్యమైన పరీక్షలను ఉచితంగా చేయడంతో పాటు వైద్యులు తగిన సలహాలు, సూచనలు ఇస్తారు.

తెలుగుదేశంపార్టీ పదవుల్లో ఉన్న వారి ఆరోగ్య పరిరక్షణకు నాయకత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. ఈ నేపథ్యంలో జూలై 6వ తేదీ నుంచి పైలట్ ప్రాజెక్టుగా మంగళగిరి నియోజకవర్గంలో ఉచిత హెల్త్ స్క్రీనింగ్ విజయవంతంగా కొనసాగుతోంది. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన వారికి తాడేపల్లిలోని మెడ్‌స్టార్ హాస్పిటల్,మంగళగిరిలోని ఎన్‌ఆర్‌ఐ హాస్పిటల్‌లో ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. మంగళగిరిలో పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కమిటీల్లో ఉన్నవారు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు.

"చికిత్స కన్నా నివారణ మేలు-ఆరోగ్యవంతమైన కేడర్-బలమైన తెలుగుదేశం పార్టీ కుటుంబం" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. "నివారించండి-ముందే గుర్తించండి-ఆరోగ్యాన్ని కాపాడు కోండి" సందేశంతో నిర్వహిస్తున్న ఈ హెల్త్ స్క్రీనింగ్ ద్వారా ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి ఉచిత వైద్యం అందిస్తున్నారు.

# కడపకు చేరుకున్న మంత్రి లోకేష్

- ఘనస్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు
- ప్రజల నుంచి అర్జీల స్వీకరణ





కడప(చైతన్యరథం): జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి నారా లోకేష్ మంగళవారం రాత్రి కడప విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం మండలం కరమలవారిపల్లికి చేరుకు న్న ఆయన తన కోసం వేచిఉన్న ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వారితో కలిసి ఫొటోలు దిగారు. అందరినీ ఆప్యాయంగా పలక రించారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. రాత్రికి జమ్మలమడుగు నియోజకవర్గం కరమలవారిపల్లి వద్ద లోకేష్ బస చేయనున్నారు. బుధవారం చిన్నకొమెర్ల వద్ద దాల్మియా సిమెంట్ ప్లాంట్ విస్తరణ పనులకు శంకుస్థాపన చేయను న్నారు. అనంతరం ప్రొద్దుటూరు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో పాల్గొంటారు.

















# అబద్ధాల పునాదులపై పుట్టిందే గొడ్డలి పార్టీ

- మత్స్యకారుల సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదు
- వైసీపీ హయాంలో 277మంది మత్స్యకారులు మృతిచెందినా ఒక్కరినీ పరామర్శించలేదు
- రూ.10 లక్షల సాయాన్ని 'ముష్టి' అనడం జగన్ అవినీతి మనస్తత్వానికి నిదర్శనం
- 10 నాటికల్ మైల్స్‌ను 10 కిలోమీటర్లుగా చెప్పడం జగన్ అజ్ఞానానికి ప్రతీక
- అభివృద్ధిపై ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చకు సిద్ధం
- సవాల్ చేసిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి (చైతన్య రథం): అబద్ధాలు, అసత్య ప్రచారంతో రాజకీయాలు చేసే పార్టీ వైసీపీ అని, అలాంటి పార్టీ అధ్యక్షుడు జగన్‌రెడ్డికి మత్స్యకారుల సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు లేదని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విశాఖ పర్యటనను జగన్‌రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాకుండా రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకున్నారని విమర్శించారు. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన జగన్‌రెడ్డి మరోసారి నిరాశపరిచారని పేర్కొన్నారు. విశాఖ సముద్రంలో ప్రకృతి వైపరీత్యం కారణంగా ఆరుగురు మత్స్యకారులు గల్లంతైన ఘటన బాధాకరమని మంత్రి తెలిపారు. అయితే సమాచారం అందిన వెంటనే ప్రభుత్వం యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి సహాయక చర్యలు ప్రారంభించిందన్నారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేశాయని వివరించారు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడి బైక్ ఢీకొని గొర్లె కాపరి దానయ్య మృతి చెందిన ఘటనలో బాధిత కుటుంబాన్ని పరామర్శించకుండా రాజకీయ విమర్శలకే పరిమితమయ్యారని అన్నారు.

విశాఖ తీరంలో ప్రమాదం జరిగిన ప్రదేశం 10 నాటికల్ మైల్స్ దూరంలో ఉండగా, దానిని 10 కిలోమీటర్లలోపే జరిగిందని జగన్‌రెడ్డి చెప్పడం ఆయనకు ప్రాథమిక అవగాహన కూడా లేదనే విషయాన్ని బయటపెడుతోందన్నారు. నాటికల్ మైల్స్, కిలోమీటర్ల మధ్య తేడా తెలియకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రకృతి వైపరీత్యాల కారణంగా సముద్రంలో వేటకు వెళ్లిన 277 మంది మత్స్యకారులు ప్రాణాలు కోల్పోయినా, అప్పటి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఒక్క కుటుంబాన్ని కూడా పరామర్శించలేదని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు మత్స్యకారులపై ప్రేమ చూపించడం రాజకీయ నాటకమేనని విమర్శించారు. విశాఖ ఘటనలో బాధితుల ఆచూకీపై స్పష్టత రాకముందే




కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించిన ప్రభుత్వం మానవత్వంతో వ్యవహరించిందన్నారు. ఆ సహాయాన్ని కూడా 'ముష్టి'గా అభివర్ణించడం ప్రజల బాధలను అవమానించడమేనని పేర్కొన్నారు.

ప్రతి మత్స్యకార పడవకు ట్రాన్స్‌పాండర్లు అమర్చి, అత్యవసర పరిస్థితుల్లో అలారం బటన్ నొక్కగానే ప్రభుత్వానికి సమాచారం చేరే విధంగా ఆధునిక వ్యవస్థను అమలు చేశామని మంత్రి తెలిపారు. ప్రమాదం జరిగే సమయంలో పడవలో ఉన్న వ్యక్తులు ట్రాన్స్‌పాండర్ స్విచ్ నొక్కకపోవడం వలన ఆచూకీ లభించలేదని తెలిపారు. ఘటన జరిగిన రోజు తనకు కంటి శస్త్రచికిత్స జరగటంతో స్వయంగా వెళ్లలేకపోయినా, వెంటనే మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను పంపించి పరిస్థితిని పర్యవేక్షించామని చెప్పారు. మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో మత్స్యకార భరోసా పథకం కింద రూ.531 కోట్లు మాత్రమే ఖర్చు చేయగా, కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే రూ.511 కోట్లు మత్స్యకారులకు అందచేసామని వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించడంతో పాటు కొత్త బోట్లు, వలలు, తెప్పల పంపిణీ కార్యక్రమాలను పునఃప్రారంభించామని వెల్లడించారు.

మాజీ మంత్రి అప్పలరాజు కుమారుడికి సంబంధించిన రోడ్డు ప్రమాదం కేసులో వాస్తవాలను దాచిపెట్టే ప్రయత్నం జరిగినప్పటికీ, సీసీ కెమెరా దృశ్యాలతో నిజాలు వెలుగులోకి వచ్చాయని చెప్పారు. ప్రమాదాలు అకస్మాత్తుగా జరుగుతాయి, కానీ ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడిని హాస్పిటల్‌కు తరలించకుండా, తన కొడుకును కాపాడుకునేందుకు వేరే వ్యక్తి యాక్సిడెంట్ చేసినట్లు చిత్రీకరించేందుకు ప్రయత్నం చేసిన మాజీ మంత్రి కుటిల మనస్తత్వం ఏంటో బయటపడిందని అన్నారు. సమయానికి బాధితుడిని హాస్పిటల్‌కు తరలించి ఉంటే అతను బతికే అవకాశం ఉండేదని, చట్టం ముందు ఎవరూ అతీతులు కాదని, ఈ వ్యవహారంలోనూ న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధిపై జగన్‌రెడ్డితో ఎప్పుడైనా బహిరంగ చర్చకు సిద్ధమని మంత్రి సవాల్ విసిరారు. ప్రత్యక్షంగా అయినా, ఆన్‌లైన్‌లో అయినా ప్రజల ముందే వాస్తవాలు వెల్లడించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. అసత్య ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు ఇక ఫలించవని, ప్రజలు ఇప్పటికే వైసీపీ నిజస్వరూపాన్ని గుర్తించారని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.




## రవాణా రంగ అభివృద్ధే లక్ష్యం

- ప్రైవేట్ బస్సుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- పన్ను తగ్గింపుపై నిర్వహించిన కృతజ్ఞత సభలో మంత్రి మండిపల్లి
- ఏపీ ప్రైవేట్ బస్సు అసోసియేషన్ లోగో ఆవిష్కరించిన మంత్రి

అమరావతి (చైతన్య రథం): రవాణా రంగ అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రవాణా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. అంతరాష్ట్ర బస్సుల పన్ను రూ.4వేల నుంచి రూ.2.5వేలకు తగ్గింపుకు కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో.. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ బస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని సృజన కళ్యాణ వెన్యూలో కృతజ్ఞత సభ నిర్వహించారు. కార్యక్రమానికి రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టూరిస్ట్ బస్సుల పన్ను మినహాయింపు నిర్ణయం తీసుకోవడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వెనుక మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చొరవ, నిరంతర కృషి ఎనలేనిదని కొనియాడారు. గత ప్రభుత్వాలు చేయలేని పనిని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సునాయాసంగా చేసి చూపించారని అభినందించారు.

మంత్రి మాట్లాడుతూ.. రవాణా రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రైవేట్ బస్సుల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించామని తెలిపారు. రవాణా భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, రవాణా రంగంలో ఉన్న ప్రతి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రైవేట్ ఆపరేటర్లకు బీవోటీ విధానంలో టెర్మినల్ ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. అనంతరం మంత్రి ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ బస్సు అసోసియేషన్ నూతన లోగోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గౌతమ్ కిరణ్, ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## ముంబయిలో డిప్యూటీ సీఎం పవన్‌ను పరామర్శించిన మంత్రి కందుల దుర్గేష్

త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలోకి వస్తారని ఆకాంక్ష

అమరావతి: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ముంబయిలో పరామర్శించారు. ఇటీవల కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకుని ముంబయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రిలో కోలుకుంటున్న డిప్యూటీ సీఎంను మంత్రి దుర్గేష్ స్వయంగా కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కుడి భుజానికి జరిగిన శస్త్రచికిత్స విజయ వంతం కావడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చాలా వేగంగా కోలుకుంటున్నారని, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో త్వరలోనే మళ్లీ ప్రజాక్షేత్రంలోకి వస్తారనికాంక్షించారు. వైద్యుల సూచనల మేరకు ఆయనకు ప్రస్తుతం తగిన విశ్రాంతి అవసరమని, ఆరోగ్యంపట్ల తగినజాగ్రత్తలు తీసుకోవా



లని కోరినట్లు మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న సమయంలోనూ నిరంతరం ప్రజాసేవగురించే తపించడం డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పట్టుదలకు నిదర్శనమని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ క్షేత్రస్థాయి బలోపేతానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన అందించిన దిశానిర్దేశం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, డిప్యూటీ సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లోనూ ఆయన పార్టీ నిర్మాణంపై చూపిస్తున్న అంకిత భావాన్ని మంత్రి దుర్గేష్ కొనియాడారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌ను కలిసిన వారిలో మంత్రి దుర్గేష్‌తోపాటు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ (ఏపీఎంఎస్ఐడీసీ) చిల్లపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

## పరామర్శల పేరుతో జగన్ దొంగ నాటకాలు

- మత్స్యకారులను ఏం ఉద్ధరించారని జగన్ విశాఖ వెళ్లారు?
- ప్రమాదం జరిగిన 72 గంటల్లోనే రూ.10 లక్షల పరిహారమిచ్చాం
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

అమరావతి (చైతన్య రథం): పరామర్శల పేరుతో జగన్ దొంగ నాటకాలు సిగ్గుచేటని విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు. మంగళవారం విడుదలచేసిన పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ ..."గత 5 ఏళ్లు వైసీపీ హయాంలో మత్స్యకారులను ఏం ఉద్ధరించారని జగన్ విశాఖ వెళ్తున్నారు? విశాఖలో మత్స్యకారుల బోటు గల్లంతు ప్రమాదం జరిగిన 72 గంటల్లోనే ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షలు పరిహారం అందజేశాం. మత్స్యకారులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలిచింది. వైసీపీ 5 ఐదేళ్ల పాలనలో 63మంది మత్స్యకారులు సముద్రం లో గల్లంతయ్యారు. నాడు కనీసం వాళ్ళకి డెత్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వకుండా జగన్ పరిహారం ఎగ్గొట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ ఫైల్స్ అన్నీ క్లియర్ చేసి మత్స్యకారులకు రూ.3.15కోట్లు పరిహారం చెల్లించాం. మత్స్యకారులకు పరిహారం ఇవ్వకుండా ఎగ్గొట్టిన జగన్ నేడు ఏ మొహం పెట్టుకొని విశాఖపట్నం పర్యటనకు వెళ్లారు? మత్స్యకారులకు సబ్సిడీకి వలలు, పడవలు అందిస్తున్నాం. మత్స్యకారులకు ఎప్పుడూ అండగా నిలిచింది తెలుగుదేశమే. జువ్వలదిన్నె ఘటనలోనూ కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు జగన్ ప్రయత్నించారు. మత్స్యకారులను రాజకీయంగా వాడుకోవడం తప్ప జగన్ వారికి చేసిందేమీలేదు" అని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ట్రస్టులు, దాతల ప్రివిలేజెస్‌లో మార్పులు

- విరాళాల నిర్వహణలో పారదర్శకతకు కొత్త నిబంధనలు
- నేటి అర్ధరాత్రి నుంచి అమలు
- ఎస్ఎస్‌డి భక్తులకు నూతన షెడ్లు, క్యూలైన్లు
- రూ.17.84 కోట్లతో ఒంటిమిట్టలో 100 గదుల నిర్మాణం
- 791మందిని సంభావన వేద పండితులుగా నియామకం
- టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు



తిరుమల (చైతన్య రథం): టీటీడీలోని వివిధ ట్రస్టులు, స్కీమ్‌లకు విరాళాలు అందించే దాతలకు కల్పిస్తున్న ప్రివిలేజెస్‌లో పలు మార్పులు చేస్తున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు చెప్పారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో మంగళవారం టీటీడీ బోర్డు సమావేశం జరిగింది. అనంతరం టీటీడీ ఛైర్మన్, ఈవో ముద్దాడ రవిచంద్రతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ మాట్లాడుతూ, విరాళాల నిర్వహణలో మరింత పారదర్శకత, ఏకరీతి (యూనిఫార్మిటీ) తీసుకురావడానికి టీటీడీకి చెందిన అన్ని ట్రస్టులు, పథకాలకు విరాళాలు అందించే దాతలకు కల్పించే ప్రివిలేజెస్‌లో పలు మార్పులు చేపట్టామన్నారు. ఈ కొత్త నిబంధనలు ఈరోజు అర్ధరాత్రి నుంచి అమలులోకి వస్తాయని తెలిపారు. అయితే, ఇప్పటికే వివిధ ట్రస్టులు, పథకాలకు విరాళాలు అందించిన దాతలకు ప్రస్తుతం అమలులో ఉన్న ప్రివిలేజెస్ యథావిధిగా కొనసాగుతాయని చెప్పారు.

బోర్డు సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తిరుమలలో ఎస్ఎస్డీ టోకెన్లు కలిగిన భక్తులు వేచి ఉండేందుకు ఆళ్వార్ ట్యాంక్ సమీపంలో రూ.6.31 కోట్లతో శాశ్వత షెల్టర్లు, క్యూలైన్లు, మరుగుదొడ్లు నిర్మించేందుకు టెండర్లకు ఆమోదం తెలిపారు. తిరుమలలోని కుమారధార, పసుపుధార డ్యామ్‌లు మరింత పటిష్టంగా ఉండేందుకు డబుల్ లేన్ వంతెన నిర్మాణానికి రూ.2.77 కోట్లు మంజూరు చేశారు. తిరుమలలో గ్రీన్ ఎనర్జీ అభివృద్ధిలో భాగంగా జీఎన్సీ సమీపంలో 800 కిలోవాట్ల విండ్ టర్బైన్ జనరేటర్‌ను విష్ విండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ విరాళంగా ఏర్పాటు చేసి, టీటీడీకి 25 సంవత్సరాల పాటు నిరంతరాయంగా విద్యుత్ అందించేందుకు ఆమోదం తెలిపారు.

తిరుమల ఎస్వీ మ్యూజియంలో 12 ఏళ్లు పైబడిన సందర్శకులకు జీఎస్టీతో కలిపి రూ.50 ప్రవేశ రుసుము నిర్ణయించడంతో పాటు, మ్యూజియం నిర్వహణ బాధ్యతలను టాటా సంస్థ ద్వారా నిర్వహించేందుకు గాను ఆ సంస్థను కోరాలని నిర్ణయించారు. తిరుమల కాకులమానుతిప్ప సమీపంలోని 25 ఏళ్లకు పైబడిన పాత ఘన వ్యర్థాలను బయో-రిమీడియేషన్, బయో-మైనింగ్ ద్వారా శాస్త్రీయంగా శుద్ధి చేయడానికి రూ.5 కోట్లు మంజూరు చేశారు. భక్తుల భద్రత దృష్ట్యా తిరుమల, తిరుపతిలోని టీటీడీ ఆలయాలు, విశ్రాంతి భవనాల్లో అగ్నిమాపక వ్యవస్థల సమగ్ర నిర్వహణ కోసం రూ.2.35 కోట్లతో నిర్వహణ పనులను నిరంతరాయంగా కొనసాగించాలని నిర్ణయించారు. తిరుమలలోని డీబీసీ, ఏటీసీ విశ్రాంతి భవనాల వద్ద ఉన్న 12 పాత భవనాలను తొలగించి, వాటి స్థానంలో దాతల సహకారంతో నూతన భవనాలు నిర్మించేందుకు నిర్ణయించారు.

2027వ సంవత్సరానికి సంబంధించి శ్రీవారి క్యాలెండర్లు, డైరీలు ముద్రించేందుకు కూడా టీటీడీ బోర్డు నిర్ణయించింది. ఇందులో 10 లక్షల డైరీలు, 13.50 లక్షల 12 పేజీల క్యాలెండర్లు, 75 వేల 6 పేజీల క్యాలెండర్లు ముద్రించేందుకు ఆమోదం తెలిపారు. తిరుమల ఆక్టోపస్ బేస్ క్యాంప్‌లో అదనపు మౌలిక సదుపాయాల కల్పనకు, ఎఫ్ఎంఎస్ సేవలకు రూ.2.91 కోట్లు మంజూరు చేశారు. ఒంటిమిట్ట శ్రీ సీతా లక్ష్మణ సమేత కోదండరామస్వామివారి మూలవర్లకు బంగారు కవచాల తయారీకి టీటీడీ ట్రెజరీలోని వెయ్యి గ్రాముల బంగారాన్ని వినియోగించుకునేందుకు ఆమోదం తెలిపారు. రూ.17.84 కోట్లతో ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయం వద్ద యాత్రికుల సౌకర్యార్థం 100 గదులతో విశ్రాంతి గృహం నిర్మాణానికి టెండర్లు ఆమోదించారు. అలాగే ఆలయం ఈశాన్య మాడవీధి విస్తరణ, యాత్రికుల సౌకర్యాల అభివృద్ధి కోసం 6,103 చదరపు అడుగుల భూమి సేకరణ నిమిత్తం జిల్లా యంత్రాంగానికి రూ.2.11 కోట్ల చెల్లింపునకు బోర్డు ఆమోదం తెలిపింది.

తిరుపతిలోని శ్రీ తాతయ్యగుంట గంగమ్మ అమ్మవారి ఆలయంలో ముఖ మండపంపై సాలహారం నిర్మాణం, మిగిలిన ప్రాకార గోడ నిర్మాణానికి రూ.2.50 కోట్లతో టెండర్‌కు ఆమోదం తెలిపారు. టీటీడీ లాంటి ధార్మిక సంస్థలో ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, ఆధర్వణ వేదాలను నిరంతరాయంగా పారాయణం జరిగేలా చర్యలు చేపట్టామని, ఇందులో భాగంగా రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలలో కూడా నిత్య పారాయణం, లోక కల్యాణం జరిగేలా వేద పారాయణ స్కీం ద్వారా 791 మందిని సంభావన వేద పండితులుగా నియమించేందుకు నిర్ణయించారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్, దాస సాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టు, ఎస్వీ సంగీత, నృత్య కళాశాల తదితర విభాగాల్లో సేవలందిస్తున్న కళాకారుల పారితోషికాన్ని వారి నైపుణ్యాన్ని బట్టి పెంచేందుకు ఆమోదం తెలిపారు. టీటీడీ క్యాంటీన్ల విభాగంలో ఉన్న 65 సర్వర్ల పోస్టులను క్యాటరింగ్ సూపర్‌వైజర్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కూడా నిర్ణయించారు. ఈ సమావేశంలో పలువురు బోర్డు సభ్యులు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో డా.ఎ.శరత్, సివిఎస్వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 201 కుటుంబాల వందేళ్ల సమస్యకు పరిష్కారం

- పుల్లడిగుంట గ్రామ ప్రజలకు తీపి కబురు
- నిషేధిత జాబితాలో ఉన్న ఇళ్ల స్థలాలకు పూర్తి హక్కులు
- శెట్టిపల్లి, వట్టిచెరుకూరు, కుంగుంది బాటలో పుల్లడిగుంట
- ముందు మిగిలిన దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం
- రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి

అమరావతి (చైతన్య రథం): దీర్ఘకాలికంగా నిషేధిత జాబితాలో ఉండి హక్కులకు నోచుకోని గ్రామాలకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందిస్తోంది. తాజాగా వందేళ్ల నుండి నిషేధిత జాబితాలో ఉండి హక్కులకు నోచుకోని పుల్లడిగుంట గ్రామ ప్రజలందరి సమస్యను తీర్చింది. ఈ గ్రామంలో ఉన్న 201 కుటుంబాలకు సంబంధించిన ఇళ్లు అన్నీ కూడా నిషేధిత జాబితాలో ఉన్నాయి. వందేళ్ల క్రితమే ఈ గ్రామంలో ఇళ్లు నిర్మించుకున్నారు. ఎప్పటి నుండో గ్రామ పంచాయితీకి పన్నులు కడుతున్నారు. చాలా ఏళ్ల కాలం నుండి కరెంట్ బిల్లులు చెల్లిస్తున్నారు. ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం కార్నెపాడు రెవెన్యూ గ్రామానికి హామ్లెట్‌గా ఉన్న పుల్లడిగుంట ప్రజలు తమ సమస్యను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకొచ్చారు. తోపు పోరంబోకుగా వర్గీకరించబడ్డ తమ గ్రామం మొత్తం ఉన్న ప్రాంతాన్ని నిషేధిత జాబితా నుండి తొలగించి గ్రామ ప్రాంతంగా వర్గీకరించాలని కోరుతూ ఆ గ్రామ పంచాయితీ తీర్మానం చేసి పంపించింది. ఈ సమస్య తీవ్రతను గమనించిన మంత్రి అనగాని సత్యప్రసాద్, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లగా, ఆయన ఆదేశాల మేరకు అధికారులతో గ్రామ రికార్డులను పరిశీలించారు. వందేళ్ల నుండి అక్కడ ప్రజలు ఇళ్లు నిర్మించుకొని ఉంటున్నారని, 8.51 ఎకరాల్లో ఇళ్లు, అంతర్గత రోడ్లు నిర్మించి ఉన్నాయని రీ-సర్వేలో తేలిందని నిర్ధారించారు. ఈ ఇళ్లకు పక్కనే ప్రభుత్వ ఉర్దూ పాఠశాల, రామాలయం, మసీదు కూడా ఉన్నాయి. వీటితోపాటు ఎకరం 27 సెంట్ల ఖాళీ భూమి కూడా ఉంది.

జిల్లా అధికారుల నుండి వచ్చిన నివేదిక ఆధారంగా తోపు పోరంబోకుగా ఉన్న భూమిని గ్రామ ప్రాంతంగా మార్చాలని, ఖాళీ స్థలాన్ని ప్రభుత్వ స్థలంగా పేర్కొనాలని, ఇళ్ల స్థలాలు ఉన్న 8.51




ఎకరాలను నిషేధిత జాబితా నుండి తొలగించాలని రెవెన్యూ శాఖ ప్రతిపాదించింది. అదే విధంగా పక్కనే ఉన్న ఎకరం 27 సెంట్లను ప్రభుత్వ స్థలంగా పేర్కొంటూ, ఈ స్థలంతోపాటు ప్రభుత్వ ఉర్దూ పాఠశాల, రామాలయం, మసీదు స్థలాలను నిషేధిత జాబితాలో ఉంచాలని కోరుతూ రాష్ట్ర మంత్రివర్గానికి ప్రతిపాదనలు పంపగా అనుమతి లభించింది. దీంతో పుల్లడిగుంట వందేళ్ల సమస్యకు పరిష్కారం చూపుతూ ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు ఇవ్వనున్నారు.

### ముందు మరిన్ని దీర్ఘకాలిక రెవెన్యూ సమస్యలకు పరిష్కారం: మంత్రి అనగాని

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉండి హక్కులకు నోచుకోని గ్రామాలకు విముక్తి కల్గించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. తిరుపతి జిల్లా శెట్టిపల్లి గ్రామంలో దశాబ్దాల కాలం నుండి హక్కుల్లేక ఇబ్బందులు పడుతున్న రెండు వేలమంది సమస్యను పరిష్కరించి వారి జీవితాల్లో వెలుగు నింపామన్నారు. అదే విధంగా బ్రిటిష్ అధికారులు చేసిన పొరపాటు కారణంగా 120 ఏళ్ల నుండి నిషేధిత జాబితాలో ఉన్న మండల కేంద్రమైన వట్టిచెరుకూరులోని 5 వేల మంది ప్రజలకు వారి ఆస్తులపై హక్కులు కల్పించామన్నారు. ఆ తర్వాత కుప్పం నియోజకవర్గంలోని కుంగుంది గ్రామంలో 61 ఏళ్ల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి 322 మంది పేదలకు డీకేటీ పట్టాలను అందజేశామన్నారు. వ్యక్తులకు కాకుండా సమూహంగా ఒకే రకమైన సమస్య ఎదుర్కొంటున్న వారికి హక్కులు కల్పించేందుకు రెవెన్యూ శాఖ విశేషంగా కృషి చేస్తోందని, ముందు ఇలాంటి సమస్యలున్న గ్రామాలకు విముక్తి కల్పిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.



## 17 ఏళ్ల నిరీక్షణకు తెర!

- కారుణ్య నియామకంతో న్యాయం పొందిన మృతుడి కుమారుడు
- సీఎం హామీ నెరవేర్చిన కూటమి ప్రభుత్వం..
- మంత్రి జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందజేత

అమరావతి (చైతన్య రథం): కాకినాడ ఆర్ అండ్ బీ డివిజన్‌లో పనిచేస్తూ మరణించిన గ్యాంగ్ మజ్దూర్ కేవీ అప్పారావు కుమారుడికి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకం ఖరారైంది. కాకినాడ డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో అనారోగ్యంతో అప్పారావు మృతి చెందగా, అప్పటి నుంచి ఆయన కుటుంబం కారుణ్య నియామకం కోసం ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులను ఏళ్ల తరబడి కోరుతూ వచ్చింది. 2009 నుంచి పెండింగ్‌లో ఉన్న ఈ అంశంపై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఎట్టకేలకు పరిష్కారం లభించింది.ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పెండింగ్ కారుణ్య నియామకాల బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామని చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ, కూటమి ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఈ నిర్ణయం తీసుకుంది. మృతుడి కుమారుడు కే లక్ష్మణ్ కుమార్‌కు మంత్రి జనార్ధన్ రెడ్డి స్వయంగా సచివాలయంలోని తన కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆయనను అభినందించగా, తనకు లభించిన ఉద్యోగానికి లక్ష్మణ్ కుమార్ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలుకుతూ లభించిన ఈ న్యాయంపై బాధిత కుటుంబం సంతోషం వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిలకు కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గెల్లి జయలక్ష్మి అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్య రథం): వియత్నాం బోటు ప్రమాదంలో మరణించిన గెల్లి జయలక్ష్మి భౌతికకాయానికి మంత్రి కొల్లు రవీంద్ర ఘన నివాళి అర్పించారు. ఉదయం శంషాబాద్ నుంచి మచిలీపట్నం చేరుకున్న భౌతిక కాయాన్ని అంబులెన్సు నుంచి దింపడం నుంచి అంత్యక్రియల ఏర్పాటు వరకూ అన్నింటినీ దగ్గరుండి పర్యవేక్షించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గెల్లి కిషోర్‌కు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జయలక్ష్మి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి కొల్లు రవీంద్ర భరోసా ఇచ్చారు.

# ఇక నెలవారీ ఆర్థిక నివేదిక

- దేశంలోనే సరికొత్త పరిపాలనా విధానానికి శ్రీకారం
- డేటా ఆధారిత సుపరిపాలన, జీరో పెండెన్సీ, క్షేత్రస్థాయి పర్యవేక్షణ
- స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనే ప్రభుత్వ ధ్యేయం
- సమాచార, పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి




అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రం ఇప్పటి వరకు అమలు చేయని సరికొత్త పరిపాలనా విధానానికి నాంది పలికిందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి తెలిపారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా ఆర్థిక నివేదికలు వార్షిక ప్రాతిపదికన మాత్రమే రూపొందించే ఆనవాయితీ ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ప్రతి నెలా "నెలవారీ ఆర్థిక నివేదిక" రూపొందించే వినూత్న విధానాన్ని ప్రారంభించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ నెలవారీ ఆర్థిక నివేదిక ద్వారా రాష్ట్రంలోని అన్ని శాఖల పనితీరు, ఆదాయ-వ్యయాలు, అభివృద్ధి సూచికలు, సంక్షేమ కార్యక్రమాల అమలు, లక్ష్యాల పురోగతి, ప్రజలకు అందుతున్న సేవల ప్రభావం వంటి అంశాలను సమగ్రంగా సమీక్షించే అవకాశం లభిస్తుందని వివరించారు. ఇది కేవలం ఒక నివేదిక మాత్రమే కాకుండా, ప్రభుత్వ పరిపాలనకు దిశానిర్దేశం చేసే ప్రామాణిక పత్రంగా నిలుస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన అపారమైన పరిపాలనా అనుభవాన్ని, ఆర్థిక అవగాహనను, భవిష్యత్ దృష్టిని సమన్వయం చేసి ఈ విధానానికి రూపకల్పన చేశారని మంత్రి కొనియాడారు. రాష్ట్ర పరిపాలనను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా, ఫలితాల ఆధారంగా తీర్చిదిద్దేందుకు ఈ నివేదిక కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.

ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, సమస్యలను వేగంగా పరిష్కరించడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని మరింత చురుకుగా మార్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇందుకోసం రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) వద్ద అందుబాటులో ఉన్న ప్రత్యక్ష సమాచారాన్ని, కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించి డేటా ఆధారిత పరిపాలన (డేటా డ్రివెన్ గవర్నెన్స్) అమలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు, మంత్రులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ప్రజల సమస్యలను రియల్ టైమ్‌లో గుర్తించి, వెంటనే పరిష్కరించే విధంగా ప్రతి శాఖ పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు వెల్లడించారు.

గత ఐదేళ్లలో రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక సంక్షోభం నుంచి కేవలం రెండేళ్ల వ్యవధిలోనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి పరిపాలనా దక్షత, ఆర్థిక క్రమశిక్షణ, దూరదృష్టికే చెందుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ రెండేళ్లలో రాష్ట్రం ఆర్థిక, పారిశ్రామిక, వ్యవసాయ, మౌలిక సదుపాయాలు, సంక్షేమం వంటి అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు.

స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలను సాధించేందుకు రాష్ట్రం ప్రతి సంవత్సరం కనీసం 15 శాతం ఆర్థిక వృద్ధి (గ్రోత్ రేట్) నమోదు చేయడంతో పాటు, 20 నుంచి 25 శాతం వరకు ఆదాయ వృద్ధి (రెవెన్యూ గ్రోత్) సాధించేలా అన్ని శాఖలు లక్ష్య బద్ధంగా పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి తెలిపారు. ప్రతి నెలా నెలవారీ ఆర్థిక నివేదిక ఆధారంగా శాఖల పురోగతిని సమీక్షించి, తదుపరి నెల లక్ష్యాలను నిర్ణయిస్తూ పరిపాలనను ఫలితాల దిశగా నడిపించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేసినట్లు చెప్పారు.

ఈ విధానాల ద్వారా నిరుద్యోగ సమస్యను గణనీయంగా తగ్గించడం, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడం, పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేయడం, ప్రజల ఆదాయాలను పెంచడం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు.

ప్రత్యేకంగా పీజీఆర్ఎస్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ)లో "జీరో పెండెన్సీ" ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టంగా ఆదేశించారని మంత్రి వెల్లడించారు. ప్రజావేదికలు, ప్రజాదర్బార్లు, జిల్లా పర్యటనల సందర్భంగా ప్రజల నుంచి అందుతున్న ప్రతి వినతిని మానవీయ దృక్పథంతో పరిశీలించి, ఎలాంటి పెండింగ్ లేకుండా వేగంగా పరిష్కరించాలని సూచించినట్లు తెలిపారు.

గత ప్రభుత్వ పాలనలో పరిపాలనా నిర్లక్ష్యం, కక్షపూరిత వైఖరి, ముఖ్యంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యల కారణంగా వేలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ముఖ్యమంత్రి సమావేశంలో ప్రస్తావించినట్లు మంత్రి తెలిపారు. ప్రజల సమస్యలను కేవలం కార్యాలయ విధులుగా కాకుండా, బాధిత కుటుంబాల జీవన పరిస్థితులను అర్థం చేసుకుంటూ మానవీయ కోణంలో పరిష్కరించాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించినట్లు వెల్లడించారు.

ప్రజలకు ఇబ్బందులు కలిగించే పాత చట్టాలు, కాలానుగుణంగా అనవసరంగా మారిన నిబంధనలను సమీక్షించి, అవసరమైతే వాటిలో సవరణలు చేయడానికైనా, కొత్త చట్టాలను తీసుకురావడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రజా ప్రయోజనమే ప్రభుత్వ నిర్ణయాలకు కేంద్రబిందువుగా ఉండాలని పేర్కొన్నారని వివరించారు.

పరిపాలన ప్రజలకు మరింత చేరువ కావాలంటే ఉన్నతాధికారులు, శాఖల కార్యదర్శులు, జిల్లా అధికారులు, మంత్రులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. కార్యాలయాల్లో మాత్రమే పరిమితమయ్యే పరిపాలనకు బదులుగా ప్రజల మధ్యకు వెళ్లి ప్రత్యక్షంగా సమస్యలను తెలుసుకోవడం ద్వారా వాస్తవ పరిస్థితులు అర్థమవుతాయని, భవిష్యత్ విధాన నిర్ణయాలకు అది బలమైన ఆధారంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు మంత్రి వివరించారు. అధికారులు నిర్వహించే క్షేత్రస్థాయి పర్యటనలు, తనిఖీలు, పరిశీలనల వివరాలను సాంకేతిక పరిజ్ఞానం ద్వారా, అవసరమైతే ఏఐ ఆధారిత వ్యవస్థల ద్వారా ఆర్టీజీఎస్‌లో నమోదు చేయాలని కూడా ముఖ్యమంత్రి సూచించినట్లు తెలిపారు.

సుపరిపాలన, ఆర్థిక క్రమశిక్షణ, సమర్థవంతమైన నిర్వహణ ఫలితంగానే గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై ఒక్క రూపాయి అదనపు విద్యుత్ భారం కూడా మోపకుండా విద్యుత్ రంగాన్ని సమర్థంగా నిర్వహించగలిగిందని మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలపై అనవసర భారాలు పడకుండా ఆర్థిక నియంత్రణతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. అదేవిధంగా, గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వృద్ధిరేటు కేంద్ర ప్రభుత్వం నమోదుచేసిన వృద్ధిరేటు కంటే తక్కువగా ఉండేదని, అయితే ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వృద్ధిరేటు జాతీయ సగటును మించి నమోదవుతున్న విషయం సమావేశంలో ప్రత్యేకంగా చర్చించబడిందని మంత్రి వెల్లడించారు.

ఈ ఏడాది ఎల్-నినో ప్రభావంతో తాగునీరు, సాగునీరు, ప్రజారోగ్యం తదితర రంగాల్లో సవాళ్లు ఎదురయ్యే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖలు ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు తెలిపారు. ప్రకృతి పరిస్థితులను కారణంగా చూపకుండా, ప్రతి సవాల్‌ను శాస్త్రీయ విధానాలతో, సమన్వయంతో అధిగమించేందుకు అధికారులు వినూత్న ఆలోచనలు చేయాలని, ప్రభుత్వానికి కార్యాచరణ సూచనలు సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు. రానున్న మూడేళ్లు రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే అత్యంత కీలక కాలమని పేర్కొంటూ, ప్రతి మంత్రి, ప్రతి అధికారి ఫలితాల ఆధారంగా పనిచేసి స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ప్రజాకేంద్రిత పరిపాలన, డేటా ఆధారిత నిర్ణయాలు, పారదర్శక వ్యవస్థలు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, జీరో పెండెన్సీ, క్షేత్రస్థాయి పర్యవేక్షణ వంటి సంస్కరణల ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఉత్తమ పరిపాలన అందించే రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ సంకల్పమని మంత్రి స్పష్టం చేశారు.

# పార్థివ దేహాలు స్వదేశానికి..!

## - కేంద్ర, రాష్ట్ర మంత్రుల చొరవతో సురక్షిత రవాణా - వియత్నాం బోటు ప్రమాద ఘట్టం







అమరావతి (చైతన్య రథం): వియత్నాం పడవ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ముగ్గురు తెలుగు పర్యాటకుల పార్థివ దేహాలను స్వదేశానికి తీసుకువచ్చే ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. ఈ క్లిష్ట సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు ప్రదర్శించిన మానవతా దృక్పథం, సమయస్ఫూర్తితో బాధితుల అవశేషాలు సురక్షితంగా మాతృభూమికి చేరుకున్నాయి. ప్రమాదం జరిగిన క్షణం నుంచే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు అత్యంత చొరవ తీసుకున్నారు. బాధితుల కుటుంబాల పట్ల అపారమైన మానవతా దృక్పథాన్ని చాటుకుంటూ విదేశాంగ శాఖ, వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం, ఏపీ భవన్ అధికారులను ఆయన నిరంతరం సమన్వయం చేశారు. స్వయంగా రంగంలోకి దిగి పర్యవేక్షించడంతో అన్ని లైన్ క్లియరెన్స్‌లు వేగంగా పూర్తయ్యాయి. ఫలితంగా జూలై 13వ తేదీ రాత్రి 9:35 గంటలకు పార్థివ దేహాలు ముంబై అంతర్జాతీయ ఎయిర్ కార్గో టెర్మినల్‌కు చేరుకున్నాయి. కేంద్ర మంత్రి ప్రత్యేక ఆదేశాల మేరకు వివిధ ప్రభుత్వ విభాగాలు అద్భుతంగా సమన్వయం చేసుకుంటూ వైద్య, కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్, కార్గో క్లియరెన్స్ వంటి కఠినమైన ఫార్మాలిటీలను రికార్డు సమయంలో పూర్తి చేశాయి. చందన నాంచారయ్య ఈ ప్రక్రియ మొత్తాన్ని అసాధారణ అంకితభావంతో క్షేత్రస్థాయిలో సమన్వయం చేశారు. జూలై 14వ తేదీ తెల్లవారుజామున 5:30 గంటలకు ముంబై నుంచి బయలుదేరిన ఇండిగో విమానంలో పార్థివ దేహాలను ఆమె స్వయంగా హైదరాబాద్‌కు తీసుకువచ్చారు.

### హైదరాబాద్ విమానాశ్రయంలో మంత్రి కొండపల్లి భావోద్వేగ స్వాగతం

విమానం హైదరాబాద్ చేరుకోగానే రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెల్లవారుజామునే స్వయంగా విమానాశ్రయానికి చేరుకున్నారు. ఉదయం 7:20 గంటలకు విమానం ల్యాండ్ కాగానే అక్కడే ఉండి పార్థివ దేహాలకు ఘననివాళులు అర్పించి, అధికారికంగా వాటిని స్వీకరించారు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసా కల్పిస్తూ, తదుపరి ఏర్పాట్లను స్వయంగా విమానాశ్రయంలోనే ఉండి పర్యవేక్షించడం ఆయన నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది.

### సొంత ఊర్లకు అంబులెన్స్‌ల ఏర్పాటు

కృష్ణ మోహన్ ఏర్పాటు చేసిన అంబులెన్స్‌ల ద్వారా, మంత్రుల ఆదేశాల మేరకు అప్రమత్తమైన ఆయా జిల్లాల కలెక్టర్ల ప్రతినిధుల ఆధ్వర్యంలో పార్థివ దేహాలను హైదరాబాద్ విమానాశ్రయం నుంచి మచిలీపట్నం, హిందూపురం, కడప అనే వారి స్వగ్రామాలకు అత్యంత గౌరవప్రదంగా తరలిస్తున్నారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబ సభ్యులకు మానసిక ధైర్యం చేకూరుస్తూ, ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ, వారి అంతిమ యాత్రకు అవసరమైన స్థానిక ఏర్పాట్లన్నింటినీ ప్రభుత్వ యంత్రాంగం పూర్తి చేసింది. బాధితుల అవశేషాలను వారి కుటుంబ సభ్యులకు సంపూర్ణ గౌరవప్రదంగా అప్పగించే వరకు ఏపీ భవన్ బృందం ఈ రవాణా ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూనే ఉంది. ఈ ప్రమాదానికి గురైన మిగిలిన తెలుగు పర్యాటకులందరూ ఇప్పటికే ఆదివారం రాత్రికే సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకున్నారని అధికారులు స్పష్టం చేశారు.

### ఏపీఎన్నార్టీతో తెలుగు ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటాం

ఎయిర్‌పోర్ట్‌లో మంత్రి కొండపల్లి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు ఎప్పుడు ఎలాంటి ఆపద వచ్చినా ఏపీఎన్నార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రవాసాంధ్రుల కోసం ప్రభుత్వం ఎన్నో నిర్ణయాలు తీసుకుంటూ వారికి అండగా ఉంటోందన్నారు. ఇటీవల హాంకాంగ్ విమానాశ్రయంలో పాస్‌పోర్టులు పోగొట్టుకుని ఇబ్బంది పడిన తెలుగు కుటుంబంపై ఐటీ మంత్రి నారా లోకేష్ తక్షణమే స్పందించి కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ దృష్టికి తీసుకెళ్లడంతో.. వెంటనే ఆ కుటుంబానికి ప్రత్యామ్నాయ పాస్‌పోర్టులు ఏర్పాటు చేసి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునేలా చేశారని మంత్రి గుర్తు చేశారు. నేపాల్ సంక్షోభ సమయంలోనూ ప్రత్యేకంగా వార్ రూమ్ ఏర్పాటు చేసి అక్కడ చిక్కుకున్న తెలుగు పర్యాటకులను ప్రత్యేక విమానాల్లో స్వదేశాలకు రప్పించడంలో ఏపీఎన్నార్టీ కీలక పాత్ర పోషించిందని మంత్రి కొండపల్లి తెలిపారు. ప్రపంచంలో తెలుగు ప్రజలు ఎక్కడ ఏ ఇబ్బందుల్లో ఉన్నా స్పందించి, వారిని ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొండపల్లి స్పష్టం చేశారు.

# రాయలసీమ ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా?

- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సవాలు
- గొడ్డలి పార్టీ నాయకులకు రాయలసీమ గురించి మాట్లాడే హక్కు లేదు: సోమిరెడ్డి

మంగళగిరి (చైతన్య రథం): రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై వైసీపీ నాయకులు రోజుకో డ్రామా ఆడుతున్నారని, టీడీపీని బదనాంచేస్తే సీమకు ప్రయోజనం చేకూరుతుందనే భ్రమలోఉన్నారని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మండిపడ్డారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

### నిధుల ఖర్చుపై సవాలు

2019 నుంచి 2024 మధ్య వైసీపీ ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టులకు రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం కేవలం 24 నెలల్లోనే రూ.12,484 కోట్లు వెచ్చించిందని సోమిరెడ్డి తెలిపారు. మరో రూ.10 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు నగరి ప్రాజెక్టులన్నీ ఎన్టీఆర్ హయాంలో నిర్మించినవేనని, వైసీపీ హయాంలో వాటిని అభివృద్ధి చేయలేకపోయారని ఆరోపించారు. ప్రస్తుతం రూ.3,000 కోట్లతో కూటమి ప్రభుత్వం పలు ప్రాజెక్టులు చేపడుతోందని, హిందూపురంలో హంద్రీనీవా పనులకు రూ.750కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నిండు సభలో నీటి పారుదల, వ్యవసాయం, రోడ్ల భవనాల శాఖలకు కేటాయించిన నిధుల్లో 40శాతం కూడా ఖర్చు చేయలేదని, ఈమూడు శాఖలను నిర్వీర్యం చేశారని విమర్శించారు.

### రాయలసీమ లిఫ్టుపై ఎన్జీటీ స్టే ప్రస్తావన

జీఓ 365 పేరుతో రాయలసీమలోని 102 సాగునీటి ప్రాజెక్టుల పనులను జగన్‌రెడ్డి ఎందుకు రద్దు చేశారని సోమిరెడ్డి ప్రశ్నించారు. 798అడుగుల నుంచి ముచ్చుమర్రి ద్వారా నీటిని తీసుకునే అవకాశం ఉన్నా జగన్ ప్రభుత్వం దాన్ని పట్టించుకోలేదని పేర్కొన్నారు. 2020లోనే జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) రాయలసీమ లిఫ్ట్‌ను నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. దీనిపై గతంలో తెలంగాణ మాజీ మంత్రి హరీష్ రావు, 18 లేఖలు రాసి ఎన్జీటీ ద్వారా స్టే తెచ్చి పనులు నిలిపివేయించినట్లు వ్యాఖ్యానించిన అంశాన్ని ప్రస్తావిస్తూ, నాలుగేళ్లపాటు ఆ స్టేను ఎందుకు ఎత్తించలేకపోయారని జగన్‌రెడ్డిని సోమిరెడ్డి ప్రశ్నించారు.

### పోలవరం, పట్టిసీమపై వ్యాఖ్యలు

వైసీపీ హయాంలో నిర్వీర్యమైన పోలవరం ప్రాజెక్టును నేడు తమ ప్రభుత్వం ఒక రూపానికి తీసుకువచ్చిందని సోమిరెడ్డి తెలిపారు. కృష్ణా డెల్టాకు నీటి కొరత ఏర్పడినప్పుడు పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను 7వేల క్యూసెక్కుల చొప్పున తరలిస్తున్నామని వివరించారు. సాగునీటి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హార్డ్ వర్కర్‌గా, నిజాయితీగా పని చేస్తున్నారని ప్రశంసించారు. వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్ పూర్తి కాకుండానే దాన్ని జాతికి అంకితం చేసిన ఘనత జగన్‌దేనని ఆరోపించారు.

### చారిత్రక ప్రాజెక్టుల ప్రస్తావన

నెల్లూరులో సోమశిల ప్రాజెక్టు ద్వారా 78 టీఎంసీల నీటిని సృష్టించిన ఘనత ఎన్టీఆర్‌దని, తెలుగు గంగ కింద కండలేరు వద్ద 68 టీఎంసీల ఎర్త్ అండ్ డ్యామ్‌ను నిర్మించింది టీడీపీ ప్రభుత్వమేనని సోమిరెడ్డి తెలిపారు. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎంజీఆర్, ఏపీ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, అప్పటి ప్రధాని ఇందిరా గాంధీల ఆధ్వర్యంలో తెలుగు గంగ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం తిరుపతి జిల్లాలో 3.5లక్షల ఎకరాలకు, మొత్తంగా 5.70లక్షల ఎకరాలకు తెలుగు గంగ ద్వారా నీరు అందుతోందని, ఇది ఎన్టీఆర్, చంద్రబాబుల కృషి ఫలితమని పేర్కొన్నారు. ఆసియాలోనే అరుదైన కట్టడంగా పేర్గాంచే కండలేరు రిజర్వాయర్‌ను టీడీపీ నిర్మించిందని కూడా ఆయన తెలిపారు. కృష్ణాజలాల్లో మిగులు జలాలు కోరకూడదని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, బ్రిజేష్ కుమార్‌కు లేఖ రాసి రాయలసీమను మోసం చేశారని ఆరోపించారు.



### పెద్దిరెడ్డి కంపెనీపై ఆరోపణలు

పెద్దిరెడ్డికి చెందిన పీఎల్ఆర్ కంపెనీకి రూ.5వేల కోట్ల విలువైన పనులు అప్పగిస్తే, మట్టి పనులు మాత్రమే చేసి రూ.1,000కోట్లు దోచుకున్నారని సోమిరెడ్డి ఆరోపించారు. పుంగనూరులో రూ.660 కోట్ల విలువైన ప్రాజెక్టు పనులను పెద్దిరెడ్డికి అప్పగించగా, ఎన్జీటీ రూ.100కోట్ల జరిమానా విధించినా చివరకు రూ.25కోట్లు మాత్రమే చెల్లించాల్సి వచ్చిందని వివరించారు.

### మైక్రో ఇరిగేషన్, సబ్సిడీలపై విమర్శలు

రాయలసీమలో వ్యవసాయానికి మైక్రో ఇరిగేషన్ అత్యంత అవసరమని, జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాన్ని రద్దుచేసిందని సోమిరెడ్డి తెలిపారు. 5 ఎకరాలకు మాత్రమే ఉన్న సబ్సిడీ పరిమితిని చంద్రబాబు ప్రభుత్వం 10ఎకరాలకు పెంచిందని, దేశంలోనే డ్రిప్ ఇరిగేషన్‌లో రాష్ట్రాన్ని నంబర్‌వన్ స్థానంలో నిలిపిందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం సబ్సిడీ ఇచ్చినట్లు తెలిపారు. పులివెందుల, కడప ప్రాంత రైతులు తమ వద్దకు వచ్చి డ్రిప్ ఇరిగేషన్‌ను ఎందుకు రద్దుచేశారని ప్రశ్నిస్తే, అప్పటి వ్యవసాయశాఖ మంత్రి కన్నబాబు ఈ విషయాన్ని జగన్ దృష్టికి తీసుకెళ్లగా, "నీ పని నువ్వు చూసుకో" అంటూ ఆయన విసుక్కున్నట్లు సోమిరెడ్డి వెల్లడించారు.

### అన్నమయ్య డ్యామ్, హంద్రీనీవా పనులు

జగన్ ప్రభుత్వ హయాంలోనే అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 39 మంది ప్రాణాలు కోల్పోయారని సోమిరెడ్డి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం 24 నెలల్లో హంద్రీనీవాకు రూ.3,870 కోట్లు ఖర్చు చేసి రాయలసీమలోని చివరిభూములకు నీటిని చేర్చిందని, ప్రాజెక్టు సామర్థ్యాన్ని 1,700 క్యూసెక్కుల నుంచి 3,500 క్యూసెక్కులకు పెంచినట్టు తెలిపారు. ఫేజ్-2 పనులకు రూ.1,180కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. అలగనూరు, గోరుకల్లు రిజర్వాయర్లు దెబ్బతిన్నప్పుడు జగన్ ప్రభుత్వం నిధులు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం వాటి మరమ్మతులకు రూ.39 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

### బహిరంగ చర్చకు సవాలు

రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, చిత్తశుద్ధి ఉంటే వైసీపీ నాయకులు తాము చేసిన పనులపై చర్చకు రావాలని సోమిరెడ్డి సవాలు విసిరారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, అమరావతి పేర్లతో ప్రాంతాల మధ్య విద్వేషాలు సృష్టించే ప్రయత్నం చేయవద్దని, ప్రభుత్వానికి తగిన సలహాలు ఇవ్వాలని కోరారు. జగన్ ఐదేళ్ల పాలనలో పోలవరంతోపాటు పలు సాగునీటి ప్రాజెక్టులు, ఇతర పెండింగ్ పనులు నిలిచిపోవడం వల్ల ఆ భారమంతా రాష్ట్ర ప్రజలపై పడిందని ఆరోపించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలోచేసిన తప్పులపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని, 2014-19, 2019-24 మధ్య రాయలసీమకు ఎంత ఖర్చుచేశారో, తమ ప్రభుత్వం రెండేళ్లలో ఎంత ఖర్చు చేసిందో పోల్చి చూసుకోవాలని సూచించారు. నెల్లూరు జిల్లాలో సోమశిల ప్రాజెక్టుకు నిధులు కేటాయించని వైసీపీ నేతలు ఇప్పుడు సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షలు నిర్వహించడంపై సోమిరెడ్డి అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఉరవకొండ వైసీపీ ఇన్‌ఛార్జ్ విశ్వేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, వైసీపీ హయాంలో రాయలసీమకు నీళ్లు ఇచ్చామని చెప్పుకోవడం తప్ప వాస్తవంగా చేసింది శూన్యమని విమర్శించారు.

# భూకబ్జాలు, ఆర్థిక మోసాలు, దాడులు

- టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావినతుల స్వీకరణ
- న్యాయం చేయాలంటూ గ్రీవెన్స్‌లో బాధితుల ఆవేదన





మంగళగిరి (చైతన్య రథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన బాధితులు తమ సమస్యలను వివరిస్తూ అర్జీలు అందజేశారు. భూ ఆక్రమణలు, ఉద్యోగ నియామకాల్లో అక్రమాలు, ఆర్థిక మోసాలు, దాడులు వంటి పలు అంశాలపై బాధితులు న్యాయం చేయాలని కోరారు.

వైఎస్సార్ కడప జిల్లా పెండ్లిమర్రి మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన ఎన్. జనార్దన్ అర్జీ ఇస్తూ, పొలతల మల్లేశ్వర స్వామి దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్ పోస్టు భర్తీ కోసం గతంలో జరిగిన ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ఆరోపించాడు. పరీక్షా ఫలితాలను అధికారికంగా ప్రకటించకుండానే అప్పటి వైసీపీ దేవస్థానం చైర్మన్ తన కుమారునికి ఏకపక్షంగా ఆ ఉద్యోగాన్ని కట్టబెట్టారని, గత ప్రభుత్వం అర్హులైన నిరుద్యోగులకు అన్యాయం చేస్తూ రాజకీయ కారణాలతో పార్టీ కార్యకర్తలకు, నాయకుల బంధువులకే ఉద్యోగాలు కేటాయించిందని ఆరోపించాడు. ఈ నియామకంలో జరిగిన తప్పులను దేవాదాయ శాఖ అధికారులు కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని, పూర్తి స్థాయి విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణకు విజ్ఞప్తి చేశాడు.

శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం పలాకవరం గ్రామానికి చెందిన గార్ల సంతోష్‌కుమార్ తన గ్రీవెన్స్‌లో,సైనిక సేవ నుంచి పదవీవిరమణ పొందినతర్వాత ప్రభుత్వం తనకురివార్డుగా మంజూరుచేసిన భూమిని, తాను టీడీపీ సానుభూతిపరుడననే ఏకైక కారణంతో గత వైసీపీ ప్రభుత్వం రద్దుచేసిందని ఆరోపించాడు. న్యాయమైన భూమి కేటాయింపు కోసం నాలుగేళ్లుగా పోరాడుతున్నానని, ఇందుకోసం సమయాన్ని, డబ్బును కోల్పోయానని, స్థానిక నాయకుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయిందని, తన సమస్యను పరిష్కరించాలని కోరాడు.

ఏలూరుజిల్లా ముసునూరు మండలం కట్రేనిపాడు గ్రామానికి చెందిన బడుగు శ్రీకాంత్ తన గ్రీవెన్స్‌లో, తమ కుటుంబ భూమిని వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జాచేయడంతో న్యాయం కోసం ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించామని తెలిపాడు. ఈ భూ వివాదానికి సంబంధించి హైకోర్టులో పిటిషన్ నడుస్తోందని, ముసునూరు ఎమ్మార్వో కార్యాలయం తరఫున కోర్టులో అధికారిక సమాధానం దాఖలు చేయాల్సి ఉన్నప్పటికీ, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కేసును సాగదీస్తున్నారని ఆరోపించాడు. ఈ జాప్యం వల్ల తన కుటుంబానికి, ముఖ్యంగా తన కుమారుడైన భవిష్యత్తుకు నష్టం జరుగుతోందని, తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

విజయనగరం జిల్లా రాజాం మండలం బొద్దాం గ్రామానికి చెందిన నరసింహరాజు తన గ్రీవెన్స్‌లో, తమ గ్రామంలోని గ్రామకంఠం భూమిలో సుమారు 80 సంవత్సరాలుగా ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నామని, గత 30 ఏళ్లలో ఈ భూమిపై రాజాం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా ఎలాంటి ఆటంకం లేకుండా అనేక క్రయవిక్రయాలు జరిగాయని తెలిపాడు. హైకోర్టులో సమర్పించిన రికార్డుల ప్రకారం కూడా ఇది గ్రామకంఠం భూమిగా స్పష్టమైనప్పటికీ, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సరైన రికార్డులు లేవనే సాకుతో ఈ భూములను అన్యాయంగా నిషేధిత జాబితాలో చేర్చారని ఆరోపించాడు. దీనివల్ల తాము ఆస్తులపై హక్కులు కోల్పోతున్నామని, పలుమార్లు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని, తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

అనంతపురం జిల్లా రాయదుర్గానికి చెందిన గొల్ల రామస్వామి తన గ్రీవెన్స్‌లో, గత 25 ఏళ్లుగా ఆర్ఎంపీ డాక్టర్‌గా పనిచేస్తున్న తనకు అనంతపురంలో మెడికల్ రిప్రజెంటేటివ్‌గా పనిచేసే షేక్ గౌస్ పీరాతో పదేళ్లుగా పరిచయం ఉందని తెలిపాడు. ఈ పరిచయంతో 2023 జనవరిలో గౌస్ పీరా మరో వ్యక్తిని తన వద్దకు తీసుకువచ్చి, అనంతపురం, బెంగళూరులలోని రెండు కంపెనీలను కొనుగోలు చేస్తే భారీ లాభాలు వస్తాయని ఆశ చూపారని ఆరోపించాడు. మొదట డబ్బు లేదని చెప్పినా, నిందితులు పదేపదే ఇంటికి వచ్చి మాయమాటలతో నమ్మించడంతో నగదు, బ్యాంకు ఖాతాల ద్వారా మొత్తం రూ. 70 లక్షలు చెల్లించానని, ఇందుకోసం బంధుమిత్రుల వద్ద అప్పులు చేసి, భూమిని కూడా అమ్ముకోవాల్సి వచ్చిందని తెలిపాడు. డబ్బులు తీసుకున్న తర్వాత నిందితులు తప్పుడు తేదీలతో ఒప్పంద పత్రాలు సృష్టించి, కంపెనీ లావాదేవీలన్నీ తమ పేర్ల మీదే ఉంచుకుని కంపెనీని తనకు అప్పగించకుండా తప్పించుకు తిరుగుతున్నారని ఆరోపించాడు. మరింత డబ్బు కడితేనే కంపెనీ ఇస్తామని బెదిరించడంతో మరిన్ని అప్పులు చేసి చెల్లించినా ఫలితం లేకపోయిందని, గట్టిగా నిలదీసినపుడు మాట దాటవేస్తూ, చివరికి చర్చల పేరుతో పిలిపించి మరో వ్యక్తి ద్వారా బెదిరింపులకు దిగారని ఆరోపిస్తూ, తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

నంద్యాల జిల్లా డోన్ మండలం మల్యాల గ్రామానికి చెందిన వెంకమ్మ తన గ్రీవెన్స్‌లో, తమ గ్రామంలో తన పొలానికి చట్టబద్ధంగా నాటించుకున్న సరిహద్దు రాళ్లను అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు బలవంతంగా పెకలించి వేశారని ఆరోపించింది. దీనిని అడ్డుకోగా, దివ్యాంగురాలు, వృద్ధురాలైన తనను కిందకు తోసేసి దాడి చేశారని, ఈ దాడిలో తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందానని తెలిపింది. గతంలో తన భర్తను కూడా చంపేసి, ఇప్పుడు ఒంటరిగా ఉన్న తనను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారని ఆరోపించింది. జిల్లా కలెక్టర్ ఈ భూమిపై పూర్తి హక్కులు తనవేనని స్పష్టం చేసినప్పటికీ, సదరు వ్యక్తులు రౌడీల్లా ప్రవర్తిస్తూ భూమిని ముట్టడిస్తున్నారని, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా, ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరిగినా కొందరు అధికారులు, లాయర్లు లంచాలు డిమాండ్ చేస్తూ న్యాయం జరగకుండా అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ, తమ సమస్యను పరిష్కరించాలని కోరింది.

అనంతపురం జిల్లా శింగనమల మండలం లోలూరు గ్రామానికి చెందిన సురేష్ తన గ్రీవెన్స్‌లో, బ్రిటిష్ కాలం నాటి రికార్డుల ప్రకారం తమ గ్రామంలోని ఇనాం భూమి తమ తాతగారి పేరు మీద నమోదై ఉందని, నాటి శ్రోత్రియందార్లు గ్రామానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఈ భూమిని తమ తాతకు ఇచ్చారని, అప్పటి నుంచి తామే ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని తెలిపాడు. అయితే ఇటీవల జరిగిన రీ-సర్వే ఆధారంగా ఈ భూమిలో కొంత భాగాన్ని గ్రామానికి చెందిన కొందరు అగ్రకులాల వ్యక్తులు తమ పేర్లతో వెబ్‌ల్యాండ్ ఆన్‌లైన్ రికార్డుల్లోకి ఎక్కించుకున్నారని ఆరోపించాడు. తమ తాతల నాటి భూమిని అక్రమంగా ఆన్‌లైన్ చేశారని, గత ఏడాది కాలంగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగలేదని, తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

చిత్తూరు జిల్లా ఎస్సార్ పురం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మునిరత్నం తన గ్రీవెన్స్‌లో, కొటార్లపల్లి రెవెన్యూ గ్రామం పరిధిలో తనకున్న భూమికి 1997లో పాస్ పుస్తకాలు మంజూరయ్యాయని, వెబ్‌ల్యాండ్‌లో స్పష్టంగా నమోదై ఉన్న ఈ భూమి గత 37 ఏళ్లుగా తన స్వాధీనంలోనే ఉందని తెలిపాడు. తన కుటుంబం మొత్తం కుమ్మరి వృత్తిపైనే ఆధారపడి జీవిస్తోందని, కుండల తయారీకి ఈ భూమిలో దొరికే మట్టి అత్యంత అనుకూలమైనదని, వేరే చోట మట్టి పనికిరాకపోవడంతో తమ కుటుంబం పూర్తిగా ఈ భూమిపైనే ఆధారపడి బతుకుతోందని తెలిపాడు. అయితే పక్కనే ఉన్న భూమి యజమానులు గత 14 ఏళ్లుగా ఈ భూమిని ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారని, తమకు వేరే భూమి ఉన్నప్పటికీ దౌర్జన్యంగా వచ్చి నిత్యం దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించాడు. రెవెన్యూ కార్యాలయాలు, పోలీసుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయిందని, భూమిని సర్వే చేసి హద్దులు గుర్తించేందుకు వచ్చిన అధికారులను కూడా కబ్జాదారులు అడ్డుకుని వెనక్కి పంపుతున్నారని ఆరోపిస్తూ, తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం శివలింగపురం గ్రామానికి చెందిన ముద్రన దేవుడు తన గ్రీవెన్స్‌లో, తాను చదువురాని నిరుపేద కూలివాడనని, తన తమ్ముళ్లందరూ చనిపోవడంతో కుటుంబ భూమి రికార్డులను, తాను కొనుగోలు చేసిన మరికొంత భూమి పత్రాలను భద్రత కోసం విశాఖపట్నంలోని తన చెల్లెలి ఇంట్లో దాచానని తెలిపాడు. అయితే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా విశాఖపట్నం వెళ్లి, తన చెల్లెలి అల్లుడిని నిర్బంధించి కొట్టి, ఇంట్లో దాచుకున్న ఒరిజినల్ భూమి పత్రాలను బలవంతంగా లాక్కెళ్లారని ఆరోపించాడు. గతంలో పిల్లల ఆరోగ్యం బాగాలేకపోతే తాకట్టు పెట్టిన పత్రాలను సైతం ఆ వ్యక్తులు విడిపించుకుని తీసుకెళ్లారని, ఈ అక్రమ పత్రాలతో మరికొందరు తన భూమిలో అక్రమంగా మొక్కలు నాటడం, జేసీబీలతో కబ్జా చేయడం చేస్తున్నారని ఆరోపించాడు. నిందితుల్లో ఒకరు పోలీసులను వెంటబెట్టుకుని వచ్చి తన కుటుంబాన్ని కొట్టించి, బెదిరించి మిగిలిన పత్రాలు కూడా తీసుకెళ్లారని, తాను నివసిస్తున్న ఇంటిలో దౌర్జన్యంగా నిర్మాణాలు చేపట్టారని ఆరోపిస్తూ, తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

## 3 గ్రీన్ ఫీల్డ్ పోర్టుల ఫేజ్-2 విస్తరణకు ప్రభుత్వం ఆమోదం

**పెట్టుబడులు, మౌలిక సదుపాయాల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో తీరప్రాంత అభివృద్ధిలో భాగంగా భవిష్యత్తు అవసరాలు, పోర్టుల విస్తరణను దృష్టిలో ఉంచుకుని, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు 3 గ్రీన్ ఫీల్డ్ పోర్టుల అభివృద్ధికి ఫేజ్ 2 లో భాగంగా భూసేకరణకు ఆమోదం తెలిపినట్లు రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి తెలిపారు. రామాయపట్నం, మూలాపేట, మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్టుల రెండో దశ విస్తరణకు మొత్తంగా 6,248.54 ఎకరాల భూసేకరణకు దాదాపు రూ. 1638.52 కోట్ల నిధులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసినట్లు సచివాలయంలోని ఆర్ అండ్ బి శాఖ కార్యాలయంలో మంత్రి వెల్లడించారు. మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్టు ఫేజ్ 2 అభివృద్ధిలో భాగంగా 1420.70 ఎకరాల భూసేకరణకు దాదాపు రూ. 347 కోట్ల నిధులకు పరిపాలనా అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. మూలాపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు ఫేజ్ 2 అభివృద్ధిలో భాగంగా 1903.39 ఎకరాల భూసేకరణకు దాదాపు రూ.440.52 కోట్ల నిధులకు పరిపాలనా అనుమతులు ఇచ్చామన్నారు.. ఉప్పు భూములుతో కలిపి దాదాపుగా ఈ 1903 ఎకరాల భూముల్లో భూసేకరణ చేయనున్నామన్నారు. అలాగే ఆర్ ఓ ఆర్ కూడా ఇందులోనే చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు.

రామాయపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్టు ఫేజ్ 2 అభివృద్ధిలో భాగంగా 2924.45 ఎకరాల భూసేకరణకు దాదాపు రూ. 851 కోట్ల నిధులకు పరిపాలనా అనుమతులు ఇచ్చామన్నారు.

### తిరుపతి జిల్లాలో ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ పార్క్‌కు 63.01. ఎకరాల కేటాయింపులు

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం చిన్న ఈటిపాకం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటుకు 63.01 ఎకరాలు కేటాయించినట్లు పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వెల్లడించారు...నెక్సస్ ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ పార్క్ సంస్థ ప్రతిపాదనల మేరకు ఏపీ మారిటైమ్ బోర్డు ద్వారా భూమి కేటాయింపులు చేయనున్నట్లు మంత్రి తెలియజేశారు. నెక్సస్ ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ పార్క్ సంస్థ స్థానికంగా దాదాపు రూ. 255 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన క్రమంలో దాదాపు 63 ఎకరాల భూమిని సదరు సంస్థకు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఈ లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటు ద్వారా స్థానికంగా వెయ్యి మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలగనున్నట్లు మంత్రి వివరించారు.

# భారత్ టెక్స్-2026'లో ఏపీ కళా వైభవం

- 'లేపాక్షి' స్టాల్‌ను ప్రారంభించిన కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్
- ఢిల్లీ వేదికగా అంతర్జాతీయ సందర్శకులను ఆకర్షిస్తున్న ఏపీ సాంప్రదాయ వస్త్రాలు
- తెలుగు కళాకారుల నైపుణ్యాన్ని అభినందించిన కేంద్ర మంత్రి
- గ్లోబల్ మార్కెట్‌లోకి లేపాక్షి బ్రాండ్



న్యూఢిల్లీ (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో రాష్ట్ర వస్త్ర సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ప్రత్యేక ఆహ్వానం మేరకు కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ న్యూఢిల్లీలో జరుగుతున్న 'భారత్ టెక్స్-2026' ప్రదర్శనను సందర్శించి, ఆంధ్రప్రదేశ్ 'లేపాక్షి' స్టాల్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ లేపాక్షి స్టాల్‌లోని ప్రతి విభాగాన్ని ఆసక్తిగా తిలకించారు. తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా తీర్చిదిద్దిన హస్తకళా ఖండాలు, చేనేత వస్త్రాల వెనుక ఉన్న కళాకారుల అపూర్వ నైపుణ్యాన్ని, వారి శ్రమను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అంతర్జాతీయ వేదికలపై ఇలాంటి ప్రదర్శనలు భారతీయ సాంప్రదాయ కళలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద వస్త్ర ప్రదర్శనలలో ఒకటిగా, టెక్స్‌టైల్, అపారెల్ పరిశ్రమకు ప్రీమియర్ గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌గా నిలిచిన ఈ 'భారత్ టెక్స్-2026'లో 140కి పైగా దేశాల భాగస్వామ్యంతో, 3,000 కంటే ఎక్కువ ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రసిద్ధ వస్త్ర సంప్రదాయాలైన శ్రీకాళహస్తి పెన్ కలంకారీ, మచిలీపట్నం బ్లాక్ ప్రింట్ కలంకారీ, నరసాపురం లేస్ వర్క్స్, ఏలూరు కార్పెట్ వర్క్స్ వంటి అద్భుతమైన కళాఖండాలను ప్రదర్శిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న సందర్శకులను, ఎగుమతిదారులను, కొనుగోలుదారులను పరిశ్రమల అధినేతలను విశేషంగా ఆకర్షిస్తోంది.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ.. "ఆంధ్రప్రదేశ్ యొక్క గొప్ప వస్త్ర వారసత్వాన్ని ప్రోత్సహించడానికి, మన నేత కార్మికులు, హస్తకళాకారులను అంతర్జాతీయ మార్కెట్‌లతో అనుసంధానించడానికి, ఎగుమతి అవకాశాలను విస్తరించడానికి 'భారత్ టెక్స్-2026' ఒక విశిష్టమైన అవకాశాన్ని కల్పించిందన్నారు. ఆవిష్కరణలు, మార్కెట్ యాక్సెస్, బ్రాండింగ్, నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ మార్కెటింగ్, ఎగుమతుల ప్రోత్సాహం ద్వారా రాష్ట్రంలో వస్త్రరంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉన్నారు.

ఈ అంతర్జాతీయ ప్రదర్శనలో లేపాక్షి స్టాల్‌కు దేశీయ, అంతర్జాతీయ సందర్శకుల నుండి అద్భుతమైన స్పందన లభించిందన్నారు. ఇది గ్లోబల్ టెక్స్‌టైల్ పరిశ్రమలో ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న బలమైన ఉనికిని చాటడమే కాకుండా, రాష్ట్ర సంపన్న చేనేత వారసత్వాన్ని ప్రపంచ వేదికపై మరోసారి సగర్వంగా నిలబెట్టిందని అన్నారు.





### పశువుల ఆరోగ్య పరిరక్షణకు
## స్మార్ట్ కాలర్ టెక్నాలజీ రూపకల్పన

- పశుసంవర్ధక రంగంలో సాంకేతిక విప్లవానికి 'పశు-ఏఐ యాప్ ప్రతిపాదన
- ఏఐ ప్రాజెక్టుపై మంత్రి మండిపల్లికి ప్రజెంటేషన్

రాయచోటి (చైతన్య రథం): రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని సచివాలయంలో మైండ్ టి ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ ప్రాజెక్టు రూపకర్త ఆసిఫ్ షాహ బుద్దీన్ ఖాదర్ వలీ మర్యాదపూర్వకంగా కలిసి పశు-ఏఐ లైవ్ స్టాక్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టును వివరించారు. సోలార్ శక్తితో పనిచేసే స్మార్ట్ కాలర్ల ద్వారా పశువుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం, వ్యాధులను ముందుగానే గుర్తించడం, పశువుల ట్రాకింగ్, చోరీల నివారణ, అలాగే ప్రభుత్వానికి వ్యాధుల నియంత్రణ కోసం రియల్‌టైమ్ డేటా అందించే విధానాన్ని ఆయన మంత్రికి వివరించారు. తొలి దశలో ఒక మండలంలో 200 పశువులతో 90 రోజుల పైలట్ ప్రాజెక్టును అమలు చేయాలని ప్రతిపాదించారు. రైతులకు నష్టం తగ్గించడం, పశుసంవర్ధక సేవలను మరింత సమర్థవంతంగా అందించడంలో ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ ప్రతిపాదిత అంశాలను శాఖ అధికారులు కూడా వివరించాలని మంత్రి సూచించారు.



## ఆర్టీజీఎస్‌ను సందర్శించిన సింగపూర్ బృందం



అమరావతి (చైతన్య రథం): రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రాన్ని సింగపూర్‌కు చెందిన ప్రతినిధుల బృందం మంగళవారం సందర్శించింది. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కమండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఈ బృందం తిలకించింది. సింగపూర్ ప్రభుత్వ సాంకేతిక విభాగం అసిస్టెంట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ టన్ ఇంగ్ ఫెంగ్ నేతృత్వంలో వచ్చిన ఈ బృందానికి ఆర్టీజీఎస్ అధికారులు స్వాగతం పలికారు. ఆర్టీజీఎస్ పనితీరును ఆ బృందానికి వివరించారు. డేటా డ్రివెన్ గవర్నెన్స్ ఆశయాలు, డేటా లేక్, డేటా లెన్స్ తదితర కార్యకలాపాల గురించి ఆర్టీజీఎస్ అధికారులు వివరించారు. సింగపూర్ ప్రభుత్వం డేటా సమర్థ వినియోగంతో అక్కడ ప్రభుత్వ కార్యకలాపాలను ఎంత సమర్థవంతంగా నిర్వహిస్తున్న తీరును సింగపూర్ ప్రతినిధి బృందం వివరించింది. సమావేశంలో ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్, డిప్యూటీ సీఈఓ ఎం మాధురి, ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్లు పి శ్రీఖర్, కె చైతన్య తదితరులు పాల్గొన్నారు

**సింగపూర్ ప్రతినిధులతో మంత్రి నారాయణ భేటీ**

సింగపూర్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ మంత్రిత్వ శాఖ సీనియర్ డైరెక్టర్ ఫ్రాన్సిస్ చాంగ్, సింగపూర్ కోఆపరేషన్ ఎంటర్‌ప్రైజ్ ప్రతినిధులు మంగళవారం మంత్రి నారాయణతో సమావేశమయ్యారు. అమరావతి నిర్మాణంలో వివిధ రంగాల్లో సహకారం అందించేందుకు సింగపూర్ ప్రతినిధులు వచ్చిన విషయం తెలిసిందే. వివిధ ప్రాజెక్టుల నిర్మాణంలో సింగపూర్ అనుభవాలు, సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణతోపాటు సలహాలు, సూచనలు సింగపూర్ ప్రభుత్వం అందించనుంది. ప్రపంచస్థాయి రాజధానిగా నిర్మాణానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా సింగపూర్ ప్రతినిధులు వెల్లడించారు. సమావేశంలో రాజధాని నిర్మాణానికి సంబంధించి అనేక అంశాలపై చర్చించినట్టు తెలుస్తోంది.

# 43.3 లక్షల విద్యార్థులకు కంటి పరీక్షలు

- **2.5 లక్షల మందికి ఉచితంగా కళ్లద్దాలు**
- **95 వేల నుంచి భారీగా పెరిగిన పంపిణీ లక్ష్యం**
- **నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు**
- **మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో చదువుతున్న 43.3లక్షలమంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించనున్నట్టు వైద్య, ఆరోగ్యశాఖ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. దృష్టిలోపం ఉన్నట్టు గుర్తించిన వారిలో 2.5లక్షల మందికి ఉచితంగా కళ్లద్దాలు అందజేస్తామన్నారు. జూలై 15నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ,ఎయిడెడ్,ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 6నుంచి 18ఏళ్ల విద్యార్థులందరినీ పరీక్షించ నున్నట్టు మంత్రి తెలిపారు. జాతీయ అంధత్వ నివారణ, దృష్టిలోప నియంత్రణ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ, పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా దీన్ని అమలు చేస్తాయన్నారు. కళ్లద్దాలు పంపిణీకి సుమారు రూ.7కోట్ల వరకు ఖర్చవుతుందని పేర్కొన్నారు.

### పథకం అమలు సంతృప్తికరంగా ఉన్నందున...

గతేడాది కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి 95వేల ఉచిత కళ్లద్దాల పంపిణీ లక్ష్యాన్ని నిర్దేశించిందని తెలిపారు. రాష్ట్రంలో విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని దాన్ని 2.5లక్షలకు పెంచాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని, ఆమోదం కోసం కృషిచేశామని వెల్లడించారు.రాష్ట్రంలో కంటి అద్దాల పంపిణీ సంతృప్తికరంగా ఉండడంతో కేంద్ర ఆమోదం తెలిపిందని చెప్పారు. పాఠశాల స్థాయిలో నిర్వహించే పరీక్షల్లో దృష్టిలోపం ఉన్న విద్యార్థులను గుర్తించి అవసరమైన వారికి కళ్లద్దాలు అందిస్తామన్నారు. తదుపరి వైద్యం



అవసరమైన వారిని ప్రభుత్వ నేత్ర వైద్యశాలలు, జిల్లా ఆసుపత్రులు, ప్రభుత్వం గుర్తించిన స్వచ్ఛంద సంస్థల ఆసుపత్రులకు పంపించి చికిత్స చేయిస్తామని తెలిపారు. చిన్న వయస్సులోనే కంటిచూపు సమస్యలను గుర్తించి చికిత్సఅందిస్తే విద్యార్థుల చదువు, ఏకాగ్రత, మానసిక వికాసం మెరుగుపడతాయని మంత్రి పేర్కొన్నారు. దృష్టిలోపం కారణంగా విద్యార్థులు చదువులో వెనుకబడకుండా చూడడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు. కంటి పరీక్షలు ప్రతి విద్యార్థికి జరిగేలా జిల్లా కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కార్యక్రమానికి సహకరించాలని కోరారు. నివారించగల అంధత్వాన్ని అరికట్టి, ప్రతి విద్యార్థికీ మెరుగైన కంటిచూపు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

# తాడేపల్లి డైరెక్షన్‌లోనే కొత్త డ్రామా

- **వెంకట్రామిరెడ్డి ఆరోపణలను తిప్పికొట్టిన టీడీపీ**
- **తప్పుడు వ్యాఖ్యలపై మండిపడిన మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ**
- **2003 డీఎస్సీ ఉద్యోగులకు ఓపీఎస్ న్యాయం కూటమి ఘనతే**
- **10,715 మంది ఉద్యోగులకు జీవో 53తో లబ్ధి**



మంగళగిరి (చైతన్య రథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మరో కీలక హామీని నిలబెట్టుకుని వేలాదిమంది ప్రభుత్వ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిందని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ కేఎస్ రామకృష్ణ అన్నారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు, కానిస్టేబుళ్లు, ఇతర ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు కలిపి మొత్తం 10,715 మంది 23 ఏళ్లుగా ఎదురుచూస్తున్న న్యాయాన్ని కూటమి ప్రభుత్వం అందించిందని తెలిపారు. గత మంత్రివర్గ నిర్ణయానికి అనుగుణంగా వీరందరికీ పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరిస్తూ జీవో ఎంఎస్ నంబర్ 53 జారీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు.

2004 సెప్టెంబర్ 1కంటే ముందే ఉద్యోగ నియామక ప్రక్రియ పూర్తయినప్పటికీ, సాంకేతిక కారణాలవల్ల జాప్యం జరిగి ఓపీఎస్‌కు దూరమైన ఉద్యోగులందరికీ ఈ జీవో ద్వారా న్యాయం జరిగిందని రామకృష్ణ తెలిపారు. 2004 జూన్ 4 నాటికే ఈ ఉద్యోగుల ఫలితాలు వచ్చినప్పటికీ, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి రెండు నెలల సమయం ఉన్నా వీరికి ఓపీఎస్ ఇవ్వకుండా సీపీఎస్ పరిధిలోకి నెట్టేశారని ఆరోపించారు. సీపీఎస్ మీద సంతకం పెట్టనని చెప్పి, తీరా ఢిల్లీలో సంతకం పెట్టి వచ్చిన ఘనత వైఎస్సార్‌దేనని, ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల ముందు వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి ఉద్యోగులను వంచించారని విమర్శించారు. ఐదేళ్ల పాలనలో సీపీఎస్ రద్దు చేయకపోగా, జీపీఎస్ అనే మరో విధానాన్ని తీసుకొచ్చి ఉద్యోగుల జీవితాలతో ఆటలాడారని ఆరోపించారు. 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉండి కూడా 2003 డీఎస్సీ వారికి న్యాయం చేయని జగన్మోహన్ రెడ్డి, ఇప్పుడు తన పత్రిక 'సాక్షి' ద్వారా కూటమి ప్రభుత్వంపై అబద్ధాలు రాయించడం సిగ్గుచేటని విమర్శించారు.

కూటమి ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో సీపీఎస్ ఉద్యోగులందరికీ ఓపీఎస్ ఇస్తామని చెప్పకపోయినా, అధికారంలోకి రాగానే చంద్రబాబు బాధితుల విన్నపాలను సానుభూతితో ఆలకించి ఓపీఎస్ జీవో జారీ చేశారని రామకృష్ణ తెలిపారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న చంద్రబాబు నాయుడుకు, కూటమి ప్రభుత్వానికి 10,715 మంది ఉద్యోగుల కుటుంబాల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు చెప్పారు.

ఈ వన్-టైమ్ ఆప్షన్ నిర్ణయంతో లబ్ధి పొందిన 6,500 మంది ఉపాధ్యాయులు, మిగిలిన ఉద్యోగులు సంబరాలు చేసుకుంటుండగా, ఈ శుభ పరిణామాన్ని తట్టుకోలేక సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి గుండు గీయించుకుని నిరసన చేపట్టడాన్ని రామకృష్ణ తీవ్రంగా తప్పుపట్టారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగులను మోసం చేస్తోందని, నెలకు రూ.1,500 కోట్లు నష్టపరుస్తోందని, రూ.50 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని వెంకట్రామిరెడ్డి చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు.

2024 ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి కూడా, నిబంధనలకు విరుద్ధంగా వైసీపీకి ఓట్లేయాలంటూ కడప, ప్రొద్దుటూరు ఆర్టీసీ బస్టాండ్లలో కరపత్రాలు పంచినందుకు ఎలక్షన్ కమిషన్ వెంకట్రామిరెడ్డిని సస్పెండ్ చేసి, అనంతరం ఉద్యోగం నుంచి తొలగించిందని రామకృష్ణ గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగే కాని వ్యక్తి, ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడిగా చెప్పుకుంటూ మాట్లాడటం సరికాదని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వ హయాంలో సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఉన్నప్పుడు, ఐఆర్ కంటే 4 శాతం తక్కువతో రివర్స్ పీఆర్సీ ఇచ్చినప్పుడు, వేల కోట్ల డీఏ బకాయిలు ఎగ్గొట్టినప్పుడు, ఉద్యోగుల జీపీఎఫ్ సొమ్మును కాజేసినప్పుడు వెంకట్రామిరెడ్డి ఎందుకు నిరసన తెలపలేదని ఆయన ప్రశ్నించారు. 2024లో వైసీపీ దిగిపోయేనాటికి ఉద్యోగులకు రూ. 24-25 వేల కోట్ల బకాయిలు మిగిల్చి వెళ్లిందని పేర్కొన్నారు.

గురుకులాలు, సొసైటీ ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సును 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతామని జీవో ఇచ్చి అమలు చేయకుండా వదిలేసిన వైసీపీ ప్రభుత్వానికి భిన్నంగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ జీవోను అమలు చేసి 15 వేల మందికి లబ్ధి చేకూర్చిందని రామకృష్ణ తెలిపారు. మెగా డీఎస్సీ వేస్తానని మోసం చేసిన జగన్‌కు భిన్నంగా చంద్రబాబు నియామకాలపై దృష్టి పెట్టారని, ఇటీవల ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో బదిలీలు, ఇంటర్మీడియట్ నుంచి డిగ్రీ కళాశాలలకు ప్రమోషన్లు ఎలాంటి విమర్శలకు తావులేకుండా పారదర్శకంగా జరిగాయని పేర్కొన్నారు. 2015లో చంద్రబాబు ప్రభుత్వం దేశంలో ఎవరూ ఇవ్వని విధంగా 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చిందని, దీనికి, ఐఆర్ కంటే 4 శాతం తక్కువ ఇచ్చిన జగన్ ప్రభుత్వానికి తేడా గమనించాలని అన్నారు.

క్యాబినెట్ ఎజెండాలో లేకపోయినా, ప్రాధాన్యతను గుర్తించి టేబుల్ ఐటమ్‌గా చేర్చి ఈ జీవోను ఆమోదించడం చంద్రబాబుకున్న సానుభూతి దృక్పథానికి నిదర్శనమని రామకృష్ణ కొనియాడారు. గతంలో ఇదే ప్రభుత్వం సీపీఎస్ ఉద్యోగుల కోసం జీవో నెం. 107, జీవో నెం. 121 ద్వారా గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ స్కీమ్‌లను అమలు చేసిందని, ఈ జీవోలు రాకముందు సీపీఎస్ ఉద్యోగి చనిపోతే కుటుంబానికి కేవలం రూ. 2,300 మాత్రమే వచ్చేదని, ఇప్పుడు రూ. 45,000 వరకు పెన్షన్ అందుతోందని తెలిపారు. ఓపీఎస్ జీవో వెలువడిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ ఉద్యోగులు, ఉపాధ్యాయులు కేకులు కట్ చేసుకుని సంబరాలు చేసుకున్నారని, పలు ఉద్యోగ సంఘాలు ముఖ్యమంత్రికి, మంత్రి లోకేష్‌కు, పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపాయని పేర్కొన్నారు.

ప్రభుత్వం ఇప్పటికే 2024 నుంచి 2027 లోపు 16 విడతల్లో ఉద్యోగుల పాత బకాయిలన్నీ చెల్లిస్తామని ప్రకటించిందని, ఇప్పటికే దాదాపు రూ. 23 వేల కోట్ల బకాయిలు చెల్లించడంతో పాటు 10 వేల కుటుంబాలకు పింఛన్లు ఇచ్చిందని రామకృష్ణ తెలిపారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం ఆగస్టు 15న 3,168 పోస్టులతో కూడిన జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయనున్నట్టు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను చూసి ఓర్వలేక వైసీపీ నేతలు డైవర్షన్ పాలిటిక్స్ ఆడుతున్నారని, వెంకట్రామిరెడ్డి వెనుక తాడేపల్లి పార్టీ స్క్రిప్ట్ ఉందని, జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతోనే ఈ నిరసన నాటకం నడుస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న సమస్యలన్నింటినీ కూటమి ప్రభుత్వం నెమ్మది నెమ్మదిగా పరిష్కరిస్తుందని, ప్రజలను, ఉద్యోగులను తప్పుదోవ పట్టించాలని చూసే వైసీపీ దళారీల పట్ల అప్రమత్తంగా ఉండాలని రామకృష్ణ కోరారు.

## వైద్య విద్యాభివృద్ధికి పరస్పర సహకారంతో కృషి

- **ఆరోగ్య శాఖ కార్యదర్శి జి వీరపాండియన్**
- **ఎన్టీఆర్ హెల్త్ వర్శిటీ వీసీ ప్రొఫెసర్ చంద్రశేఖర్ మర్యాదపూర్వక భేటీ**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమశాఖ నూతన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన జి.వీరపాండియన్‌ను ఎన్టీఆర్ హెల్త్ వర్శిటీ వైస్-చాన్సలర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ సాయిసుధీర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వైద్య విద్యాభివృద్ధికి ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం చేపడుతున్న కార్యక్రమాలను వీసీకి వివరించారు. వైద్య, దంత, ఆయుష్, నర్సింగ్, అనుబంధ ఆరోగ్య శాస్త్రాల విద్యలో నాణ్యత పెంపు, పరిశోధనలకు ప్రోత్సాహం, డిజిటల్ విద్యా వనరుల విస్తరణ, అనుబంధ కళాశాలల్లో విద్యాప్రమాణాల బలోపేతానికి విశ్వవిద్యాలయం కృషిచేస్తోందని తెలిపారు. వైద్య విద్యను జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం, విశ్వవిద్యాలయం పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఇరువురు అభిప్రాయ పడ్డారు. రాష్ట్ర వైద్య విద్యాభివృద్ధికి ఎన్టీఆర్ ఆరోగ్యవిశ్వవిద్యాలయం అందిస్తున్న సేవలను జి.వీర పాండియన్ అభినందించారు. వైద్య విద్య,పరిశోధన,ప్రజారోగ్య రంగాల బలోపేతానికి ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారంఅందిస్తామని హామీఇచ్చారు.



చైతన్యరథం




# ఉత్తరాంధ్రకు కొత్త దిక్సూచి




## నినాదాల నుంచి అవకాశాల వైపు...

**ఒకప్పుడు ఉత్తరాంధ్ర అంటే గుర్తొచ్చేది వలసలు. చదువు పూర్తయిన యువత ఉద్యోగాల కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, పుణే వంటి నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి. పరిశ్రమలు లేవు... పెట్టుబడులు లేవు... ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు లేవు... రాజకీయ నాయకులు ఉత్తరాంధ్ర పేరు చెప్పినా, అభివృద్ధి మాత్రం కనిపించేది కాదు.**

**దశాబ్దాలుగా “వెనుకబడిన ప్రాంతం” అనే ముద్రతోనే ఈ ప్రాంతం కొనసాగింది.**

**కానీ గత రెండేళ్లలో పరిస్థితి క్రమంగా మారుతోంది. అభివృద్ధిని నినాదాలకే పరిమితం చేయకుండా పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు, మౌలిక వసతుల ద్వారా ఉత్తరాంధ్రను రాష్ట్ర ఆర్థిక వృద్ధికి ప్రధాన ఇంజిన్‌గా తీర్చిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. చంద్రబాబునాయుడు విజన్, మంత్రి నారా లోకేష్ పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి కలిసి ఉత్తరాంధ్రకు కొత్త అవకాశాల ద్వారాలు తెరిచాయి.**




### రాష్ట్ర పెట్టుబడుల్లో సగం... ఉత్తరాంధ్రకే

గత రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన పెట్టుబడుల్లో దాదాపు సగం... అంటే సుమారు రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు ఉత్తరాంధ్ర ప్రాంతానికే రావడం సాధారణ విషయం కాదు. ఇది పెట్టుబడిదారులు ఈ ప్రాంత భవిష్యత్తుపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనం. విశాఖపట్నం ఇప్పుడు కేవలం ఉక్కు నగరం కాదు. డేటా, డిజిటల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గ్రీన్ ఎనర్జీ, అధునాతన తయారీ పరిశ్రమలకు కేంద్రంగా ఎదుగుతోంది. ఇది ఉత్తరాంధ్ర ఆర్థిక ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చే పరిణామం.

### డేటా ఎకానమీకి విశాఖ చిరునామా

రూ. 1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో గూగుల్ డేటా సెంటర్‌కు భూమి పూజ జరగడం విశాఖ చరిత్రలో కీలక ఘట్టం. అదే సమయంలో రిలయన్స్ సంస్థ రూ. 1,08,010 కోట్ల పెట్టుబడితో డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపడం మరో శుభపరిణామం. డేటా సెంటర్లు అంటే కేవలం భవనాలు కాదు. వాటి చుట్టూ ఐటీ సేవలు, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్టార్టప్ ఎకో సిస్టమ్ వంటి అనేక రంగాలు అభివృద్ధి చెందుతాయి. వేలాది ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు సృష్టించబడతాయి. విశాఖ ఇప్పుడు ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది.

### ఉక్కు నుంచి గ్రీన్ హైడ్రోజన్ వరకు... పరిశ్రమల విప్లవం




ఉత్తరాంధ్రలో పెట్టుబడులు కేవలం ఐటీ రంగానికే పరిమితం కాలేదు. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ రూ. 1.36 లక్షల కోట్లతో భారీ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. ఎన్టీపీసీ రూ. 2లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ను అభివృద్ధి చేస్తోంది. టీసీఎస్ వంటి అంతర్జాతీయ ఐటీ సంస్థలు తమ కార్యకలాపాలను విస్తరిస్తున్నాయి. ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, బ్లాక్‌చైన్ టెక్నాలజీ రంగాల్లో కొత్త పెట్టుబడులు విశాఖను ప్రపంచ స్థాయి నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా మార్చే సంకేతాలు ఇస్తున్నాయి. ఒకప్పుడు ఉద్యోగాల కోసం ఉత్తరాంధ్ర యువత ఇతర రాష్ట్రాలకు వెళ్లేది. ఇప్పుడు ప్రపంచ కంపెనీలు ఉత్తరాంధ్రకు వస్తున్నాయి. ఇదే అసలు మార్పు.

### పెట్టుబడులు రావాలంటే... నమ్మకం ఉండాలి

ఏ పరిశ్రమ అయినా పెట్టుబడి పెట్టే ముందు ప్రభుత్వ స్థిరత్వాన్ని, విధానాల పారదర్శకతను, అనుమతుల వేగాన్ని పరిశీలిస్తుంది. గతంలో వివిధ కారణాలతో విశాఖ నుంచి వెళ్లిపోయిన సుమారు 26 కంపెనీలను తిరిగి తీసుకురావడం ప్రభుత్వం సాధించిన ముఖ్య విజయంగా చెప్పుకోవచ్చు. “స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్” విధానంతో పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇవ్వడం, విధానాల్లో స్థిరత్వం కల్పించడం వల్ల పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగిందని ప్రభుత్వం చెబుతోంది.

### మౌలిక వసతుల్లో కొత్త అధ్యాయం

అభివృద్ధికి పరిశ్రమలతో పాటు రవాణా సౌకర్యాలు కూడా కీలకం. విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ సాధించడం ప్రాంత అభివృద్ధికి కీలక అడుగు. శ్రీకాకుళం జిల్లా మూలపేట నుంచి భీమిలి వరకు గ్రీన్‌ఫీల్డ్ కోస్టల్ హైవేకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం తీర ప్రాంత ఆర్థికాభివృద్ధికి బలమైన పునాది. చీపురుపల్లి ఫ్లైఓవర్ పూర్తి కావడం ద్వారా సుమారు ఎనిమిది నియోజకవర్గాల ప్రజలకు ప్రయాణ సౌలభ్యం పెరిగింది. ఇవి కేవలం రోడ్లు కాదు... ప్రాంత ఆర్థికాభివృద్ధికి కొత్త మార్గాలు.

### భోగాపురం... ఉత్తరాంధ్ర భవిష్యత్తుకు గేట్‌వే

ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన ప్రాజెక్టు. ఈ ఎయిర్‌పోర్ట్ ఉత్తరాంధ్రను అంతర్జాతీయ వ్యాపార పటంలో నిలబెట్టే సామర్థ్యం కలిగి ఉంది. విమానాశ్రయం వస్తే కేవలం విమానాల రాకపోకలే కాదు... హోటళ్లు, లాజిస్టిక్స్, కార్గో, ఐటీ, పర్యాటకం, సేవా రంగం వేగంగా అభివృద్ధి చెందుతాయి. వేలాది ఉద్యోగాలకు ఇది మార్గం చూపుతుంది.

### వ్యవసాయానికీ సమాన ప్రాధాన్యం

ఉత్తరాంధ్ర అభివృద్ధి అంటే కేవలం పరిశ్రమలు మాత్రమే కాదు. రైతుకు నీరు, గిరిజన ప్రాంతాలకు ఆదాయం కూడా అంతే ముఖ్యం. అరకు కాఫీ సాగును లక్ష ఎకరాల నుంచి రెండు లక్షల ఎకరాలకు విస్తరించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తోటపల్లి రిజర్వాయర్ ద్వారా చెరువులు నింపేందుకు ప్రత్యేక జీవో జారీ చేసింది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుకు రూ. 980 కోట్లు కేటాయించి పనులను వేగవంతం చేసింది. 2027 నాటికి పోలవరం నీటిని ఉత్తరాంధ్రకు తీసుకురావాలన్న లక్ష్యం ఈ ప్రాంత వ్యవసాయ భవిష్యత్తును బలోపేతం చేయగలదు.

### విద్య, పరిశోధన, పరిశ్రమల సమన్వయం

విశాఖ అభివృద్ధి కేవలం పరిశ్రమలతోనే పరిమితం కాకుండా విద్యా రంగానికీ ప్రాధాన్యం ఇస్తోంది. ఆంధ్ర యూనివర్సిటీ అభివృద్ధికి రూ. 500 కోట్ల కేటాయింపు ప్రకటన ఉన్నత విద్యా రంగానికి కొత్త ఊపునిస్తుంది. విశాఖలో పరిశోధన, టెక్నాలజీ, స్టార్టప్ ఎకో సిస్టమ్‌ను బలోపేతం చేసే ప్రయత్నాలు కూడా కొనసాగుతున్నాయి.

### విశాఖ స్టీల్‌కు కొత్త ఊపిరి

విశాఖ ఉక్కు పరిశ్రమ ఉత్తరాంధ్ర ప్రజల భావోద్వేగంతో ముడిపడి ఉంది. ఈ పరిశ్రమను ఆర్థికంగా ఆదుకునేందుకు కేంద్రం నుంచి రూ. 11,440 కోట్ల సహాయం రావడం, మరో రూ. 8,090 కోట్లకు సిద్ధత వ్యక్తం చేయడం స్టీల్‌ప్లాంట్ భవిష్యత్తుపై ఆశలు పెంచుతోంది.

### గతం... వర్తమానం

గత ప్రభుత్వ హయాంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి కంటే రాజకీయ నినాదాలకే ఎక్కువ ప్రాధాన్యం లభించిందని విమర్శలు వచ్చాయి. మూడు రాజధానుల పేరుతో ప్రాంత ప్రజల్లో ఆశలు కలిగించినా, ఆశించిన స్థాయిలో పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలు రాలేదని ప్రతిపక్షాలు ఆరోపించాయి.

రుషికొండ వివాదం, ఐటీ సంస్థల తరలింపు, సాగునీటి ప్రాజెక్టుల మందగమనం, భోగాపురం ఎయిర్‌పోర్టు ఆలస్యం వంటి అంశాలు కూడా చర్చనీయాంశాలయ్యాయి. ఉత్తరాంధ్రలో అభివృద్ధి పేరుతో రియల్ ఎస్టేట్ రాజకీయాలు జరిగాయన్న విమర్శలు అప్పట్లో బలంగా వినిపించాయి.

### రెండేళ్లలో నమ్మకం... రాబోయే దశాబ్దానికి పునాది

అభివృద్ధి అంటే కేవలం భారీ ప్రకటనలు కాదు. ప్రకటించిన ప్రాజెక్టులు కార్యరూపం దాల్చాలి. పెట్టుబడులు పరిశ్రమలుగా మారాలి. పరిశ్రమలు ఉద్యోగాలుగా మారాలి. ఉద్యోగాలు కుటుంబాల జీవితాలను మార్చాలి. గత రెండేళ్లలో ఉత్తరాంధ్రలో ప్రారంభమైన ప్రాజెక్టులు, వచ్చిన పెట్టుబడులు, వేగవంతమైన మౌలిక వసతుల అభివృద్ధి, పరిశ్రమలపై ప్రభుత్వం చూపుతున్న ప్రత్యేక దృష్టి చూస్తే... ఈ ప్రాంతం కొత్త ఆర్థిక శక్తిగా ఎదిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒకప్పుడు వలసలకు ప్రతీకగా నిలిచిన ఉత్తరాంధ్ర... నేడు పెట్టుబడులకు, పరిశ్రమలకు, ఉద్యోగాలకు, సాంకేతికతకు కేంద్రంగా రూపాంతరం చెందుతోంది. విశాఖ నుంచి శ్రీకాకుళం వరకు, అనకాపల్లి నుంచి విజయనగరం వరకు అభివృద్ధి కొత్త దిశలో అడుగులు పడుతున్నాయి.

ప్రకటనలు ఎంత గొప్పగా ఉన్నా వాటి విజయం అమలులోనే ఉంటుంది. అయితే గత రెండేళ్లలో ఏర్పడిన పెట్టుబడిదారుల నమ్మకం, ప్రారంభమైన మౌలిక సదుపాయాల విస్తరణ, పారిశ్రామిక ప్రాజెక్టుల వేగం, ఉత్తరాంధ్ర భవిష్యత్తుపై కొత్త ఆశలను రేకెత్తిస్తున్నాయి.

ఒకప్పుడు అవకాశాల కోసం ఉత్తరాంధ్ర ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు... రేపు అవకాశాల కోసం ఇతర ప్రాంతాల ప్రజలు ఉత్తరాంధ్రకు వచ్చే రోజులు దగ్గరపడుతున్నాయనే విశ్వాసమే ఈ రెండేళ్ల పాలన కలిగించిన అతిపెద్ద మార్పు.

**శశికుమార్**
తెలుగుదేశం సైనికుడు






రాష్ట్రంలో ఒకప్పుడు వెనకబడిన ప్రాంతం, వలసలకు నిలయంగా ఉన్న ఉత్తరాంధ్ర నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దార్శనిక కృషితో లక్షల మంది యువతకు ఉపాధి కల్పించే గనిగా మారుతోంది. సువిశాల తీర ప్రాంతంలో అందివచ్చిన అవకాశాలను ప్రభుత్వం సమర్థవంతంగా వినియోగించుకుంటూ రాష్ట్రంలో ఈ ప్రాంతాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్, మంత్రి నారా లోకేష్ కృషితో రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడుల్లో సగం ఈ ప్రాంతానికి తరలివస్తున్నాయి. జగన్ హయాంలో మూడు రాజధానుల పేరుతో భూ కబ్జాలకు కేంద్ర బిందువుగా మారిన విశాఖ నగరం నేడు ఐటీ హబ్‌గా మారింది. శ్రీకాకుళం జిల్లాలో మూలపేట, విజయనగరం జిల్లాలో భోగాపురం ఎయిర్‌పోర్టు అభివృద్ధి పనులతో వెలుగొందుతున్నాయి.

# ఉత్తరాంధ్రకు స్వర్ణ యుగం




## కరెంట్ అనాలిసిస్

తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

**నీలం నాయుడు, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**

### భోగాపురం ఎయిర్‌పోర్టు

ఉత్తరాంధ్ర ప్రజల కలల ప్రాజెక్టు భోగాపురం ఎయిర్‌పోర్టు. దీనికి చంద్రబాబునాయుడు 2015లోనే నాంది పలికారు. భూ సేకరణకు నోటిఫికేషన్ ఇచ్చి సుమారు 2,500 ఎకరాలు సేకరించి.. అభివృద్ధి పనులకు పునాది రాయి వేశారు. ఆ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం సుమారు 500 ఎకరాలు తగ్గించింది. నిధులు సమకూర్చకపోవడంతో పనులు నత్తనడకన సాగాయి. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విమానాశ్రయ పనుల్లో పురోగతి వచ్చింది. రికార్డు స్థాయిలో పనులు పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉంది. విమానాశ్రయానికి ఆరు వరసలతో గ్రీన్ ఫీల్డ్ హైవేకు కేంద్రం పచ్చజెండా ఊపింది.

### డేటా సెంటర్ హబ్‌గా విశాఖ

దేశంలో డేటా సెంటర్ హబ్‌గా విశాఖ నగరం వేగంగా ఎదుగుతోంది. వ్యూహాత్మక తీర ప్రాంతం, సముద్రగర్భ ఆప్టికల్ ఫైబర్ కేబుల్ కనెక్టివిటీ, విశ్వసనీయ విద్యుత్ సరఫరా అంశాలు విశాఖను ప్రపంచ స్థాయి డిజిటల్ మౌలిక వసతులకు అనువైన నగరంగా నిలబెడుతున్నాయి. రూ.1.25 లక్షల కోట్ల పెట్టుబడితో గూగుల్ సంస్థ ప్రపంచంలో రెండో అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు రాగా.. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికే భూమి పూజ చేశారు. రిలయన్స్ సంస్థ మరో లక్ష కోట్లతో మరో డేటా సెంటర్‌కు ప్లాన్ చేస్తోంది. సిఫీ, CtrlS వంటి ప్రముఖ సంస్థలు భారీ డేటా సెంటర్లు ఏర్పాటుకు ముందుకు వస్తున్నాయి. ఈ ప్రాజెక్టులు పూర్తయితే లక్షల మందికి ఉపాధితో పాటు ఐటీ, టెలికాం, నిర్మాణం, విద్యుత్, లాజిస్టిక్స్ వంటి అనుబంధ రంగాలు కూడా ఊతమివ్వనున్నాయి.

### విశాఖలో పెట్టుబడి సదస్సు

వైసీపీ ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలతో దెబ్బతిన్న రాష్ట్ర బ్రాండ్‌ను చంద్రబాబు పునరుద్ధరిస్తున్నారు. విశాఖలో సీఐఐ సదస్సుతో ప్రపంచ దృష్టిని ఆకర్షించి సుమారు రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులతో 613 ఒప్పందాలు చేసుకున్నారు. వీటితో సుమారు 16 లక్షలపైనా ఉద్యోగాలు రానున్నాయి. ఉత్తరాంధ్ర నుంచి తరలిపోయిన అనేక కంపెనీలతో సంప్రదింపులు జరిపి తిరిగి పెట్టుబడులు పెట్టేలా కృషి చేస్తున్నారు. రిషికొండ ఐటీ హబ్‌లో తరలిపోయిన 26 కంపెనీలు నేడు తిరిగి పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయి.

### శరవేగంగా మూలపేట పోర్టు అభివృద్ధి పనులు

గత ప్రభుత్వ హయాంలో మూలపేట పోర్టు పనులు కేవలం 20 శాతం మాత్రమే జరిగాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 75శాతం పనులు పైగా పూర్తి చేసింది. మరింత వేగవంతం చేసి ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేసి ఆపరేషన్లు ప్రారంభమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. మూలపేట పోర్టు అభివృద్ధి జగన్ హయాంలోనే జరిగిందనే చెప్పుకునే వైసీపీ.. పోర్టుకు అత్యంత కీలకమైన ఉప్పు భూముల కోసం గతంలో కేంద్రానికి ఒక్క లేఖ కూడా రాయలేదు. కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవతో దాదాపు 400 ఎకరాల భూములను 99 ఏళ్ల లీజుకు సాధించింది. రోడ్డు, రైల్వే పనులను కూడా వేగవంతం చేస్తోంది. ఈ పోర్టు నిర్మాణం ఆంధ్రప్రదేశ్‌తో పాటు మన సరిహద్దు రాష్ట్రాలకు కూడా అందుబాటులోకి రానుంది.

### మౌలిక సదుపాయాల కల్పన

వెనుకబడిన ఉత్తరాంధ్రలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారు. ముఖ్యంగా విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఆర్థికంగా ఆదుకునేందుకు కేంద్రం నుంచి రూ.11,440 కోట్లు నిధులు సాధించడంలో ప్రభుత్వం సఫలీకృతమైంది. రకు కాఫీ సాగు విస్తరణను లక్ష ఎకరాల నుంచి రెండు లక్షల ఎకరాలకు పెంచి రూ.526 కోట్లు ఖర్చు చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులను పరుగులు పెట్టించి... 2027 మార్చి నాటికి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను తీసుకురానున్నారు. విజయనగరంలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, శ్రీకాకుళంలో ఐఐటీ, భావనపాడులో ఓడరేవు, డయాలసిస్ కేంద్రాలు, కిడ్నీ ఆస్పత్రి, వంశధార-బహుదా అనుసంధానం, వంశధార రిజర్వాయర్ పూర్తి, చీపురుపల్లి ఫ్లై ఓవర్... ఇలా అనేక ప్రాజెక్టులు పూర్తి కావడంలో చంద్రబాబునాయుడు కృషి ఉన్నతమైంది. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్ రూ.1.36 లక్షల కోట్లు పెట్టుబడితో ముందుకు రాగా సీఎం చంద్రబాబు భూమి పూజ చేశారు. టీసీఎస్, కాగ్నిజెంట్, రహేజా, సత్వా వంటి బహుళ కంపెనీలు వేల కోట్లు పెట్టుబడులు పెడుతున్నాయి. నాడు జగన్ విధ్వంసంతో తరలిపోయిన అనేక కంపెనీలు నేడు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయి. ఈ కంపెనీల రాకతో ఉత్తరాంధ్ర భవిష్యత్ పూర్తిగా మారిపోనుంది.




### మూడు రాజధానుల పేరుతో వైసీపీ భూ దోపిడీ

ప్రశాంతతకు మారుపేరుగా నిలిచే ఉత్తరాంధ్రలో వైసీపీ నాయకులు గంజాయి రవాణా, గొడవలు, భూ కబ్జాలకు కేంద్రంగా మార్చారు. ఐదేళ్లు అధికారం అడ్డంపెట్టుకొని ఉత్తరాంధ్రలో ఇసుక నుంచి మైనింగ్ వరకు అక్రమంగా దోచుకున్నారు. అడవులు చెరపట్టి అక్రమ మైనింగ్ చేసి.. విలువైన వృక్ష సంపదను కాజేశారు. మూడు రాజధానుల పేరుతో జగన్ రెడ్డి ప్రజలను మోసం చేసి, రుషికొండలో రూ.500 కోట్లతో విలాసవంతమైన ప్యాలస్‌లు నిర్మించుకున్నాడు. చదరపు అడుగుకు ఏకంగా రూ.35వేలు వరకు ఖర్చు చేసి ప్రజాధనాన్ని వృధా చేశారు. ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులపై చంద్రబాబునాయుడు రూ.1,832 కోట్లు ఖర్చు చేయగా... వైసీపీ ప్రభుత్వం వాటిని గాలికి వదిలేసింది. రైల్వే జోన్, మెట్రో ప్రాజెక్టులు, భోగాపురం ఎయిర్‌పోర్టు, ట్రైబల్ యూనివర్సిటీ వంటి కీలక ప్రాజెక్టులను జగన్ ప్రభుత్వం అటకెక్కించింది.

**నాడు వలసల నిలయం...**

**నేడు ఐటీ & జాబ్స్ హబ్**

**ప్రగతి ప్రస్థానంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ మార్క్ సిగ్నేచర్**



# మత్స్యకారుల కన్నీళ్లతో జగన్ రాజకీయాలు

- వైసీపీ హయాంలో చనిపోయిన మత్స్యకారులలో ఎంత మందికి పరిహారం ఇచ్చారో చెప్పాలి
- గత ప్రభుత్వంలో మత్స్యశాఖ నిధులను జగన్ దారి మళ్లించారు : పల్లా శ్రీనివాసరావు
- జగన్ ముసలి కన్నీటిని ప్రజలు నమ్మడం లేదు : ఎమ్మెల్యే రామకృష్ణబాబు



విశాఖపట్నం (చైతన్యరథం): మత్స్యకారుల కన్నీళ్లతో రాజకీయాలు మానుకోవాలని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 72 గంటల్లో గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం అందించామని వివరించారు. మంగళవారం విశాఖపట్నంలో ఎమ్మెల్యే రామకృష్ణ బాబుతోపాటు విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు పట్టాభిరామ్‌తో కలిసి పల్లా శ్రీనివాసరావు విలేకర్లతో మాట్లాడారు. సముద్రంలో గల్లంతు అయిన మత్స్యకారుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో చనిపోయిన మత్స్యకారులలో ఎంత మందికి పరిహారం ఇచ్చారో చెప్పాలని ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్‌ను గాజువాక ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో మత్స్యశాఖ నిధులను జగన్ దారి మళ్లించారని గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వ హయంలో చనిపోయిన సుమారు 63 మంది మత్స్యకారుల కుటుంబాలకు కూటమి సర్కారు పరిహారం అందించిందని వివరించారు. వైఎస్ జగన్ మానవత్వం కోసం మాట్లాడుతుంటే విడ్డురంగా ఉందని వ్యంగ్యంగా అన్నారు. బాధిత మత్స్యకార కుటుంబాలను పరామర్శించిన జగన్.. తాను ఎంత పరిహారం ఇస్తానని ప్రకటించలేదని తెలిపారు. బోటు ప్రమాద విషయంలో రాజకీయం చేశారని వైసీపీ నాయకుడుపై పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు. పడవ ప్రమాదంపై వైసీపీ నేతకు సమాచారం తెలిసిన ప్రభుత్వానికి చెప్పలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమయం వచ్చినప్పుడు వైఎస్ జగన్‌కు మత్స్యకారులే బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. మత్స్యకారులను వైఎస్ జగన్ ట్రాప్ చేస్తున్నారని.. ఈ విషయాన్ని గమనించాలంటూ వారికి విజ్ఞప్తి చేశారు. బాధిత మత్స్యకారుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని స్పష్టం చేశారు. ప్రమాదం నుంచి బయటపడిన చిన్నకు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. జగన్.. శవ రాజకీయాలు చేయడంలో దిట్ట అని ఏపీ టీడీపీ చీఫ్ విమర్శించారు. వైసీపీ మాజీ మంత్రి కుమారుడు అతివేగంగా బైక్ నడిపి ఒకరి మరణానికి కారణం అయ్యాడని విమర్శించారు. అది తప్పు కాదని జగన్ సమర్థిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా శవ రాజకీయాలు మానుకోవాలంటూ జగన్‌కు ఆయన హితవు పలికారు. గతంలో వైఎస్ జగన్ వాహనం కింద పడి ఓ వ్యక్తి చనిపోయారని.. ఆ మృతదేహాన్ని పక్కన పెట్టి వెళ్లిపోయారని గుర్తు చేశారు. బాధ్యత గల వ్యక్తిగా జగన్ వ్యవహరించాలని ఆకాంక్షించారు. బాధిత మత్స్యకార కుటుంబాలకు కోటి రూపాయిల పరిహారం ఇస్తామని జగన్ మాయమాటలు చెబుతున్నారని పేర్కొన్నారు. అనారోగ్యం కారణంగా మత్స్యశాఖ మంత్రి.. బాధిత కుటుంబాల వద్దకు వెళ్లలేక పోయారని వివరించారు. ప్రమాదం జరిగిన10 రోజులు తర్వాత జగన్ పరామర్శకు వచ్చారని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మత్స్యకార గ్రామం జాలరిపేటలో టీడీఆర్ కొట్టేయలని చూశారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన దురాగతాలు ప్రజలకు తెలుసునని పేర్కొన్నారు.

**జగన్ ముసలి కన్నీరు: ఎమ్మెల్యే రామకృష్ణ బాబు**

మత్స్యకారుల కుటుంబాలను పరామర్శించి ముసలి కన్నీరు కారుస్తున్నారంటూ వైఎస్ జగన్‌పై టీడీపీ ఎమ్మెల్యే రామకృష్ణ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చనిపోయిన మత్స్యకారులకు రూ. 5 లక్షల పరిహారం ఇవ్వని జగన్.. ప్రస్తుతం రూ. కోటి ఇస్తామంటూ మాయమాటలు చెబుతున్నారని అన్నారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలో 50 శాతం సబ్సిడీతో మత్స్యకారులకు ఒక్క వల అయినా ఇచ్చారా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. హుద్‌హుద్ తుపాన్ వచ్చినప్పుడు పక్క జిల్లాలో ఉన్న జగన్ విశాఖపట్నంలో పరామర్శకు రాలేదని గుర్తు చేశారు. వేట నిషేధ సమయంలో వైఎస్ జగన్ రూ.10 వేలు ఇస్తే కూటమి ప్రభుత్వంలో రూ.20 వేలు అందిస్తున్నామని వివరించారు. మత్స్యకారులకు జగన్ చేసింది ఏమి లేదని టీడీపీ ఎమ్మెల్యే కుండబద్ధలు కొట్టారు.

**వైసీపీ నేత నిర్లక్ష్యం కారణంగానే.. : విశాఖ జిల్లా టీడీపీ చీఫ్**

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌ను మత్స్యకారులు నమ్మరని విశాఖపట్నం జిల్లా టీడీపీ అధ్యక్షులు పట్టాభి రామ్ తెలిపారు. వైసీపీ నేత నిర్లక్ష్యం కారణంగానే సముద్రంలో గల్లంతయిన మత్స్యకారులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పలాసలో వైసీపీ నేత, మాజీ మంత్రి కుమారుడు అతివేగంగా బైక్ నడిపి ఒకరి మృతికి కారణం అయ్యారని విమర్శించారు. ఈ సంఘటన డైవర్ట్ చేయడానికి ఆయన విశాఖపట్నం పర్యటనకు వచ్చారని ఈ సందర్భంగా జగన్ వైఖరిని ఎండగట్టారు. మానవత్వం కోసం వైసీపీ నాయకులు మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉందని వ్యంగ్యంగా అన్నారు. సొంత తల్లికి, చెల్లికి న్యాయం చెయలేని ఆయన మహిళలకు ఏం న్యాయం చేస్తారని జగన్ తీరును విశాఖ జిల్లా టీడీపీ చీఫ్ ఎండగట్టారు.

# మత్స్యకారుల గురించి మాట్లాడే అర్హత జగన్‌కి లేదు

- వైసీపీ హయాంలో చనిపోయిన మత్స్యకారులకు... మేం పరిహారం అందించాం : ఎమ్మెల్యే గణబాబు



విశాఖపట్నం (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా మాజీమంత్రి కుమారుడి ఘటన నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు జగన్ డ్రామాలుడుతున్నారని విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు మండిపడ్డారు. మంగళవారం గోపాలపట్నంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... వైసీపీ హయాంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లి సముద్రంలో ప్రమాదవశాత్తు చనిపోతే బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇచ్చిన జగన్... ఇప్పటి వరకు ఆ బాధితులకు న్యాయం చేయలేదని, సముద్రపు వేటకు వెళ్లి ఎంతమంది మత్స్యకారులు ప్రాణాలు కోల్పోయారో కనీసం ఒక అధికారిక శ్వేతపత్రాన్ని కూడా విడుదల చేయలేని దౌర్భాగ్య స్థితిలో నాటి జగన్ ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. సముద్ర తీరంలో కనీస రక్షణ చర్యలు కల్పించడంలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, రిప్ కరెంట్స్, పాత బోట్ల వల్ల ఏటా ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో ఎంతోమంది చనిపోతున్నా, ఆ మరణాల సంఖ్యను బయటకు రాకుండా తొక్కిపెట్టిందన్నారు. మరణాల సంఖ్య పెద్దదిగా చూపిస్తే ప్రభుత్వ వైఫల్యం బయటపడుతుందనే భయంతోనే అధికారిక డేటాను పబ్లిక్ డొమైన్లో పెట్టకుండా దాగుడుమూతలు ఆడుతున్నారని, గత ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు కనీసం ఒక వల ముక్క కూడా ఇవ్వలేదని అన్నారు. కూటమి ప్రభుత్వ తక్షణ సహాయక చర్యలు మత్స్యకారులు గల్లంతైన విషయం అందిన వెంటనే... ప్రభుత్వం అధికారులు, కోస్ట్ గార్డ్, నావీ వర్గాలను అప్రమత్తం చేసి గాలింపు చర్యలు చేపట్టిందని, గల్లంతైన వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని అన్నారు. ప్రమాదం జరిగి 72 గంటలు దాటినా ఆచూకీ లభించకపోవడంతో, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆరు కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందించడం జరిగిందని, మత్స్యశాఖ నుండి రూ.5 లక్షల సీఎంఆర్ఎఫ్ ద్వారా మరో రూ.5 లక్షలు సాయం చేయడం జరిగిందన్నారు. బోటు మునిగిపోయి ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడ్డ వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే గణబాబు వెల్లడించారు.

# మత్స్యకారులపై జగన్‌రెడ్డిది కపట ప్రేమ

- సొంత పార్టీ మాజీ మంత్రి కుమారుడి ప్రమాద ఘటనపై మౌనం ఎందుకు అని ప్రశ్నించిన ఎంపీ శ్రీభరత్
- బాధిత మత్స్యకార కుటుంబాలకు అండగా నిలిచింది ఎన్డీయే ప్రభుత్వమేనని స్పష్టీకరణ



విశాఖపట్నం (చైతన్యరథం): సముద్రంలో గల్లంతైన ఆరుగురు మత్స్యకారుల కుటుంబాలను పరామర్శించేందుకు విశాఖపట్నానికి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి తీరు పూర్తిగా రాజకీయ స్వార్థంతో కూడుకున్నదేనని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ విమర్శించారు. మత్స్యకారులపై ఆయన చూపిస్తున్నది కపట ప్రేమ, రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న ప్రయత్నం మాత్రమేనని శ్రీభరత్ తన సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన వీడియోలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సొంత పార్టీ నాయకుల తప్పుల విషయంలో జగన్మోహన్‌రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారని శ్రీభరత్ ప్రశ్నించారు. పలాసాలో మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు కుమారుడు రోడ్డు ప్రమాదానికి కారణమై ఒక గొర్రెల కాపరి మృతి చెందిన ఘటనలో, అసలు నిందితుడిని కాపాడేందుకు ప్రయత్నాలు జరిగాయని, వేరొకరిని బాధ్యుడిగా చూపించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అంతటి తీవ్రమైన ఘటనపై స్పందించని జగన్మోహన్‌రెడ్డి ఇప్పుడు విశాఖకు వచ్చి మత్స్యకారులపై ప్రేమ చూపిస్తున్నట్లు నటించడం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమేనని విమర్శించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సముద్రంలో గల్లంతైన 63 మంది మత్స్యకారుల కుటుంబాలకు ప్రకటించిన రూ.5 లక్షల చొప్పున పరిహారం కూడా అందించకుండా నిర్లక్ష్యం చేశారని శ్రీభరత్ గుర్తుచేశారు. అయితే 2024లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ కుటుంబాలకు అవసరమైన మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసి, ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.3.15 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించి ఆదుకుందని తెలిపారు. అలాగే గతంలో విశాఖ ఫిషింగ్ హార్బర్ లో 45 మత్స్యకార బోట్లు అగ్నికి ఆహుతైన ఘటనలో కూడా బాధితులకు పరిహారం ప్రకటించేందుకు తాము నిరంతరం ఒత్తిడి తీసుకువస్తే గానీ, అప్పటి ప్రభుత్వం స్పందించలేదని శ్రీభరత్ పేర్కొన్నారు.

ఇటీవల జరిగిన సముద్ర ప్రమాదం విషయంలో ఎన్డీయే ప్రభుత్వం అత్యంత వేగంగా స్పందించిందని ఆయన తెలిపారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే కోస్ట్ గార్డ్, భారత నౌకాదళం విస్తృత స్థాయిలో గాలింపు చర్యలు చేపట్టాయని, దాదాపు 72 గంటల పాటు నిరంతరాయంగా శోధన కొనసాగించాయని చెప్పారు. తాను స్వయంగా బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించి, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించినట్లు తెలిపారు. ఇలాంటి విషాద సమయంలో బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పడం, వారికి అండగా నిలవడం ప్రతిపక్ష నాయకుల బాధ్యత అని, కానీ ప్రజల బాధను రాజకీయాలకు వేదికగా మార్చి డైవర్షన్ రాజకీయాలు చేయడం దురదృష్టకరమని శ్రీభరత్ అన్నారు. వైసీపీ నాయకత్వం చేస్తున్న ఈ రాజకీయ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని, బాధితుల పేరుతో చేసే కపట రాజకీయాలను ఎవరూ నమ్మరని ఆయన స్పష్టం చేశారు.

# వైసీపీ నాయకుల అరాచకాల్ని ఉపేక్షించబోం



శ్రీకాకుళం (చైతన్యరథం): వైసీపీ నాయకుల అరాచక రాజకీయాలకు చరమ గీతం పాడాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. వైసీపీ నాయకుల అహంకారధోరణి, బాధ్యతారాహిత్యానికి పలాస సంఘటనే ఒక ఉదాహరణ అని అన్నారు. బాధితులకు అండగా ఉండాల్సిన నాయకులు, సమాజానికి ప్రమాదకరంగా తయారయ్యారని విమర్శించారు. ప్రమాదం జరిగిన తరువాత బాధితులపై కనీస మానవత్వం చూపలేదు సరికదా, బాధితులకు మతిస్థిమితం లేదని అనడం దారుణమన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సామాన్యులకు ఎక్కడ అన్యాయం జరిగినా వారికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తమ్మినేని సుజాత, టీడీపీ జిల్లా అధ్యక్షుడు మొదలవలస రమేష్, ఉపాధ్యక్షుడు గొండు వెంకటరమణ, స్టేట్ డైరెక్టర్ పీఎం జేబాబు, తెలుగుయువత అధ్యక్షుడు రెడ్డి గిరిజా శంకర్, అంధవరపు సంతోష్, పిరియా మాధవి తదితరులు పాల్గొన్నారు.

**టిడ్కో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**

నగర పాలక సంస్థ పరిధిలో టిడ్కో ఇళ్ల కోసం ముందు గా సొమ్ములు చెల్లించి, ఇళ్లు రాక తీవ్ర ఇబ్బం దులు పడుతున్న 40 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే గొండు శంకర్ సోమవారం చెక్కులను పంపిణీ చేశారు. నగరంలోని లబ్ధిదారులకు రూ.10,50,91,000లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మిగిలిన వారికి త్వరలో అందిస్తామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రవణ్ కుమార్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు పాండ్రంకి శంకర్, ఎంహెచ్‌వో డా.సుధీర్ కుమార్, యూనియన్ బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రయోజనాల కంటే వైసీపీకి రాజకీయ స్వార్థమే ఎక్కువైందా?

**●టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర పావని తిరుమల కుమార్**



కాకినాడ (చైతన్యరథం): రాష్ట్ర రాజధాని అమరావతిపై వైసీపీ చేస్తున్న విమర్శలకు, తప్పుడు ప్రచారానికి కుట్రపూరిత వ్యాఖ్యలను టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర పావని తిరుమల కుమార్ ఖండించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం, రాబోయే తరాల బాగు కోసం ఏకంగా 33,000 ఎకరాల విలువైన భూములను స్వచ్ఛందంగా ఇచ్చిన అమరావతి రైతుల త్యాగాలను వైసీపీ నిరంతరం అవమానించింది. ఐదేళ్లపాటు మహిళలు, వృద్ధులు అని కూడా చూడకుండా రైతులపై అక్రమ కేసులు పెట్టి, లాఠీఛార్జీలు చేయించిన చరిత్ర మీది కాదా? అధికారంలో ఉన్నప్పుడు 'మూడు రాజధానులు' అనే తుగ్లక్ నిర్ణయంతో రాష్ట్రానికి ఒక్క పెట్టుబడి కూడా రాకుండా అడ్డుకున్నారు. ఒక ఇటుక కూడా వేయకుండా, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టింది వైసీపీ కాదా? మీ స్వార్థం వల్ల రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ ఎంత దెబ్బతిందో ప్రజలందరికీ తెలుసు.

**అమరావతి అభివృద్ధి చెందుతుంటే ఎందుకు ఏడుపు?:**

ప్రస్తుత కూటమి ప్రభుత్వం హయాంలో అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తూ, ప్రపంచ స్థాయి మౌలిక వసతుల కల్పనకు సహకరిస్తుంటే వైసీపీ ఎందుకు ఓర్వలేకపోతోంది? అమరావతి మళ్లీ పూర్వవైభవాన్ని సంతరించుకుని, ప్రపంచ పటంలో నిలిస్తే తమ ఉనికి ఎక్కడ కొట్టుకుపోతుందోననే భయం వైఎస్సార్సీపీ నేతల్లో స్పష్టంగా కనిపిస్తోంది. అమరావతిని కేవలం ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారంగా చూపించేందుకు వైసీపీ కుట్రలు చేస్తోంది. కానీ అమరావతి అనేది రాష్ట్రానికి ఒక ఆర్థిక ఇంజన్, యువతకు ఉద్యోగాల గని, ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక. ఇప్పటికైనా వైసీపీనాయకులు తమ సంకుచిత రాజకీయాలను, అమరావతిపై విషం చిమ్మడాన్ని మానుకోవాలని సుంకర పావని తిరుమల కుమార్ వ్యాఖ్యానించారు.

## క్రమశిక్షణే విజయానికి మూలం... ఆంధ్రకేసరి ధైర్యం ఆదర్శం

**●ఆంధ్రకేసరి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి**

**●గంజాయి... అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలి**

**●ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్... ఎమ్మెల్సీ సోము వీర్రాజు**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): క్రమశిక్షణ... ధైర్యం... దేశభక్తి అనే విలువలతో జీవించిన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు పిలుపునిచ్చారు. నేటి యువత గంజాయి, మాదకద్రవ్యాలు, అసాంఘిక శక్తులకు పూర్తిగా దూరంగా ఉండి విద్య, వ్యక్తిత్వ వికాసం, సమాజ సేవ వైపు అడుగులు వేయాలని వారు సూచించారు. క్రమశిక్షణే విజయానికి మూలమని, ఆంధ్రకేసరి చూపిన ధైర్యసాహసాలు ప్రతి యువకుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జేఎన్ రోడ్డులోని ఆంధ్రకేసరి (ఏకేసి) కళాశాలలో నిర్వహించిన "మీ భద్రత – మా బాధ్యత" కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యం నింపింది. రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), ఎమ్మెల్సీ సోము వీర్రాజు, పోలీసు అధికారులు, ఈగల్ టీం ప్రతినిధులు పాల్గొని విద్యార్థులకు చట్టాలపై అవగాహన, మహిళల భద్రత, గంజాయి వంటి మత్తు పదార్థాల ప్రమాదాలు, క్రమశిక్షణ, విద్య ప్రాధాన్యతపై వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థి దశలో రాజకీయాలకు దూరంగా ఉండి చదువుపైనే పూర్తి దృష్టి పెట్టాలని సూచించారు. రాజకీయ సభలకు విద్యార్థులను తీసుకురావడం తనకు ఇష్టం ఉండదని, కానీ మహిళల భద్రత, చట్టాలపై అవగాహన కల్పించే ఇలాంటి కార్యక్రమాలకు మాత్రం తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చరిత్రను విద్యార్థులు తెలుసుకోవాలని, బ్రిటిష్ పాలనను ధైర్యంగా ఎదిరించి "ఆంధ్రకేసరి" బిరుదు పొందిన మహానుభావుడి పేరుతో నామకరణం చేసిన కళాశాల ఎదుట ఆయన విగ్రహం ఉండటం సముచితమని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో అక్కడ వేరే దానిని ఏర్పాటు చేయడం చారిత్రకంగా తప్పు నిర్ణయమని విమర్శించారు. ఇప్పుడు ఆ తప్పును సరిదిద్దుతూ ప్రకాశం పంతులు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చరిత్రకు జరిగిన న్యాయమని పేర్కొన్నారు.

**ఘనంగా ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహావిష్కరణ**

జేఎన్ రోడ్డులోని ఆంధ్రకేసరి (ఏకేసి) కళాశాల జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహాన్ని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఆంధ్రకేసరి యువజన సమితి ప్రతినిధులు, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, ప్రముఖులతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రిటిష్ పాలనను ధైర్యంగా ఎదిరించి "ఆంధ్రకేసరి" బిరుదు పొందిన మహానేత చరిత్రను భావితరాలకు చేరవేయాలంటే ఇలాంటి విగ్రహాలు, స్మారక చిహ్నాలు అవసరమని పేర్కొన్నారు.

## పార్టీ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన టీడీపీ నేత బొడ్డు వెంకటరమణ చౌదరి



రాజమహేంద్రవరం: రాజమండ్రి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయ నిర్మాణ పనులను మంగళవారం రూడా ఛైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత బాధ్యులకు సూచించారు. పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నాయకులకు అన్ని విధాలా ఉపయోగపడేలా ఆధునిక సౌకర్యాలతో కార్యాలయాన్ని తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కార్యాలయం ఒక సమన్వయ వేదికగా నిలిచి, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని బొడ్డు వెంకటరమణ చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న జగన్... మాట నిలబెట్టుకున్న కూటమి

**●నాడు ఆక్వా రైతులను మోసం చేసి జే ట్యాక్స్ వసూలు చేసిన జగన్ ఇప్పుడు ఆక్వా రైతులకు ఏం చేస్తారని ప్రశ్నించిన మాజీ ఎంపీ సీతారామలక్ష్మి**




భీమవరం (చైతన్యరథం): ఎన్నికల ముందు రొయ్యల చెరువుల దగ్గరకు వెళ్లి ఆక్వా రంగాన్ని ఆదుకుంటామని గొప్పలు చెప్పిన గొడ్డలి పార్టీ అధినేత జగన్‌రెడ్డి, అధికారంలోకి వచ్చాక మాత్రం ఆక్వా రైతుల గోడును పూర్తిగా విస్మరించారని రాజ్యసభ మాజీ సభ్యురాలు, టిడిపి భీమవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తోట సీతారామ లక్ష్మి అన్నారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మార్కెట్లో ధరలు దారుణంగా పడిపోయి, పెట్టుబడులు భారీగా పెరిగి రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నా తన ఐదేళ్ల తుగ్లక్ పాలనలో వారికి ఎటువంటి ఆర్థిక సాయం అందించలేదన్నారు. కోవిడ్ సంక్షోభ సమయంలో ఎగుమతులు దెబ్బతిని ఆక్వా రైతులు అల్లాడిపోతున్నా నాటి వైకాపా ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్కెట్లు చూపించలేదని, పైగా ఎలాంటి ఆర్థిక ఉపశమనం అందించక పోవడంతో విసిగిపోయిన రైతులు ఏకంగా 'క్రాప్ హాలిడే' ప్రకటించే దారుణ స్థితికి నెట్టబడ్డారన్నారు. ఆక్వా, నాన్ ఆక్వా జోన్లుగా విడదీసి సబ్సిడీలను ఎగ్గొట్టడమే కాకుండా విద్యుత్ ఛార్జీలు పెంచి రైతులకు కోలుకోలేని విధంగా అదనపు విద్యుత్ భారాన్ని మోపారని విమర్శించారు. ఆక్వా రైతులను తికమక పెట్టే మూడు జీవోలను తీసుకు వచ్చి 70 శాతం మేర రైతులకు మొండి చెయ్యి చూపించారని, రొయ్యల ఫీడ్, సీడ్ ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందని, వైకాపా నేతల సిండికేట్ దోపిడీకి అడ్డు అదుపు లేకుండా చేసి ఆక్వా రంగాన్ని జగన్‌రెడ్డి పూర్తిగా నాశనం చేశారన్నారు. గత ఐదేళ్లపాటు జె.ట్యాక్స్ వేస్తూ ఇబ్బందులు పెట్టిన జగన్‌కు నేడు ఆక్వా రైతులపై ఎందుకు ప్రేమ పుట్టుకు వచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఆక్వా రైతులకు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని, కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా ఎలాంటి జోన్ల నిబంధనలు లేకుండా ఆక్వా రైతులందరికీ యూనిట్ విద్యుత్‌ని రూపాయి 50 పైసలకే అందించే ఫైలుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంతకం చేశారని గుర్తు చేశారు.

## కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పర్యటనను విజయవంతం చేయండి : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పల్నాడు (చైతన్యరథం): కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పర్యటనను విజయవంతం చేయాలని శ్రేణులకు పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పిలుపునిచ్చారు. మంగళవారం నియోజకవర్గ స్థాయి ముఖ్యనాయకులతో సమావేశాన్ని నిర్వహించిన ఆయన... ఈనెల 17వ తేదీన నరసరావుపేటలో జరిగే రుణాల పంపిణీ కార్యక్రమంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పెద్ద ఎత్తున రుణాలను పంపిణీ చేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, రుణాల పంపిణీతో పేద, బడుగు,బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా బలోపేతం అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లావు కృష్ణదేవరాయలు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జానీ సైదా, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు వెన్నా సాంబశివారెడ్డి, మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, జనసేన నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యాలకు పెద్దపీట... టీడీపీ పాలకమండలి కీలక నిర్ణయం

**● బోర్డు నిర్ణయాలు వెల్లడించిన సభ్యుడు జ్యోతుల నెహ్రూ**



తిరుమల / జగ్గంపేట (చైతన్యరథం): తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడు అధ్యక్షతన జరిగిన పాలకమండలి సమావేశంలో టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. 60కి పైగా అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారని టీటీడీ ట్రస్టులు, పథకాలకు విరాళాలు ఇచ్చే దాతలకు వర్తించే ప్రివిలేజెస్‌లో మార్పులకు బోర్డు నిర్ణయం తీసుకుందని, కొత్త నిబంధనలు జూలై 14 అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని, ఇప్పటికే విరాళం ఇచ్చిన వారికి మాత్రం పాత నిబంధనలే కొనసాగుతాయని జ్యోతుల నెహ్రూ తెలిపారు. కడప జిల్లా ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయంలో భక్తుల కోసం రూ.17.84 కోట్లతో 100 పడకల విశ్రాంతి గదుల నిర్మాణానికి ఆమోదం. పాత భవనాల స్థానంలో నూతన నిర్మాణాలు: శిథిలావస్థలో ఉన్న 12 పాత భవనాలను తొలగించి, దాతల సహకారంతో కొత్త భవనాలు నిర్మించాలని నిర్ణయం. కుమారధార – పసుపుధార ప్రాజెక్ట్: డ్యామ్‌ల పటిష్టత కోసం డబుల్ లేన్ వంతెన నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్. 791 మంది వేద పండితుల నియామకం: వేద పారాయణ స్కీం ద్వారా సంభావన ప్రాతిపదికన 791 మంది వేద పండితులను నియమించారు. 2027 సంవత్సరానికి శ్రీవారి క్యాలెండర్లు, డైరీల ముద్రణకు ఆమోదం. తాతయ్యగుంట గంగమ్మ ఆలయ ముఖమండపంపై సాలహారం నిర్మాణానికి రూ.2.50 కోట్ల టెండరు ఆమోదం. భక్తులకు మెరుగైన సౌకర్యాలు, మౌలిక వసతుల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు బోర్డు సభ్యులు స్పష్టం చేశారు.

# అత్యాధునిక హంగులతో ఈ.ఎస్.ఐ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తాం

**●పార్లమెంట్ సమావేశాల్లో ఆసుపత్రి సమస్యలు, అవసరాలపై చర్చిస్తా : ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని గుణదల ప్రాంతంలో ఉన్న ఈ.ఎస్.ఐ ఆసుపత్రిని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ మంగళవారం పరిశీలించారు. ఆసుపత్రిలో అందించే వైద్య సేవలు ఉన్న సౌకర్యాలు మరియు సదుపాయాలపై ఎంపీ ఆరా తీశారు. నేరుగా పేషెంట్స్ వార్డులో ఉన్న రోగుల వద్దకు వెళ్లి అక్కడ వారికి అందుతున్న వైద్య సేవలపై మాట్లాడారు ప్రతి వార్డుకు వెళ్లి ఆసుపత్రి మొత్తాన్ని పరిశీలించారు. ఆసుపత్రి సిబ్బంది కావలసిన అవసరాలు ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకొని పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... విజయవాడ ఈ.ఎస్.ఐ డిపార్ట్మెంట్ హాస్పిటల్ సుమారుగా 1968లో ప్రారంభించారు సుమారుగా 3లక్షల కార్డు హోల్డర్స్ ఇక్కడ సేవలను వినియోగించుకుంటున్నారని... కొత్తగా మొన్నటి వరకు బేస్ శాలరీ 21 వేల వరకే ఈఎస్ఐ కార్డ్ హోల్డర్ల కింద ఎలిజిబిలిటీ ఉండేదని కేంద్ర ప్రభుత్వం 42 వేల వరకు తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. కార్డు హోల్డర్ల కన్నా సుమారు రెండు నుంచి మూడు రెట్లు పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయని తెలిపారు. ఇటువంటి ప్రతిష్టాత్మక సంస్థని ఈరోజు పరిశీలించడం జరిగిందని ఇక్కడ సిబ్బందికి ఎలాంటి అవసరాలు ఉన్నాయని వాటి మీద దృష్టి పెట్టి ఈనెల 20వ తేది నుంచి జరగబోయే పార్లమెంటు సమావేశాల్లో ఈ అంశాలన్నిటినీ ప్రస్తావిస్తానని కేశినేని శివనాథ్ వెల్లడించారు. మూడు లక్షల కార్డు హోల్డర్లు ఉన్న ఈ.ఎస్.ఐ హాస్పిటల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని, సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో విజయవాడ నగరం నడిబొడ్డున ఒక సూపర్ స్పెషాలిటీతో అన్ని డిపార్ట్మెంట్లు ఉండే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ వి.జ్యోతి, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ గాంధీ ఆర్.ఎం.ఓ డాక్టర్ జయశ్రీ, సీనియర్ డాక్టర్ రవికుమార్, మరియు ఇతర వైద్యులు, నర్సింగ్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# 40 కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు అందజేసిన ఎమ్మెల్యే తంగిరాల



నందిగామ (చైతన్యరథం): వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో మంగళవారం ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద 40 మంది అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు, సిలిండర్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, వారి ఆరోగ్య పరిరక్షణ, ఆర్థిక భారం తగ్గించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని ఉజ్వల పథకం, ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. గ్రామీణ మహిళలు పొగరహిత వంటగదులతో ఆరోగ్యకరమైన జీవనం సాగించేలా ఉజ్వల పథకం ఎంతో దోహదపడుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, నీటి సంఘం అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నీటి వనరుల సద్వినియోగంతోనే నియోజకవర్గ అభివృద్ధి ముడిపడి ఉంది

**●ఆర్.డబ్ల్యూ.ఎస్, ఎన్.ఎస్.పీ, డ్రైనేజ్ బోర్డు అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): అందుబాటులో ఉన్న నీటి వనరుల సద్వినియోగంతోనే నియోజకవర్గ అభివృద్ధి ముడిపడి ఉందని, ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకునేలా, వర్షాభావ పరిస్థితుల్ని తట్టుకునేలా నీటి నిల్వల్ని అందుబాటులో ఉంచుకునేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి ఆదేశించారు. మంగళవారం ఆయన తన నివాసంలో ఆర్.డబ్ల్యూ.ఎస్, ఎన్.ఎస్.పీ, డ్రైనేజ్ బోర్డు సహా పలు విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తాగు, సాగునీటి అవసరాలు తీర్చే పలు ప్రధాన వాగుల ఆధునికీకరణపై వారికి కీలక సూచనలు చేశారు.

**ముఖ్యమంత్రి చొరవతో వాగుల అభివృద్ధికి రూ.5 కోట్ల ప్రత్యేక నిధులు..**

వాగుల అభివృద్ధి, ఎత్తిపోతల పథకాల నిర్వహణ పనుల్ని వేగంగా పూర్తిచేయాలని, అందుకోసం 5 కోట్ల రూపాయల ప్రత్యేక నిధుల్ని మంజూరు చేయిస్తానని ముఖ్యమంత్రి గతంలో హామీ ఇచ్చారని ఈ సందర్భంగా ప్రత్తిపాటి చెప్పారు. సీఎం సూచించిన విధంగా ముందు త్వరగా పనులు ప్రారంభిస్తే, ఆ వెంటనే నిధులు మంజూరవుతాయన్నారు. నియోజకవర్గ తాగు, సాగునీటి అవసరాలకు సరిపడేలా ఎక్కడెక్కడ చెక్ డ్యామ్ ల నిర్మాణానికి అవకాశముందో పరిశీలించాలని, అన్ని వివరాలతో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. యడ్లపాడు మండలం తిమ్మాపురం, సొలస.. చిలకలూరిపేట మండలం యడవల్లి గ్రామాల సమీపంలోని కొండవీటి వాగు, నక్కవాగు, ఓగేరు వాగులపై నిర్మించ తలపెట్టిన చెక్ డ్యామ్‌ల నిర్మాణ అంచనా వ్యయం పూర్తి వివరాలను ఒకటిరెండు రోజుల్లో తన ముందు ఉంచాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి స్థానిక రోటరీ క్లబ్ నిర్వాహకులు రూ.కోటి ఆర్థిక సాయం అందించడానికి ముందుకొచ్చారని, అదేవిధంగా దాతలు, సంస్థల సహకారంతో ప్రజలకు మేలు జరిగేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రధాన పంట కాలువలపై తక్షణం నిర్మించాల్సిన 30 డ్రాపులు, షట్టర్ల నిర్మాణపనుల్ని వెంటనే ప్రారంభించాలని, అందుకు అవసరమైన నిధుల్ని త్వరలో మంజూరు చేయిస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు భరోసా ఇచ్చారని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**కొండవీటి చెక్ డ్యామ్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ నిధులు అందిస్తానన్న మంత్రి పెమ్మసాని..**

పర్యాటకాభివృద్ధికి దోహదపడేలా, పర్యాటకులు.. స్థానిక ప్రజల నీటి అవసరాలు తీర్చేలా కొండవీడు కొండల మధ్య నక్కవాగుపై నిర్మించ తలపెట్టిన చెక్ డ్యామ్ నిర్మాణ ప్రతిపాదనల్ని వెంటనే సిద్ధం చేయాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. ఈ చెక్ డ్యామ్ నిర్మాణానికి అవసరమైన నిధుల్ని కేంద్రప్రభుత్వం నుంచి అందించేలా తాను చొరవ చూపుతానని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హామీ ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. అధికారులు ఈ చెక్ డ్యామ్ నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, సకాలంలో పూర్తిచేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మన్ననలు పొందాలని, భవిష్యత్‌లో మరిన్ని నిధుల సాధనకు కృషి చేయాలని ప్రత్తిపాటి సూచించారు.

# మైలవరం నియోజకవర్గంలో రూ.190 కోట్లతో అభివృద్ధి పనులు

**●స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడి**

**●పైడూరుపాడులో కమ్యూనిటీ హాల్ ప్రారంభం**



మైలవరం (చైతన్యరథం): నియోజకవర్గంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, రోడ్లు-భవనాలు, ఇరిగేషన్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల ద్వారా రూ.190 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం పైడూరుపాడులో రూ.25 లక్షల డి.ఎం.ఎఫ్ నిధులతో నిర్మించిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మంగళవారం ప్రారంభించారు. తాగునీటి సమస్య నివారణకు రూ.4.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన పైపులైన్ పనులను ప్రారంభించారు. రూ.13లక్షల ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద పల్లెపండుగ-1, పల్లెపండుగ-2తో పాటు అదనపు పనులు కలిపి 277 పనులకు రూ.42.49కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. వీటితో 57.13 కి.మీ. సీసీ రోడ్లు నిర్మించగా, మరో 2 కి.మీ. బీటీ రోడ్ల నిర్మాణం కొనసాగుతోందన్నారు. ఏపీఆర్ఆర్ఎస్పీ కింద 8 రహదారుల అభివృద్ధికి రూ.11.44 కోట్లు మంజూరై టెండర్ల దశలో ఉన్నాయని, మరో రెండు రహదారులను రూ.3కోట్లతో పూర్తి చేసినట్లు తెలిపారు. ఇందులో మర్సుమిల్లి తండా రహదారికి రూ.1.68కోట్లు, కుంటముక్కల రహదారికి రూ.1.32కోట్లు వెచ్చించినట్లు చెప్పారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద కొత్తరెడ్డిగూడెం-కునపరాజుపర్వ మార్గంలో రూ.3 కోట్లతో రెండు వంతెనలు నిర్మిస్తున్నామన్నారు. అలాగే 29 గ్రామ ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి రూ.9.35 కోట్లు మంజూరై పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. డీఎంఎఫ్ నిధులతో 29 పనులకు రూ.7.32 కోట్లు వెచ్చిస్తుండగా, మరో 50 పనులకు రూ.13 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. రోడ్లు-భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ.26.59 కోట్లతో పలు రహదారుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. నూజివీడు--మైలవరం రహదారికి రూ.14.89 కోట్లు, విజయవాడ--విస్సన్నపేట రహదారికి రూ.8.90 కోట్లు, గడ్డమనుగు బైపాస్‌కు రూ.80 లక్షలు, ఇతర రహదారుల మరమ్మతులకు రూ.2 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ఇబ్రహీంపట్నం--ఏ.కొండూరు రహదారిలో 5.22 కి.మీ. అభివృద్ధి పనులకు రూ.3 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఇరిగేషన్ శాఖ ద్వారా 41 వరద మరమ్మతుల పనులకు రూ.32.91 కోట్లు, 27 నిర్వహణ పనులకు రూ.1 కోటి వ్యయంతో పనులు జరుగుతున్నాయని, 2026-27 సంవత్సరానికి కాలువల నిర్వహణ కోసం 40 పనులకు రూ.3.55 కోట్ల ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ ద్వారా 191 పనులకు రూ.67.17 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తెలిపారు. జల్ జీవన్ మిషన్, జిల్లా మైనింగ్ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు, ట్రైబల్ సబ్‌ప్లాన్ తదితర పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ అక్కల రామ్మోహనరావు, కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా దూషణలకు చట్టపరంగా బుద్ధి చెప్పాలి

**● మహిళల గౌరవాన్ని కాపాడటంలో ప్రభుత్వం కట్టుబడి ఉంది : గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): సోషల్ మీడియాను వేదికగా చేసుకుని ఫేక్ అకౌంట్ల ద్వారా మహిళలను, ప్రజా ప్రతినిధులను అసభ్య పదజాలంతో దూషించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. ఈ అంశంపై మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఐటీడీపీ కమిటీ సభ్యులు ఆమెను కలిసి గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న దూషణల పర్వం, అనంతర పరిణామాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో భావ ప్రకటనా స్వేచ్ఛ ఉన్నప్పటికీ, దానిని దుర్వినియోగం చేస్తూ మహిళలు, ప్రజా ప్రతినిధులపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం, వ్యక్తిత్వ హననానికి పాల్పడటం ఏ మాత్రం సమర్థనీయం కాదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియాలో జరుగుతున్న ఇలాంటి దుష్ప్రచారాలు, దూషణలపై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం స్వాగతించదగ్గ నిర్ణయమని పేర్కొన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని సోషల్ మీడియా వేదికగా బూతులు తిడుతూ, వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుని వారికి బుద్ధి చెప్పాలన్నారు. మహిళల గౌరవాన్ని కాపాడటంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, చట్టం తన పని తాను చేస్తుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్

●యర్రగొండపాలెంలో అర్జీలు స్వీకరించిన టీడీపీ నేత ఎరిక్షన్‌బాబు



యర్రగొండపాలెం (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు వ్యాఖ్యానించారు. మంగళవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన... ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కూటమి పాలనలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని, పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు నున్నగా గుండు చేసింది వైసీపీ పాలనలోనే : ఎమ్మెల్సీ బీద రవిచంద్ర



నెల్లూరు (చైతన్యరథం): ఉద్యోగులకు నున్నగా గుండు చేసిందని వైసీపీ పాలనలోనేనని కానీ టీడీపీ పాలనలో కాదని శాసనమండలి సభ్యుడు బీద రవిచంద్ర వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఉద్యోగం నుండి డిస్మిస్ అయిన ప్రభుత్వ ఉద్యోగి కానీ ఉద్యోగ సంఘ నేతను అని చెప్పుకొనే వెంకట్రామిరెడ్డి... కూటమి ప్రభుత్వం హయాంలో ఉద్యోగులను నున్నగా గుండు చేసే పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నదని, నిన్నటి రోజున గుండు చేయించుకొని గుండు డ్రామాకు తెరలేపారు. నిజానికి ఉద్యోగుల సమస్యలపై గుండు చేయించుకోవాలంటే వెంకట్రామిరెడ్డి వైసీపీ పాలనలో ప్రతిరోజు గుండు చేయించుకొని ఉండాలి. 2019లో ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత నాటి వైసీపీ ప్రభుత్వం, తను ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, ఉద్యోగులను అడుగడుగునా వేధిస్తే, నాడు ఉద్యోగ సంఘ నేతగా ఉన్న వెంకట్రామిరెడ్డి గుండు ఎందుకు కొట్టించుకోలేదు. నాటి వైసీపీ పాలనలో ఒక్క నెలలోనైనా, ఒకటో తేదీన జీతాలు ఇచ్చిన పాపాన పోలేదు. నాటి ప్రభుత్వం ఉద్యోగులకు వేల కోట్లు రూపాయలు బకాయిలు పెట్టినా, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల పెడరేషన్ ఛైర్మన్‌గా ఉన్న వెంకట్రామిరెడ్డి వాటి గురించి ఎప్పుడైనా మాట్లాడారా! ఒక్క రోజైనా గుండు కొట్టించుకున్నారా! కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఒక్కొక్కటి పరిష్కరిస్తూ వస్తున్నది. గత ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించకుండా పెండింగ్ పెట్టిన వేళ కోట్ల బకాయిలను రెండేళ్ల కాలంలో చెల్లింపులు చేసింది. ప్రతినెల ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తుంది.

**కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత వెంకటరెడ్డికి లేదు**

10,715 మంది సి.పీ.ఎస్ ఉద్యోగులకు ఓపీఎస్ విధానంలోకి మారేందుకు కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించింది. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కొరకు కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. గత ప్రభుత్వం ఉద్యోగులకు ఏమి చేయకున్నా పట్టించుకోని వెంకట్రామిరెడ్డి, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు మేలు చేస్తుంటే సూచీ ఓర్చుకోలేక ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారు. వైసీపీ ప్రభుత్వం, ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరించి, వారి హక్కులకు భంగం కలిగించి వారిని అన్ని విధాలుగా వేధిస్తే, ఉద్యోగ సంఘ నేతగా నోరు మెదపని వెంకట్రామిరెడ్డికి కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత లేదని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర వ్యాఖ్యానించారు.

# జమ్మలపాలెంలోని 19 ఎకరాల భూమిని ఎంఐజి లేఅవుట్‌లో విలీనం చేయండి

● కలెక్టర్ హిమాన్షు శుక్లాతో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి భేటీ



నెల్లూరు (చైతన్యరథం): జిల్లా జమ్మలపాలెంలో అభివృద్ధి చేస్తున్న 100 ఎకరాల ఎంఐజి లేఅవుట్ మధ్యలో ఉన్న సుమారు 19 ఎకరాల భూమిని సేకరించి, పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానంలో ఎంఐజి లేఅవుట్‌లో విలీనం చేయాలని కోరుతూ నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ... లేఅవుట్ మధ్యలో ఉన్న ఈ 19 ఎకరాల భూమిని సమగ్రంగా అభివృద్ధి చేస్తే ప్రాజెక్టు మరింత ప్రణాళికాబద్ధంగా రూపుదిద్దుకుని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే ఈ భూమిని పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెరగడంతో పాటు ప్రజలకు నాణ్యమైన నివాస వసతులు కల్పించవచ్చని వివరించారు. వినతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సంబంధిత అధికారులు అవసరమైన నివేదికలు సమర్పించాలని ఆదేశించి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కూటమి పాలనలో మారుమూల గ్రామాల్లోనూ రోడ్ల అభివృద్ధి

●గుడివాడ నియోజకవర్గంలో రూ.2.47 కోట్లతో రోడ్లు, స్మశాన వాటికల అభివృద్ధి

●పనులపై అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం వచ్చే నాటికి ప్రమాద భరితంగా ఉన్న రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మారుమూల గ్రామాల్లోనూ రోడ్ల అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గుడివాడ నియోజకవర్గంలోని గ్రామాల్లో రోడ్లు మరియు స్మశాన వాటికల అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజావేదిక కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ నిధులతో చేపట్టనున్న 19 అభివృద్ధి పనుల వివరాలను అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. పనుల నాణ్యత, వేగంపై ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... జిల్లా పరిషత్ నిధులు రూ.2.47 కోట్లతో నియోజకవర్గంలోని గ్రామాల్లో రోడ్లు మరియు స్మశాన వాటికల అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే మా ప్రధాన ఎజెండా అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 25 నెలల్లో మారుమూల గ్రామాలకు సైతం మెరుగైన రోడ్ల సౌకర్యం కల్పించామనీ అన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థ అందించడమే మా లక్ష్యమని ఉద్ఘాటించారు. గుడివాడ పట్టణంలోని మెయిన్ రోడ్డుతో పాటు నియోజకవర్గంలోని ప్రధాన రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామనీ, రానున్న రోజుల్లో ప్రధాన రహదారుల రూపురేఖలే మార్చేలా అభివృద్ధి పనులు చేపడతామనీ ఎమ్మెల్యే రాము వెల్లడించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ డిఇ రవి, ఏఈలు నాగేశ్వరరావు, సూరిబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, నందివాడ మండల టీడీపీ అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, పార్టీ నాయకులు పోలాసి ఉమా, ఈడే మోహన్, సాల్మన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణంలో యూఐడీఎఫ్ పథకం కింద తాగునీటి సరఫరాను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ఎన్టీఆర్ సర్కిల్ నుంచి శాంతినగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఎల్ఎస్ఆర్ వరకు 300 ఎంఎం వ్యాసం గల డీఐ పైప్‌లైన్ ఏర్పాటు పనులకు స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ... యూఐడీఎఫ్ పథకం ద్వారా జగ్గయ్యపేట పట్టణంలో ఆధునిక తాగునీటి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ 300 ఎంఎం డక్టైల్ ఐరన్ పైప్‌లైన్ పూర్తయిన అనంతరం శాంతినగర్‌లో నిర్మిస్తున్న నూతన ఎల్ఎస్ఆర్‌కు తాగునీరు సమర్థవంతంగా చేరి, పట్టణంలోని ప్రజలకు నాణ్యమైన తాగునీటి సరఫరా మరింత మెరుగుపడుతుందని అన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని తాగునీటి వ్యవస్థను బలోపేతం చేసే పనులను ప్రభుత్వం ప్రాధాన్యతతో చేపడుతోందని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ... జగ్గయ్యపేట పట్టణంలో ఎటు చూసినా అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని అన్నారు. ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) కృషితో పట్టణం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. కోదాడ రోడ్డును విస్తరించి ఫోర్‌లేన్‌గా అభివృద్ధి చేయడం, సెంటర్ డివైడర్ ఏర్పాటు, ఆధునిక వీధి దీపాలు, డివైడర్ లైటింగ్, పచ్చదనం పెంపు వంటి పనులు పట్టణ సౌందర్యాన్ని మరింత పెంచనున్నాయని పేర్కొన్నారు. అదే విధంగా, జగ్గయ్యపేట ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే తాతయ్య స్వయంగా పురపాలక శాఖ మంత్రి నారాయణతో చర్చించి, యూఐడీఎఫ్ పథకం కింద భారీ తాగునీటి పైప్‌లైన్ ప్రాజెక్టును మంజూరు చేయించారని తెలిపారు. ఈ పనులకు శంకుస్థాపన జరగడం పట్టణ ప్రజలందరికీ ఎంతో ఆనందదాయకమైన విషయమని అన్నారు. జగ్గయ్యపేట మున్సిపాలిటీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా భారీ స్థాయిలో అభివృద్ధి పనులు ఒకేసారి కొనసాగుతున్నాయని, ఇది ఎమ్మెల్యే తాతయ్య దూరదృష్టి, చొరవ మరియు నిరంతర కృషి ఫలితమేనని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.వి.వి.డి. ప్రసాద్, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్లు ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వరరావు, గింజుపల్లి కృష్ణ, దువ్వల రామకృష్ణ పాల్గొన్నారు.

# నిర్మల సీతారామన్ పర్యటన విజయవంతానికి ఉన్నత స్థాయి సమీక్షా

●రూ.2,500 కోట్ల రుణమేళాకు సర్వం సిద్ధం... సభా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే చదలవాడ




నరసరావుపేట (చైతన్యరథం): ఈ నెల 17న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నరసరావుపేటలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు ముమ్మరం చేశారు. మంగళవారం జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు, పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా భారీ క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమాన్ని పల్నాడు జిల్లాలో నిర్వహించుకోవడం అదృష్టం. సుమారు 30,000 మంది లబ్ధిదారులు హాజరవుతారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల రాకపోకల కోసం సుమారు 500 బస్సులు ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు.

**జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ...** ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలోనే రూ.2,500 కోట్ల రుణాలను పీఎంఎఫ్ఎంఈ, పీఎంఈజీపీ, ముద్ర, ఎంఎస్ఎంఈ, వ్యవసాయం, విద్య, కిసాన్ క్రెడిట్ కార్డు తదితర కేంద్ర ప్రభుత్వ పథకాల కింద పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. బ్యాంకుల సీఎస్ఆర్ కార్యక్రమాల అనుమతి పత్రాలను కూడా ఈ వేదికపై అందజేస్తామన్నారు. వెనుకబడిన పల్నాడులో పరిశ్రమలు, వ్యవసాయం, స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు ఈ రుణమేళా కీలకమని పేర్కొన్నారు. ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు పెండింగ్ లోన్లను త్వరగా మంజూరు చేయాలని కోరారు.

**స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడకు ప్రత్యేక బాధ్యత**

కార్యక్రమం నరసరావుపేట నియోజకవర్గంలో జరుగుతున్నందున స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబుపై ప్రత్యేక బాధ్యత ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రముఖులు వస్తున్న ఈ కార్యక్రమం మన నియోజకవర్గ ప్రతిష్ఠకు సంబంధించినది. కోడెల శివప్రసాద్ స్టేడియంలో సభా ప్రాంగణం, ఇస్సపాలెం హెలిపాడ్ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నాను. లబ్ధిదారులకు తాగునీరు, షామియానాలు, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో ఎలాంటి లోటు లేకుండా చూస్తాం. ప్రతి శాఖతో సమన్వయం చేసుకుని పర్యటనను విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు. సమీక్ష అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే అరవింద బాబు, ఇతర ప్రజాప్రతినిధులు కోడెల శివప్రసాద్ స్టేడియం సభా స్థలాన్ని, ఇస్సపాలెంలో హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించారు.

# శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



తిరుమల (చైతన్యరథం): తిరుమల శ్రీవారి ఆలయంలో జూలై 17న సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయం వెలుపల తితిదే ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. ఏడాదిలో నాలుగుసార్లు ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగా కడుగుతారని చెప్పారు.

కాగా, స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచి, శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం ప్రారంభించారు. ఈ సందర్భంగా అష్టదళపాదపద్మారాధన సేవను తితిదే రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో తితిదే జేఈవో డాక్టర్ ఏ. శరత్, సీవీఎస్వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో లోకనాథం, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దర్శన టిక్కెట్ల పేరుతో లక్షల్లో మోసం - టీటీడీ మాజీ ఉద్యోగి అరెస్ట్



తిరుమల శ్రీవారి దర్శనం, విశేష సేవలు, వసతి గదుల పేరుతో అమాయక భక్తులను నిలువునా ముంచేస్తున్న మరో భారీ మోసం వెలుగుచూసింది. శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనాలు, తోమాల, సుప్రభాత సేవలతో పాటు విలాసవంతమైన గెస్ట్ హౌస్ వసతి కల్పిస్తానని నమ్మించి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న తిరుపతికి చెందిన టీటీడీ మాజీ ఉద్యోగి టి. అరుణ్ కుమార్ ను తిరుపతి టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. టీటీడీ విజిలెన్స్ విభాగం , తిరుపతి జిల్లా పోలీసులు సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో ఈ కేటుగాడు పట్టుబడ్డాడు.

పోలీసుల దర్యాప్తులో నిందితుడు అరుణ్ కుమార్ నేరచరిత్రకు సంబంధించిన సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇతను గతంలో టీటీడీలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తూ, అక్రమాలకు పాల్పడటంతో సంస్థ ఉద్యోగం నుంచి తొలగించింది. అయినప్పటికీ బుద్ధి మార్చుకోని అరుణ్ కుమార్.. భక్తులను మోసం చేయడమే వృత్తిగా మార్చుకున్నాడు. 2023లో కూడా ఇలాంటి మోసాల కేసులోనే ఒకసారి అరెస్టయి జైలుకు వెళ్లొచ్చాడు. ఇటీవల బెంగళూరుకు చెందిన రెండు సంపన్న కుటుంబాలను టార్గెట్ చేసి, వారికి శ్రీవారి ప్రత్యేక సేవలు ఏర్పాటు చేస్తానని నమ్మించి ఏకంగా రూ. 3.20 లక్షలు వసూలు చేసి చేతులెత్తేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కేవలం బెంగళూరు కుటుంబాలే కాకుండా, నిందితుడు పెద్ద ఎత్తున నెట్‌వర్క్ నడిపినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడికి చెందిన వివిధ బ్యాంకు ఖాతాలను పరిశీలించగా, గత ఏడాది కాలంలోనే వాటి ద్వారా సుమారు రూ. 85 లక్షల మేర అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు తేలింది. దీన్ని బట్టి దేశవ్యాప్తంగా వందలాది మంది భక్తులను ఇతను నిలువునా ముంచినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుడి నుంచి ఒక మొబైల్ ఫోన్, రూ. 99,000 నగదుతో పాటు మోసాలకు ఉపయోగించిన మూడు బ్యాంక్ పాస్‌బుక్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ కేసు వివరాలను తిరుపతి జిల్లా సుబ్బరాయుడు, టీటీడీ సీవీఎస్‌వో శ్రీ మురళీకృష్ణ సంయుక్తంగా వెల్లడిస్తూ భక్తులకు కీలక విజ్ఞప్తి చేశారు. తిరుమల శ్రీవారి దర్శన టికెట్లు, లడ్డూలు లేదా వసతి గదుల కోసం ఎలాంటి దళారులను, మధ్యవర్తులను నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని హెచ్చరించారు. కేవలం టీటీడీ అధికారిక వెబ్‌సైట్, మొబైల్ యాప్ , తిరుపతిలోని అధికారిక కౌంటర్ల ద్వారా మాత్రమే బుకింగ్స్ చేసుకోవాలని సూచించారు.

అదే సమయంలో సైబర్ నేరగాళ్లు, ఇలాంటి మోసగాళ్లు ఇతరుల బ్యాంకు ఖాతాలను మ్యూల్ అకౌంట్స్ గా వాడుకుంటున్నారని ఎస్పీ హెచ్చరించారు. ఎవరైనా తెలియని వ్యక్తులు మీ ఖాతాలో డబ్బులు వేసి, వాటిని వేరే వారికి బదిలీ చేయాలని కోరితే అస్సలు ఒప్పుకోవద్దని, అది నేరస్తులకు సహకరించినట్లు అవుతుందని స్పష్టం చేశారు. ఏదైనా అనుమానాస్పద లావాదేవీలు లేదా మోసాలు గమనిస్తే తక్షణమే డయల్-112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు.

# పీ4 అమలులో సర్వేపల్లికి ప్రత్యేక గుర్తింపు : ఎమ్మెల్యే సోమిరెడ్డి



సర్వేపల్లి (చైతన్యరథం): పీ4 అమలులో సర్వేపల్లికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, సీఎం నారా చంద్రబాబునాయుడి ప్రశంసలు నూతనోత్సాహాన్ని ఇచ్చాయని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీసీ కాలనీ గొల్లవీధిలో రూ. 15.20 లక్షలతో మూడు సిమెంట్ రోడ్లను సైతం ప్రారంభించామని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి పనులు జోరందుకున్నాయి. కంపెనీల సీఎస్ఆర్ నిధులను నియోజకవర్గ అభివృద్ధి కోసం సద్వినియోగం చేసుకుంటున్నాం. SEIL, అదానీ కృష్ణపట్నం పోర్టు, బీపీసీఎల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, పామాయిల్ కంపెనీలతో పాటు వివిధ పరిశ్రమలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయి. పీ4 కార్యక్రమానికి సీఎస్ఆర్ నిధులను అనుసంధానం చేసి చేసిన కార్యక్రమాలన్నింటికి పుస్తకరూపం ఇచ్చి ఇటీవల సీఎం చంద్రబాబునాయుడికి అందించాం. సర్వేపల్లిలో చేపట్టిన కార్యక్రమాలను చంద్రబాబునాయుడు అభినందించడంతో పాటు ఇటీవల జరిగిన కొన్ని సమీక్షల్లో ప్రత్యేకంగా ప్రశంసించడం చాలా సంతోషంగా ఉంది. ముత్తుకూరు హైస్కూలుకు చలివేంద్ర నుంచి కాలినడకన వెళ్లే చిన్నారుల కోసం పోర్టు ఆధ్వర్యంలో వాహనం ఏర్పాటు చేయించాం. పైనాపురం పంచాయతీలోనూ రాజు×రా సహకారంతో వ్యాను పెట్టించాం. అంకుపల్లి ఎస్టీ కాలనీలో పిల్లల కోసం స్కూలు ఏర్పాటు చేయించాం.. తాత్కాలికంగా ఓ భవనాన్ని ఏర్పాటు చేయించా.. సీఎస్ఆర్ నిధులతో త్వరలోనే శాశ్వత భవనం నిర్మించబోతున్నాం. ప్రతి గిరిజన బిడ్డను బడికి పంపించాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది. ప్రధానంగా చల్లా యానాదుల అభ్యున్నతిపై సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. త్వరలో పార్లమెంటు సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ఢిల్లీ వెళ్లి ఎంపీలు బీద మస్తాన్ రావు, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో మన రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులతో కలిసి కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రిని కలవబోతున్నాం. షెడ్యూల్డ్ కేటగిరిలో ఏజెన్సీ ప్రాంతాల్లోని ఐటీడీఏల పరిధిలో అమలు చేస్తున్న పథకాలను నెల్లూరు లాంటి మైదాన ప్రాంత ఐటీడీఏల్లోనూ అమలు చేయాలని కోరుతాం. అక్రమంగా టోలుగేటు పెట్టి వందల కోట్లు దోచుకున్న తోడేరు రెడ్డి సీఎస్ఆర్ నిధుల కోసం ఎందుకు ప్రయత్నించలేదు. సొంత అవసరాలు చూసుకున్నారు తప్ప ప్రజల బాగోగులు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు సీఎస్ఆర్ ఫండ్స్ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగపడుతున్నాయని సోమిరెడ్డి పేర్కొన్నారు.

# ఎస్ఐఆర్ గడువు పెంచారు.. ప్రతి ఒక్కరూ గమనించాలి

**●మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లకు పరిటాల సునీత ఆదేశం**

**●బుధవారం మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని సూచన**

**●అభివృద్ధి, ఎస్ఐఆర్ ప్రధానాంశాలుగా ఉండాలన్న ఎమ్మెల్యే సునీత**



రాప్తాడు (చైతన్యరథం): ఎస్ఐఆర్ కార్యక్రమం నిర్వహణ గడువు పెంచిన నేపథ్యంలో మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్ ఛార్జిలు ప్రత్యేకంగా ఆ అంశంపై దృష్టి సారించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బుధవారం రోజు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో సమావేశాలు నిర్వహించాలని ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్ ఛార్జిలు వారి మండల స్థాయిలో పార్టీ శ్రేణులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. యూనిట్, గ్రామం, పోలింగ్ బూత్ స్థాయిలో ఉన్న ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ పరంగా చేపట్టాల్సిన అంశాలపై చర్చించి అవసరమైన తీర్మానాలు చేయాలన్నారు. అక్కడ తీర్మానం చేసిన అంశాలను మై టీడీపీ యాప్ లో నమోదు చేయాలన్నారు. యాప్ లో అప్లోడ్ చేయకపోతే సమావేశం జరిగినట్లు పార్టీ పరిగణనలోకి తీసుకోదని స్పష్టం చేశారు. అభివృద్ధి అంశాలతో పాటు ఎస్ఐఆర్ ప్రక్రియ గురించి ఈ సమావేశంలో చర్చించాలన్నారు. ఈనెల 14వ తేదికి గడువు ముగిసినప్పటికీ ఎన్నికల కమిషన్ రాష్ట్రంలో గడువు పెంచిందన్నారు. ఈనెల 24వరకు బీఎల్ఓలు ఎన్యూమరేషన్ ఫామ్ లు తీసుకుంటారన్నారు. ఇంకా ఎవరైనా ఎన్యూమరేషన్ ఫామ్ లు ఇవ్వకపోతే.. బీఎల్ఏలు వారి ఇళ్లకు వెళ్లి సేకరించాలన్నారు. దీనిని క్లస్టర్, మండల ఇన్ ఛార్జిలు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# మంత్రాలయ టీడీపీలో చేరిన పలువురు వైసీపీ కార్యకర్తలు




మంత్రాలయం (చైతన్యరథం): కోసిగి మండలం దిద్ది గ్రామంలో ఉన్న టీడీపీ మరో వర్గానికి చెందిన నాయకులు తలారి హనుమంతు, పైగేరి హనుమయ్య, జోక్కల ఈశ్వరయ్య, చాకలి నీలప్పతో పాటు సుమారు 20 మంది కార్యకర్తలు మంత్రాలయం టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎన్.రాఘవేంద్రరెడ్డి నాయకత్వానికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్.రాఘవేంద్రరెడ్డి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి, పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయన నాయకత్వంపై విశ్వాసంతో, పార్టీ బలోపేతం కోసం ఇన్‌ఛార్జ్‌తో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. అనంతరం దిద్ది గ్రామ నాయకులు మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డికి టీడీపీ యువ నాయకులు ఎన్.రాకేష్‌రెడ్డికి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి తమ మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు జ్ఞానేష్, నాడిగినేని మహాదేవ, దిద్ది సర్పంచ్ ఆంజనేయ్య, జోక్కుల రామిరెడ్డి, పైగేరి శివారెడ్డి, పెద్ద తిక్కయ్య, ఉసేని తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం


**●ఆదోని పొలాల్లో పర్యటించిన ఎమ్మెల్యే పార్థసారథి**



మండలంలోని ఆరెకల్ గ్రామంలో ఎమ్మెల్యే డా. పార్థసారథి మంగళవారం సాయంత్రం పర్యటించారు. గ్రామాల్లోని పొలాల్లో పనిచేస్తున్న రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి రైతు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద పంట బీమా చేయించుకున్నారా లేదా అని ఆరా తీశారు. ప్రస్తుతం వాతావరణ మార్పులు, ఎల్నీ నేపథ్యంలో భవిష్యత్తులో పంటలకు నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నందున, ప్రతి రైతు తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాలని సూచించారు. పంట బీమా నమోదు చేసుకునేందుకు పత్తి పంటకు రేపే చివరి గడువు కావడంతో రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్లో ఫోన్లో మాట్లాడారు. నమోదు గడువును మరికొన్ని రోజులు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. పంట బీమా నమోదు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో సేవలు అందించాలని బ్యాంకుల మేనేజర్లను ఆదేశించారు. అర్హులైన ప్రతి రైతు పంట బీమా నమోదు చేసుకునేలా బ్యాంకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి రైతు పంట బీమా అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాల నుంచి ఆర్థిక భద్రత పొందాలని కోరారు. వెంట అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అమెరికాలో తెలుగు మహిళ హత్య కేసు

# భర్తే హంతకుడు!





**తెలుగు మహిళ రాజిత అమెరికాలో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. వాషింగ్టన్ రాష్ట్రంలోని బెల్లెవ్యూ పోలీసులు జరిపిన విచారణలో ఆమె భర్తే హత్య చేసినట్లు నిర్ధారణకు వచ్చినట్టు వెల్లడించారు. గత ఏడాది అక్టోబరులో జరిగిన ఈ ఘటన... మొదట అనుమానాస్పద మరణంగా నమోదైనా దర్యాప్తులో హత్య కోణం బయటపడింది. ఆధారాలు సేకరించిన పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు. ఇది తెలుగు రాష్ట్రాల్లోని ప్రవాస భారతీయ కుటుంబాల్లో తీవ్ర ఆందోళనకు దారితీసింది.**

**దగ్గు మందు డ్రామా ఫ్లాప్..**

**'స్మార్ట్ లాక్' సాక్ష్యంతో దొరికిపోయిన అవినాష్**

**గొంతు నులిమి చంపినట్టు బెల్లెవ్యూ పోలీసుల నిర్ధారణ**

**వాషింగ్టన్:** విజయవాడకు చెందిన 27 ఏళ్ల రాజిత సబ్బినేని భర్త అవినాష్ నార్నేతో కలిసి అమెరికాలోని వాషింగ్టన్ రాష్ట్రం బెల్లెవ్యూ నగరంలో నివసిస్తోంది. 2025 అక్టోబరులో అదే అపార్ట్మెంట్లో ఆమె మృతి చెందింది. ఃనార్నే మొదట తన భార్య ఇంట్లో లేదని, తర్వాత ఆమె స్పందించట్లేదని పోలీసులకు చెప్పాడు. ఆమె ఆరోగ్యం బాగాలేక దగ్గు మందు తాగిన తర్వాత కుప్పకూలి ఉండొచ్చని కూడా వివరించాడు. కానీ పోస్టుమార్టం నివేదిక మాత్రం వేరే నిజాన్ని బయటపెట్టింది. రాజిత గొంతు నులిమి చంపిన కారణంగా శ్వాస ఆడక మరణించిందని వైద్యులు నిర్ధారించారు. దర్యాప్తు ముందుకు సాగుతున్న సమయంలో పోలీసులు అవినాష్ ఫోను పరిశీలించగా ఆశ్చర్యకరమైన వివరాలు బయటపడ్డాయి. రాజిత గతంలోనూ అతడు తయారు చేసిన పానీయాలకు మందులా, చేదుగా రుచి వస్తోందని పలుమార్లు మెసేజ్ చేసినట్టు గుర్తించారు. మరణించిన రోజే ఆమె పంపిన స్మూతీ దగ్గు మందులా ఉందనే సందేశం దర్యాప్తును కొత్త దిశలో నడిపించింది. దీంతో హత్యకు ముందు విషప్రయోగం చేసేందుకు ప్రయత్నించి ఉండొచ్చనే అనుమానాలు బలపడ్డాయి.

ఇంతటితో ఆగలేదు. స్థానిక మీడియా కథనాల ప్రకారం... అవినాష్ ఎలక్ట్రానిక్ పరికరాల్లో విష పదార్థాల గురించి ఇంటర్నెట్లో చేసిన సెర్చ్ హిస్టరీని కూడా పోలీసులు గుర్తించారు. ఈ డిజిటల్ ఆధారాలు దర్యాప్తునకు మరింత బలం చేకూర్చాయి. ఇదే సమయంలో అపార్ట్మెంట్ స్మార్ట్ లాక్ వ్యవస్థ, ప్రధాన ద్వారం భద్రతా రికార్డులను పరిశీలించగా అవినాష్ కొద్దిసేపు బయటకు వెళ్లినా ఆ సమయంలో మరెవరూ ఇంట్లోకి ప్రవేశించలేదని స్పష్టమైంది. దీంతో గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి వచ్చి ఘటనకు పాల్పడ్డాడన్న వాదన పూర్తిగా కొట్టివేయబడింది.

దర్యాప్తులో మరో సంచలన విషయం కూడా వెలుగులోకి వచ్చింది. రాజిత మరణించిన రోజే అవినాష్ భారతదేశంలో ఉన్న మరో మహిళతో పలుమార్లు ఫోన్లో మాట్లాడినట్టు పోలీసులు గుర్తించారు. తాను బాత్రూం తలుపు తెరవడానికి ప్రయత్నిస్తున్నానని తర్వాత చెప్పిన సమయానికి కూడా ఆమెతో మాట్లాడిన రికార్డులు లభించాయి. అంతేకాదు రాజిత మృతదేహం ఫొటోను మరుసటి రోజే ఆ మహిళకు పంపిన విషయాన్ని కూడా అవినాష్ విచారణలో అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు. భారతదేశంలోని ఆ మహిళతో ఉన్న సంబంధమే ఈ హత్యకు ప్రధాన కారణమై ఉండొచ్చని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు.

నెలల తరబడి ఫోరెన్సిక్ పరీక్షలు, డిజిటల్ రికార్డుల విశ్లేషణ, సాక్ష్యాల పరిశీలన అనంతరం బెల్లెవ్యూ పోలీసులు అవినాష్ నార్నేను అరెస్టు చేశారు. ముందస్తు ప్రణాళికతో ఉద్దేశపూర్వకంగా హత్య చేసినందుకు ఫస్ట్ డిగ్రీ మర్డర్ కేసును ఈ నెల 1న నమోదు చేశారు. నార్నే తాను నిర్దోషినని వాదించాడు. ప్రస్తుతం 5 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ.4.3 కోట్ల) పూచీకత్తుపై కింగ్ కౌంటీ జైలులో నిర్బంధంలో ఉన్నాడు. వాషింగ్టన్ రాష్ట్ర చట్టాల ప్రకారం అతనిపై అభియోగాలు రుజువైతే జీవిత ఖైదు పడే అవకాశం ఉంది.




## ఆర్టీజీఎస్‌ను సందర్శించిన

# సింగపూర్ బృందం

**అమరావతి (చైతన్యరథం):** రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రాన్ని సింగపూర్‌కు చెందిన ప్రతినిధుల బృందం మంగళవారం సందర్శించింది. సచివాలయం లోని ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని తిలకించింది. సింగపూర్ ప్రభుత్వ సాంకేతిక విభాగం అసిస్టెంట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ టన్ ఇంగ్ ఫెండ్ నేతృత్వంలోని బృందానికి ఆర్టీజీఎస్ అధికారులు స్వాగతం పలికారు. ఆర్టీజీఎస్ పనితీరును ఆ బృందానికి వివరించారు. డేటా డ్రివన్ గవర్నెన్స్ ఆశయాలు, డేటా లేక్, డేటా లెన్స్ తదితర కార్యకలాపాలను ఆర్టీజీఎస్ అధికారులు వివరించారు. సింగపూర్ ప్రభుత్వం డేటా సమర్థ వినియోగంతో అక్కడ ప్రభుత్వ కార్యకలాపాలను ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్న తీరును సింగపూర్ ప్రతినిధి బృందం వివరించింది. ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్ జైన్, డిప్యూటీ సీఈవో ఎం. మాధురి, ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్లు పి.శ్రీకర్, కె.చైతన్య పాల్గొన్నారు.






# 'అపూర్వ' విజయం

**భారత సంతతికి చెందిన ఎంఐటీ (వీxు) ఇంజినీర్ అపూర్వ శ్రీవాస్తవ సాధారణ 'మిస్డ్ కాల్' ఆలోచనను భారీ వ్యాపార అవకాశంగా మలిచి ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. కస్టమర్ల ఫోన్లు మిస్ కావడం వల్ల వ్యాపారాలు భారీ నష్టాలు ఎదుర్కొంటున్నాయని గుర్తించిన ఆయన.... ఆ సమస్యకు కృత్రిమ మేధస్సు (AI) ఆధారిత పరిష్కారాన్ని రూపొందించారు. 2022లో సహ వ్యవస్థాపకుడు టైసన్ చెన్‌తో కలిసి ప్రారంభించిన 'అవోకా' (Avoca) స్టార్టప్, వ్యాపారుల తరపున కస్టమర్ కాల్స్‌ను నిర్వహించేఀx వ్యవస్థలను అభివృద్ధి చేసింది. ఈ వినూత్న ఆలోచనకు పెట్టుబడిదారుల నుంచి భారీ స్పందన లభించడంతో కంపెనీ విలువ దాదాపు 1 బిలియన్ డాలర్లకు (సుమారు రూ.8,300 కోట్లు) చేరింది. సాధారణంగా కనిపించే సమస్యల్లోనే గొప్ప వ్యాపార అవకాశాలు దాగి ఉంటాయని అపూర్వ శ్రీవాస్తవ విజయగాథ మరోసారి నిరూపించింది.**



**మిచిగాన్:** అమెరికాలోని మిచిగాన్‌లో స్థిరపడిన అపూర్వ శ్రీవాస్తవ చిన్నతనంలోనే తన తల్లిదండ్రుల చిన్నపాటి వ్యాపారంలో ఎదురయ్యే సవాళ్లను గమనించేవారు. కస్టమర్లు ఫోన్ చేసినప్పుడు సమాధానం ఇవ్వలేకపోతే వారు వెంటనే వేరే సర్వీస్ ప్రొవైడర్లను సంప్రదించేవారని, దీనివల్ల వ్యాపారానికి భారీగా నష్టం వాటిల్లేదని ఆయన గుర్తించారు. ఈ చిన్నపాటి సమస్యే రేపటి రోజున ఒక భారీ టెక్నాలజీ ఆవిష్కరణకు దారితీస్తుందని ఆయన ఊహించలేదు.

### ఏఐతో సమస్యకు పరిష్కారం...

2022లో అపూర్వ తన మిత్రుడు, తోటి ఎంఐటీ గ్రాడ్యుయేట్ టైసన్ చెన్‌తో కలిసి 'అవోకా'ను ప్రారంభించారు. సాధారణంగా ఏఐ అంటే చాటింగ్ లేదా సెర్చ్‌లకు పరిమితమని అందరూ భావిస్తే వీరు మాత్రం దాన్ని 'వాయిస్ అసిస్టెంట్' రూపంలోకి మార్చారు. ముఖ్యంగా ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, ఏసీ మెకానిక్‌లు వంటి హోమ్ సర్వీస్ నిపుణుల కోసం వీరు రూపొందించిన ఏఐ వాయిస్ ఏజెంట్లు, కస్టమర్ల నుంచి వచ్చే ఫోన్ కాల్‌లకు మనుషుల తరహాలోనే తక్షణం స్పందిస్తాయి. కేవలం సమాచారాన్ని నమోదు చేయడమే కాకుండా సదరు సంస్థ క్యాలెండర్‌ను తనిఖీ చేసి, కస్టమర్లకు అనువైన సమయంలో అపాయింట్‌మెంట్లను కూడా బుక్ చేస్తాయి.

### అద్భుతమైన వృద్ధి...

ఈ అసాధారణ పరిష్కారం మార్కెట్లో సంచలనం సృష్టించింది. కేవలం రెండేళ్ల వ్యవధిలోనే ఈ సంస్థ 125 మిలియన్ డాలర్ల (సుమారు రూ.1,000 కోట్లకు పైగా) నిధులను సేకరించింది. దీంతో సంస్థ మార్కెట్ విలువ 1 బిలియన్ డాలర్ల (రూ.8,300 కోట్లు) మార్కును చేరుకుంది.

"టెక్నాలజీ మారుతున్నా, రాబోయే ఐదేళ్లలో ప్లంబర్లు లేదా టెక్నీషియన్ల వంటి నైపుణ్యం కలిగిన వారి స్థానాన్ని ఏఐ భర్తీ చేయలేదు. వారి వ్యాపార సామర్థ్యాన్ని పెంచడానికి మాత్రమే ఏఐ ఉపయోగపడుతుంది" అని అపూర్వ శ్రీవాస్తవ అభిప్రాయపడ్డారు. తన చిన్ననాటి సమస్యను పరిష్కరించడమే కాకుండా వేలాది మంది చిన్న వ్యాపారులకు ఈ సాంకేతికతను చేరువ చేయడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అపూర్వ సాధించిన ఈ విజయం ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయ యువతకు, ముఖ్యంగా స్టార్టప్ రంగంలో ఉన్నవారికి ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తోంది.

**'అవోకా' స్టార్టప్‌తో సంచలనం**

**మిస్డ్ కాల్స్‌తో రూ.8,300 కోట్ల సామ్రాజ్యం**

**భారతీయ సంతతి ఎంఐటీ ఇంజినీర్ శ్రీవాస్తవ సక్సెస్ స్టోరీ**



## కోర్టునే మోసం చేస్తారా..

- రూ.3 లక్షల జరిమానా కట్టండి
- స్టాండప్ కమెడియన్ సమయ్ రైనాపై సుప్రీంకోర్టు ఆగ్రహం




దివ్యాంగుల మనసు నొప్పించేలా జోకులు వేసిన వ్యవహారానికి సంబంధించిన కేసులో స్టాండప్ కమెడియన్ సమయ్ రైనా తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అబద్ధాలు చెప్పి ఆయన న్యాయవ్యవస్థను అవహేళన చేశారని మండిపడింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినందుకు గానూ రూ. 3లక్షల జరిమానా విధించింది. సమయ్ రైనా, యూట్యూబర్ రణ్వీర్ అలహాబాదియాతోపాటు మరికొందరు కమెడియన్లు తమ అభ్యంతరకర వ్యాఖ్యలతో దివ్యాంగుల మనసు బాధించేలా జోకులు వేశారని ఎస్ఎంఏ క్యూర్ ఫౌండేషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై గతంలో విచారణ జరిపిన న్యాయస్థానం.. దివ్యాంగులకు కావాల్సింది గౌరవం, మర్యాదలని.. వారి విజయాలను కమెడియన్లు తమ వేదికల్లో చాటిచెప్పాలని సూచించింది. ఈషోలకు దివ్యాంగులను కూడా ఆహ్వానించి, వాటితో వచ్చే నిధులను బాధితుల చికిత్సకు అందజేయాలని ఆదేశించింది.

ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం మరోసారి విచారణ చేపట్టింది. అయితే, కోర్టు ఆదేశాల ప్రకారం..సమయ్ రైనా తన షోలకు దివ్యాంగులను ఆహ్వానించలేదని ఎస్ఎంఏ క్యూర్ ఫౌండేషన్ ధర్మాసనానికి తెలిపింది. దీంతో న్యాయస్థానం కమెడియన్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "సమయ్ రైనా కోర్టు ఆదేశాలను ఉల్లంఘించడమే గాక..న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశాడు. దేశం వెలుపల ఉంటే తాము చట్టపరిధిలోకి రామని వారు భావిస్తున్నట్లున్నారు. ఇది పూర్తిగా అహంకారమే. ఇందుకు వారికి శిక్ష పడాల్సిందే" అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆగ్రహించింది. సమయ్ రైనాకు రూ. 10లక్షల జరిమానా విధించింది. అయితే, ఆ తర్వాత కమెడియన్ తరపున అభ్యర్థించడంతో జరిమానాను రూ. 3లక్షలకు తగ్గించింది. మరోసారి తప్పు చేస్తే.. ఈ మొత్తాన్ని రూ. 30లక్షలకు పెంచుతామని హెచ్చరించింది. జరిమానాను రెండు వారాల్లోగా సుప్రీంకోర్టుకు డిపాజిట్ చేయాలని ధర్మాసనం ఆదేశించింది.

## 17వ రోజుకు వాంగ్‌చుక్ దీక్ష



పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష మంగళవారానికి 17వ రోజుకు చేరింది. నీట్, సీబీఎస్ఈ పేపర్ల లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ నిరసన 25వ రోజుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితి విషమిస్తోందని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన కండరాల క్షీణతతో పాటు తీవ్రమైన నొప్పితో బాధపడుతున్నారని, బరువు 8.5 కేజీలు తగ్గి, రక్తపోటు (బీపీ) 109/70కి పడిపోయిందని సామాజిక మాధ్యమం 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. దీక్ష విరమించాలని తాను సోనమ్ వాంగ్‌చుక్‌ను కోరగా.. ప్రభుత్వం చర్చలు ఎందుకు జరపడం లేదో ప్రశ్నించండి అని బదులిచ్చినట్లు తెలిపారు.

## వీధుల్లో సింహాల సంచారం

గుజరాత్‌లోని అమ్రేలి ప్రాంతంలో సింహాల సంచారం కలకలం రేపుతోంది. సోమవారం రాత్రి మూడు సింహాలు ఓ గ్రామంలోని వీధుల్లో తిరుగుతున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఓ పశువును అవి వెంబడించగా అది తప్పించుకొని పారిపోయింది. సింహాలను చూసి వీధి కుక్కలు భయపడి పరుగు తీశాయి. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# నౌకలపై ఇరాన్ దాడుల్లో భారతీయుడు మృతి

- ఢిల్లీలోని ఆ దేశ దౌత్యవేత్తకు కేంద్రం సమన్లు
- హర్మూజ్‌లో నిలిచిన ఏడు భారత నౌకలు



పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరాన్, అమెరికా దేశాల మధ్య జూన్ నెలలో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరాన్ తూట్లు పొడిచింది. తమ అనుమతి లేకుండా హర్మూజ్ జలసంధిలో ప్రయాణిస్తున్న నౌకలపై దాడులు చేస్తోంది. తాజాగా, హర్మూజ్ జలసంధిలోని ఒమన్ ప్రాంతీయ జలాల్లో ప్రయాణిస్తున్న రెండు యూఏఈ ఆయిల్ ట్యాంకర్లపై ఇరాన్ దాడులు చేసింది. 'మొంబాసా', 'అల్ బహియా' ట్యాంకర్లపై రెండు క్రూయిజ్ మిసైల్‌లను ప్రయోగించింది. ఈ మిసైల్ దాడుల కారణంగా ట్యాంకర్‌లో పనిచేస్తున్న ఓ భారతీయుడు ప్రాణాలు కోల్పోయాడు. మరో ఎనిమిది మంది సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడ్డ ఎనిమిది మందిలో ఆరుగురు భారతీయులు, ఇద్దరు ఉక్రెయిన్ పౌరులు ఉన్నారు. తమ నౌకలపై ఇరాన్ దాడి చేయటంపై యూఏఈ స్పందించింది. ఈ మేరకు మంగళవారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో.. ఇరాన్ దాడిని యూఏఈ రక్షణ శాఖ తీవ్రంగా ఖండించింది. ఈ దాడిని అంతర్జాతీయ చట్టాల తీవ్ర ఉల్లంఘనగా.. ప్రాంతీయ భద్రతకు ముప్పుగా పేర్కొంది. తమ పౌరులను, జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకునే పూర్తి హక్కు తమకు ఉందని స్పష్టం చేసింది.

హర్మూజ్ జలసంధిలో యూఏఈ జెండాతో వెళ్తున్న రెండు చమురు ట్యాంకర్లపై ఇరాన్ క్షిపణి దాడుల్లో భారత సిబ్బంది ఒకరు ప్రాణాలు కోల్పోగా.. మరో ఆరుగురు గాయపడ్డారు. ఈ దాడుల్ని తీవ్రంగా ఖండించిన భారత్.. ఢిల్లీలోని ఇరాన్ ఉప దౌత్యవేత్త మహమ్మద్ జావాద్ హొస్సేనీకి సమన్లు జారీ చేసింది. పశ్చిమాసియా సముద్ర జలాల్లో వాణిజ్య నౌకాయానానికి పెరుగుతున్న ముప్పుపై భారత విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. శనివారం రాత్రి హర్మూజ్‌లో ఓ నౌకపై ఇరాన్ చేసిన దాడిలో ఓ భారతీయుడు గల్లంతవ్వడం.. తాజాగా మరో దాడిలో భారత సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొంది. జలసంధిలో ఉద్రిక్తతలను తక్షణమే తగ్గించాలని.. యుద్ధం ముగింపు కోసం అమెరికాతో చర్చలు కొనసాగించాలని టెహ్రాన్‌కు సూచించింది. పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం నెలకొనాలని కోరుకుంటున్నట్లు తెలిపింది. అంతర్జాతీయ చట్టానికి అనుగుణంగా హర్మూజ్‌లో స్వేచ్ఛాయుత నౌకాయానాన్ని వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని కోరింది.

**నిలిచిన నౌకలు**

అమెరికా-ఇరాన్ మధ్య మళ్లీ ఘర్షణలు మొదలవడంతో హర్మూజ్ జలసంధి వద్ద ఆందోళనకర వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో భారత్ జెండాతో ఉన్న ఏడు నౌకలు జలసంధి వద్ద నిలిచిపోయినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ప్రస్తుతం జలసంధి వద్ద ప్రతికూల పరిస్థితులు నెలకొనడంతో జలసంధిని దాటే పరిస్థితి లేదని తెలిపింది. అయితే, ఆయా నౌకల్లో ఏ సరకు ఉందో, ఎక్కడికీ చేరుతాయోనన్న వివరాలు మాత్రం వెల్లడించలేదు. పర్షియన్ గల్ఫ్‌లో భారత్ జెండాలు ఉన్న ఏడు నౌకలు చిక్కుకున్నాయి. అందులో 148 మంది నావికులు ఉన్నారు. ప్రస్తుతం వారు సురక్షితంగానే ఉన్నారు. అక్కడ నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల దృష్ట్యా వారు ఇప్పుడే బయటకు రాలేరని కేంద్రం ఓ ప్రకటనలో పేర్కొంది.

# 'భోజ్‌శాల'పై అవసరమైతే రోజువారీ విచారణ: సుప్రీంకోర్టు



మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో ఉన్న చారిత్రక భోజ్‌శాల-కమాల్ మౌలా మసీదు సముదాయం వివాదంపై సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారం అత్యంత సున్నితమైనదని పేర్కొంది. సమస్యకు వేగవంతమైన పరిష్కారం కోసం అవసరమైతే రోజువారీ విచారణ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపింది. అలాగే హిందూ, ముస్లిం వర్గాలు సంయమనం పాటించాలని, ఈ అంశంపై ఎలాంటి ఉద్రిక్తతలకూ తావివ్వొద్దని సూచించింది.

భోజ్‌శాల సముదాయాన్ని సరస్వతి దేవి ఆలయంగా పేర్కొంటూ మధ్యప్రదేశ్ హైకోర్టు గత మే నెలలో ఇచ్చిన తీర్పుపై ముస్లిం పక్షం దాఖలు చేసిన అప్పీళ్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా ఈ కేసు అత్యంత సున్నితమైనదని, కోర్టు చేసే ప్రతి వ్యాఖ్యను జాగ్రత్తగా పరిశీలించాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రార్థనల వ్యవస్థను కొనసాగించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

ఈ కేసును 10 నుంచి 15 రోజుల్లో తగిన ధర్మాసనం ముందు ఉంచుతామని, తుది విచారణ ప్రారంభమైన తర్వాత అవసరమైతే ప్రతిరోజూ విచారణ నిర్వహించి వీలైనంత త్వరగా వివాదానికి పరిష్కారం చూపేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించింది.

ధార్‌లోని భోజ్‌శాల సముదాయం చాలా కాలంగా వివాదాస్పదంగా ఉంది. హిందూ వర్గాలు దీనిని వాగ్దేవి సరస్వతి ఆలయంగా పేర్కొంటుండగా, ముస్లిం వర్గాలు దీనిని కమాల్ మౌలా మసీదుగా చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ సముదాయం పురావస్తు శాఖ పర్యవేక్షణలో ఉంది. ఈ ప్రాంగణంలో నిర్దిష్ట రోజుల్లో హిందువులు పూజలు చేస్తుండగా, శుక్రవారం నాడు ముస్లింలు నమాజ్ నిర్వహిస్తున్నారు.

### 'అయోధ్య' సీఈఓ పోస్టుకు

# వివాదాస్పద మాజీ ఐపీఎస్ దరఖాస్తు

శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు సీఈఓ పోస్టుకు వివాదాస్పద మాజీ ఐపీఎస్ అధికారి అమితాబ్ ఠాకూర్ దరఖాస్తు చేసుకున్నారు. ఆ పదవి కోసం అమితాబ్ ఠాకూర్ పోటీకి దిగడం యూపీలో చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే.. 1992 బ్యాచ్ యూపీ కేడర్ ఐపీఎస్ అధికారి ఠాకూర్‌పై పలు శాఖాపరమైన ఫిర్యాదుల నేపథ్యంలో కేంద్ర హోం మంత్రిత్వశాఖ 2021 మార్చి 23న అతడితో నిర్బంధ పదవీ విరమణ చేయించింది. ఆయన పదవీ కాలం 2028 వరకు ఉన్నప్పటికీ.. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఐపీఎస్ స్థానం నుంచి తప్పిస్తున్నట్లు అప్పట్లో ప్రకటించింది. ఆ పదవిలో కొనసాగించడానికి ఆయన అనర్హుడని తెలిపింది. పదవీ విరమణ తర్వాత ఠాకూర్ 'అధికార్ సేన' అనే రాజకీయ పార్టీని ఏర్పాటు చేశారు. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు. కానీ చివరికి ఎన్నికల బరిలోకి దిగలేదు.

విరాళాల దుర్వినియోగం ఆరోపణల నేపథ్యంలో అయోధ్య రామాలయంలో పరిపాలన, ఆర్థిక కార్యకలాపాల నిర్వహణను బలోపేతం చేసే వ్యక్తులను అయోధ్య ఆలయ సీఈఓగా నియమించడానికి శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు సిద్ధమవుతోంది. కాంట్రాక్టు పద్ధతిలో మూడేళ్ల పదవీకాలానికి సీఈవోను నియమిస్తామని, పనితీరు ఆధారంగా తర్వాత పొడిగింపు ఉంటుందని పేర్కొంది. ట్రస్ట్ నిర్ణయాలను అమలు చేయడం, ఆర్థిక వ్యవహారాలు, కార్యకలాపాలు సజావుగా సాగేలా చూడటం వంటి బాధ్యతలను కొత్త సీఈఓ నిర్వర్తించాల్సి ఉంటుంది.



# ఇరాన్‌పై యుద్ధం మరో 60 రోజులు?

## - అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎత్తుగడ

పశ్చిమాసియాలో ఇరాన్ లక్ష్యంగా అమెరికా మరో 60 రోజులు దాడులు చేయనున్నట్లు తెలుస్తోంది. ఆదేశంపై అమెరికా బలగాలు మళ్లీ యుద్ధా న్ని ప్రారంభించాయని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా పార్లమెంట్ (కాంగ్రెస్)కు తెలియజేశారు. ఈమేరకు వార్ పవర్స్(యుద్ధ అధికారాలు) నోటీసు ఇచ్చారు.జులై 7న యుద్ధం ప్రారంభ తేదీగా అందు లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అంతర్జా తీయ మీడియా కథనాలు వెల్లడించాయి. "అమెరికా ప్రజలను, జాతీయ భద్రత,విదేశాంగ విధాన ప్రయోజనాలను పరిరక్షించడం నా బాధ్యత. దానికి అనుగుణంగానే సైనికచర్యకు ఆదేశించాను"అని ట్రంప్ ఆ నోటీసులో పేర్కొన్నారు.



### ఏమిటి 60 రోజుల గడువు

అమెరికా నిబంధనల ప్రకారం.. యుద్ధాన్ని ప్రక టించే అధికారం కేవలం దేశ పార్లమెంట్(కాంగ్రెస్) కు మాత్రమే ఉంది. అధ్యక్షుడికి లేదు. అందుకే... అమెరికాఅధ్యక్షులు ఏదేశంపైపోరుకు వెళ్లినా తాము సైనిక చర్యచేపట్టాం అనిమాత్రమే చెప్తుంటారు. అమెరికన్ కాంగ్రెస్ ఆమోదం పొందకుండా సైన్యా న్ని అలా వాడటానికి వారికున్న గరిష్ఠ గడువు 60 రోజులే. మామూలుగా శత్రు భూభాగంలోకి తమ సైనిక దళాలను పంపిన 48 గంటల్లోగా కాంగ్రెస్‌కు ఆ విషయాన్ని అధ్యక్షుడు తెలపాలి. 60 రోజుల్లోగా కాంగ్రెస్ ఆమోదం తెలపాల్సి ఉంటుంది. లేదంటే ఆలోగా సైనిక చర్య ఆగిపోవాలి. యుద్ధాన్ని విరమించి సైనికులను సురక్షితంగా తెచ్చేందుకని చెప్పి మరో 30 రోజుల గడువు తీసుకోవచ్చు.

ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించాయి. అప్పుడు 60రోజుల డెడ్ లైన్ మే ఒకటితో ముగిసింది. పలుదేశాల మధ్య వర్తిత్వంతో అమెరికా, ఇరాన్ అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. దాంతో తొలిదఫాలో ప్రారంభించిన సైనిక చర్య అక్కడితో ఆగిపోయిందని ట్రంప్ ప్రభుత్వం చెప్పింది. తాజా ఘర్షణలతో కొత్తగా మళ్లీ సైనిక చర్యను ప్రారంభించేందుకు అవకాశం ఉందని సమర్థించుకుంటోంది. కానీ రాజ్యాంగ నిపుణులు ఈ వాదనను ఖండిస్తున్నారు. అనధికారిక యుద్ధాన్ని శాశ్వతంగా కొనసాగించేందుకు ఈ తాత్కాలిక దౌత్య విరామాలను ఒక ఎత్తుగడగా ఉపయోగించుకుంటున్నారని విమర్శిస్తున్నారు.

## 16 రాత్రి జాతినుద్దేశించి ట్రంప్ ప్రసంగం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం రాత్రి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రత్యేక ప్రసంగం చేయనున్నట్లు ప్రకటించారు. ఇటీవల ఇరాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఈ ప్రకటన రావడంతో ట్రంప్ ఏఅంశాలపై మాట్లాడతారన్న ఆసక్తి నెలకొంది. అయితే తన ప్రసంగంలో ఏ విషయాలను ప్రస్తావించనున్నారో ఆయన ఇప్పటివరకు వెల్లడించలేదు. ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్' ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. 'గురువారం రాత్రి 9 గంటలకు (అమెరికా కాలమానం ప్రకారం) దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తాను. ఈ విషయాన్ని గమనించండి' అని ఆయన పేర్కొన్నారు. అమెరికా కాలమానం ప్రకారం రాత్రి 9 గంటలకు జరిగే ఈ ప్రసంగం, భారత కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం ప్రసారం కానుంది. ఇరాన్‌పై అమెరికా నావికా దిగ్బంధనాన్ని తిరిగి విధిస్తామని, హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకలపై వాషింగ్టన్ 20శాతం రుసుము విధిస్తుందని ట్రంప్ ప్రకటించిన కొన్ని గంటల తర్వాత ఈ ప్రకటన వెలువడింది.ఇరాన్ అంశంపైఅమెరికా వైఖరి, అలాగే దేశీయ రాజకీయాలు, ఎన్నికల భద్రత వంటి పలు అంశాలను ట్రంప్ ప్రస్తావించే అవకాశం ఉందని అమెరికా మీడియా కథనాలు సూచిస్తున్నాయి. అయితే వైట్ హౌస్ అధికారికంగా ప్రసంగ అంశాలను వెల్లడించలేదు.

## చైనాలో టైఫూన్ 'బావి' బీభత్సం



చైనాలో టైఫూన్ బావి బీభత్సం సృష్టిస్తోంది. ఈ తుఫాను ప్రభావంతో లియావోనింగ్ ప్రావిన్స్‌లో భారీ వర్షాలు, వరదలు ముంచెత్తాయి. దీంతో 2,60,000 మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలను తరలించినట్లు అధికారులు వెల్లడించారు.మంగళవారం కూడా పలు ప్రాంతాల్లో భారీనుంచి అతిభారీ వర్షాలు కురిశాయి.లియావోనింగ్ రాజధాని షెన్యాంగ్‌లో వరదనీటిలో కార్లు బొమ్మల్లా కొట్టుకుపోయిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తుఫాన్ తీవ్రత దృష్ట్యా అన్ని పాఠశాలలు, శిక్షణ సంస్థలకు సెలవులు ప్రకటించారు. షెన్యాంగ్, జిలిన్ సహా పలు ఈశాన్య నగరాల్లో రవాణాసేవలు కూడా నిలిచిపోయాయి.

13 రోజుల క్రితం పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఈ టైఫూన్.. ఫ్రాన్స్ దేశమంత విస్తీర్ణాన్ని కలిగి ఉంది. శనివారం రాత్రి తూర్పు చైనాలో తీరం దాటినప్పటికీ దాని ప్రభావం ఇంకా కొనసాగుతోందని వాతావరణ నిపుణులు తెలిపారు. దీని ప్రభావం జపాన్, తైవాన్, ఫిలిప్పీన్స్, ఉత్తర కొరియాలోనూ కనిపిస్తోంది.

## ఆందోళనకారులపై సైన్యం కాల్పులు

# పీవోకేలో ఆరుగురు మృతి



పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్(పీవోకే)లో మరోసారి తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. రావాలాకోట్‌లో మంగళవారం సాధారణ ప్రజలపై అక్కడి భద్రతా బలగాలు కాల్పులు జరిపాయి. ఈ ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు.పదుల సంఖ్యలో ఆందోళనకారులు గాయలపాలయ్యారు.దీంతో అక్కడ మరోసారి తీవ్రఉద్రిక్త పరిస్తితులు నెలకొన్నాయి. గత కొంత కాలంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పీవోకేలో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.

ఆ ఘర్షణల నేపథ్యంలో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పీవోకే ప్రజలు పేర్కొంటున్నారు. తమ ప్రాణాలను కాపాడాలని.. మానవతా సాయాన్ని అందించడంలో జోక్యం చేసుకోవాలని భారత్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు. తమకు మానవతా సాయం అందేలా పూంచ్, దోడా సెక్టార్ల వద్ద నియంత్రణ రేఖను తెరవాలని కోరారు.

### పాకిస్థాన్ పై భారత్ విమర్శలు

పీవోకేలో కొనసాగుతున్న పాక్ దమనకాండను భారత్ తీవ్రంగా విమర్శించింది. ఎన్నో ఏళ్లుగా ఆ ప్రాంతంలో జరుగుతున్న వ్యవస్థాగత దోపిడీ, బలవంతపు ఆక్రమణలు, పరిపాలనాపరమైన అణచివేత వల్లే ఈ ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయని విదేశాంగ మంత్రిత్వ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జయస్వాల్ పేర్కొన్నారు. ఆహారం, మందులతో సహా నిత్యావసర వస్తువుల సరఫరా నిలిపివేత, ఇంటర్నెట్ బ్లాక్ అవుట్, ప్రజలను తీవ్రంగా హింసించడం పాక్ క్రూరత్వానికి నిదర్శనమని విమర్శించారు.

కాగా ఇటీవలే అమెరికాలో ఉన్న పీవోకే ప్రజలు వాషింగ్టలో ఉన్న అధ్యక్షభవనం వైట్ హౌస్ వెలుపల నిరసన కార్యక్రమం చేపట్టారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్లో పెద్దఎత్తున హింసచేలరేగుతోందని, పాకిస్థాన్ ఆ ప్రాంతంలో మానవహక్కులని కాల రాస్తుందని ఆరోపించారు. అంతర్జాతీయ సమాజం పీవోకేలో జరుగుతున్న మానవతా సంక్షోభంపై దృష్టి పెట్టాలని వారు డిమాండ్ చేశారు. పీవోకే లోని పౌర నివాస ప్రాంతాల నుండి పాకిస్తాన్ సైన్యాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, నిరాయుధులైన పౌరులపై ప్రాణాంతక బలగాలను ప్రయోగించడాన్ని అంతర్జాతీయ సమాజం అడ్డుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇంతలోనే మరోసారి ప్రాంతంలోకాల్పులు జరగడం తీవ్ర కలకలం రేపుతోంది.

# ఒక్కో నౌకకు రూ.287 కోట్ల ట్రంప్ టాక్స్!


ఇరాన్‌పై అనాలోచితంగా యుద్ధానికి దిగిన అమెరికా.. ఇప్పుడు ఆ భారాన్ని ప్రపంచం నెత్తిన రుద్దాలనుకుంటోంది. హర్మూజ్ జలసంధిలో రవాణా నౌకలకు రక్షణ కల్పించేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 20% టోల్ ప్రతిపాదన అమలైతే చమురు ధరలు భారీగా పెరిగిపోవడం ఖాయం. ఈ ప్రతిపాదన లెక్కన చూస్తే పూర్తిస్థాయిలో లోడ్ చేసిన ప్రతి చమురు సూపర్ ట్యాంకర్ నుంచి అమెరికా 30 మిలియన్ డాలర్లు (రూ.287 కోట్లు) వసూలు చేసే అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని బ్లూమ్‌బర్గ్ పత్రిక తాజా కథనంలో పేర్కొంది.

ప్రస్తుతం బ్యారెల్‌కు సుమారు 80 డాలర్లుగా చమురు ధరను లెక్కేసుకొన్నా.. వెరీ లార్జ్ క్రూడ్ క్యారియర్ (వీఎల్‌సీసీ)లో 20 లక్షల బ్యారెళ్ల చమురు పడుతుంది. అప్పుడు దీని మొత్తం విలువ 160 మిలియన్ డాలర్లుగా ఉంటుంది. దీనిలో 20% అమెరికా టోల్‌గా లెక్కేసుకొంటే.. ఒక్కో నౌకపై 30-32 మిలియన్ డాలర్లు ట్రంప్ ట్యాక్స్ పడుతుంది.



మరోవైపు ట్రంప్ ప్రతిపాదించిన 20% టోల్ను వసూలుచేయడంపై మాత్రం అమెరికా తన మిత్ర దేశాలతో చర్చించిందా.. లేదా అనే అంశంపై ఇంకా స్పష్టత లేదు. దీనిపై శ్వేతసౌధం నుంచి కూడా ఎటువంటి వివరణ రాలేదు. ఇప్పటివరకు ఇరాన్ ఇక్కడ ఒక్కో నౌకపై 2 మిలియన్ (సుమారు రూ. 19 కోట్లు) డాలర్లు మాత్రమే వసూలు చేస్తోంది. ఇది కూడా తాత్కాలిక ప్రాతిపదకనే కావడం గమనార్హం.

## అగ్నికి ఆజ్యం: సౌదీ, హూతీల మధ్య ఘర్షణలు



అమెరికా- ఇరాన్ ఉద్రిక్తతలు సరిపోవన్నట్లు.. ఇప్పుడు సౌదీ అరేబియా-హూతీల మధ్య మరోసారి ఘర్షణలు చెలరేగాయి. సౌదీలోని అభా అంతర్జాతీయ విమానాశ్రయంపై హూతీ తిరుగుబాటుదారులు క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడ్డారు. ఇరాన్ నుంచి హూతీ ప్రతినిధుల బృందాన్ని తీసుకువస్తున్న విమానాన్ని అడ్డుకునేందుకు సోమవారం సౌదీ మద్దతున్న యెమెన్ ప్రభుత్వం సనా అంతర్జాతీయ విమానాశ్రయంలోని రన్వేపై బాంబు దాడి చేయడంతో ఈఘర్షణలు ప్రారంభమయ్యాయి. దాదాపు నాలుగేళ్లుగా సౌదీ అరేబియా, ఇరాన్ మద్దతు ఉన్న హూతీ మధ్య ఉన్న ప్రశాంతతకు ఈ దాడులతో బ్రేకులు పడినట్లయింది. 2022నుంచి రెండువర్గాలు అనధికారిక కాల్పుల విరమణను పాటిస్తున్నాయి.సౌదీ అరేబియా,యెమెన్‌లో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రభుత్వం (దక్షిణ, తూర్పు యెమెన్) మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అదే సమయంలో ఉత్తర యెమన్‌ను హూతీ రెబెల్స్ నియంత్రిస్తున్నారు.ఈ గ్రూప్‌నకు ఇరాన్ మద్దతు ఉంది.సనా విమానాశ్రయంపై దాడి వెనక సౌదీ అరేబియా ఉందని ఆరోపించిన హూతీలు.. వాటికి బదులు తీర్చుకుంటామని ప్రకటించారు.అన్నట్టే దాడులు చేశారు. తాము ఆ క్షిపణులను అడ్డుకున్నామని సౌదీ వెల్లడించింది. అయితే వాటిలో కొన్ని అభా ఎయిర్పోర్ట్‌పై పడటంతో మంటలు చెలరేగిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# అక్షర్ ఆల్‌రౌండ్ షో..!

## తొలి వన్‌డేలో టీమిండియా ఘన విజయం

**- 6 వికెట్లతో ఇంగ్లాండ్‌పై గెలుపు - రాణించిన శుభ్‌మన్, వాషింగ్టన్**

ఫార్మాట్ మారింది.. టీమిండియా విజయాల బాట పట్టింది. ఇంగ్లాండ్‌తో మూడు వన్డేల సిరీస్లో భాగంగా మంగళవారం ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన తొలి మ్యాచ్లో ఇండియా 6 వికెట్లతో ఘన విజయం సాధించింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన పరుగుల లక్ష్యాన్ని ఇంకా 4.4 ఓవర్లు మిగిలుండగానే నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. అక్షర్ పటేల్ ఆల్‌రౌండ్ షోతో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. బౌలింగ్‌లో 4 వికెట్లు తీసిన అక్షర్ కీలకమైన సమయంలో బ్యాటింగ్ (57 నాటౌట్: 52 బంతుల్లో, 5 ఫోర్లు, 1 సిక్స్)లోనూ అదరగొట్టాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (80: రిటైర్డ్ హర్ట్, 75 బంతుల్లో, 11 ఫోర్లు, 1 సిక్స్), వాషింగ్టన్ సుందర్ (52 నాటౌట్: 63 బంతుల్లో, 4 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (35) దురదృష్టవశాత్తూ రనౌట్ అయ్యాడు. స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ (11), విరాట్ కోహ్లి (5), కేఎల్ రాహుల్ (1) నిరాశ పరిచారు. ఇంగ్లాండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, జోష్ టంగ్, సావమ్ కరన్ తో వికెట్ తీశారు.

అంతకు ముందు టాస్ గెలిచిన ఇంగ్లాండ్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుని 47.5 ఓవర్లలో 258 పరుగులకు ఆలౌటైంది. జో రూట్ (76 నాటౌట్), లియామ్ డాసున్ (68) అర్ధశతకాలు చేశారు. బెన్ డకెట్ (43) ఫర్వాలేదనిపించగా.. జాకబ్ బెతెల్ (14), విల్ జాక్స్ (20), ఆర్చర్ (12) రెండంకెల స్కోరు చేశారు. హ్యారీ బ్రూక్ (1), జోస్ బట్లర్ (5), సామ్ కరన్ (0) విఫలమయ్యారు. భారత బౌలర్లలో అక్షర్ పటేల్ 4, గుర్నూర్ బ్రార్ 2, ప్రసిద్ధ కృష్ణ 2.. బుమ్రా, దూబె చెరో వికెట్ తీశారు.

### కుప్పకూలిన మిడిల్ ఆర్డర్

ఇంగ్లాండ్ ఆరంభం బాగున్నప్పటికీ ఆ తర్వాత మిడిలార్డర్ కుప్పకూలింది. మళ్లీ లోయర్ ఆర్డర్లో కేవలం ఇద్దరు బ్యాటర్లు ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. ఓపెనర్లు జాకబ్ బెతెల్, బెన్ డకెట్ తొలి వికెట్‌కు 61 పరుగులు జోడించారు. డకెట్ దూకుడుగా ఆడాడు. బెతెల్ మరీ నెమ్మదిగా ఆడాడు. స్వల్ప వ్యవధిలో వీరిద్దరూ పెవిలియన్‌కు చేరారు. భారత బౌలర్ల దెబ్బకు 22 ఓవర్లలోనే ఇంగ్లాండ్ ఆరు వికెట్లను చేజార్చుకుంది. అయితే, లియామ్ డాసున్ - జో రూట్ ఏడో వికెట్‌కు 121 పరుగులు జోడించి ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌ను ఆదుకున్నారు. ఆఖర్లో మళ్లీ పుంజుకున్న భారత బౌలర్లు స్వల్ప వ్యవధిలో వికెట్లు తీసి ఇంగ్లాండ్ ను ఆలౌట్ చేశారు. 41 నుంచి 50 ఓవర్ల మధ్యలో నాలుగు వికెట్లు తీసిన రెండో భారత స్పిన్నర్ అక్షర్ పటేల్. అంతకుముందు శ్రీలంకపై 2013లో రవీంద్ర జడేజా ఈ ఫీట్ చేశాడు.

### 150 వికెట్ల బుమ్రా

భారత స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా మరో ఘనత సాధించాడు. ఇంగ్లాండ్ తొలి వన్డేలో కెప్టెన్ హ్యారీ బ్రూక్‌ను ఔట్‌చేసి వన్డేల్లో 150 వికెట్లు తీసిన బౌలర్గా నిలిచాడు. అదే సమయంలో ఇంగ్లాండ్ గడ్డపై వన్డేల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్ గానూ రికార్డు నమోదు చేశాడు. బుమ్రా 150 వికెట్లు తీయడానికి 4,605 బంతులు తీసుకున్నాడు. ఈ జాబితాలో షమీ (4,070), కుల్దీప్ యాదవ్ (4,513) ముందువరుసలో ఉన్నారు. ఇంగ్లాండ్ గడ్డపై బుమ్రా ఇప్పటి వరకు 31 వికెట్లు తీశాడు. దీంతో రవీంద్ర జడేజా (30), భువనేశ్వర్ కుమార్ (28), మదన్ లాల్ (27)ను బుమ్రా వెనక్కి నెట్టాడు.

మూడు ఫార్మాట్లలోనూ 100 అంతకంటే ఎక్కువ వికెట్లు తీసిన భారత బౌలర్‌గా ఇప్పటికే బుమ్రా గుర్తింపు పొందాడు. వన్డేల్లో 150, టెస్టుల్లో 234 వికెట్లు, టీ20ల్లో 121 వికెట్లను బుమ్రా పడగొట్టాడు.

### జపాన్ ఓపెన్‌లో

# సింధు శుభారంభం

భారత స్టార్ షట్లర్, రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు జపాన్ ఓపెన్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నీలో శుభారంభం చేసింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో మలేషియాకు చెందిన వాంగ్ లింగ్ చింగ్‌పై వరుస గేమ్‌ల్లో విజయం సాధించి రెండో రౌండ్‌కు అర్హత సాధించింది. ప్రపంచ 10వ ర్యాంకర్, మాజీ ప్రపంచ ఛాంపియన్ సింధు.. ప్రపంచ 37వ ర్యాంకర్ వాంగ్‌ను 21-14, 21-11 తేడాతో అలవోకగా ఓడించింది. ఆరంభం నుంచే మ్యాచ్‌పై పూర్తి ఆధిపత్యం చెలాయించిన సింధు.. ప్రత్యర్థికి ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా కేవలం రెండు గేమ్‌ల్లోనే పోరును ముగించింది.

మొదటి గేమ్‌లో 7-4 ఆధిక్యం సాధించిన సింధు.. నెట్ డ్రాప్‌లు, హాఫ్ స్మాష్‌లు, కచ్చితమైన షాట్లతో ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచింది. వాంగ్ చేసిన వరుస తప్పిదాలను సద్వినియోగం చేసుకుంటూ తొలి గేమ్‌ను 21-14తో కైవసం చేసుకుంది. రెండో గేమ్‌లో మరింత దూకుడుగా ఆడిన సింధు.. 8-2, ఆపై 11-3తో భారీ ఆధిక్యం సాధించింది. ఆ తర్వాత కూడా అదే జోరు కొనసాగిస్తూ 16-5తో ముందంజలో నిలిచింది. చివరికి వాంగ్ మరోసారి తప్పిదం చేయడంతో 21-11తో గేమ్‌ను ముగించి రెండో రౌండ్‌లోకి అడుగుపెట్టింది.

### మిక్స్‌డ్ డబుల్స్‌లో కూడా..

మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత జోడీ ధ్రువ్ కపిలా-తనిషా క్రాస్టో కూడా విజయం సాధించి రెండో రౌండ్‌కు అర్హత సాధించింది. స్కాట్లాండ్‌కు చెందిన అలెగ్జాండర్ డన్-జూలీ మాక్‌ఫర్సన్ జోడీని 21-16, 21-14తో ఓడించింది. అయితే మరో భారత జోడీ రోహన్ కపూర్-రుత్విక శివాని గద్దె మాత్రం ఓటమిని చూసింది. తొలి రౌండ్‌లోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది. టాప్ సీడ్ చైనా జోడీ ఫెంగ్ యాన్ జే-హువాంగ్ డాంగ్ పింగ్ చేతిలో 11-21, 10-21 తేడాతో ఓడిపోయింది.



### గంభీర్, కోహ్లి.. మాటల్లేవ్!

భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి మధ్య కోల్డ్‌వార్ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇంగ్లాండ్‌తో తొలి వన్డే మ్యాచ్‌కు ముందు ప్రాక్టీస్ సెషన్‌లో వీరిద్దరూ అసలు మాట్లాడుకోకపోవడం చర్చనీయాంశం అయింది. నెట్స్‌లో గంభీర్ ఇతర ప్లేయర్లతో మాట్లాడినప్పటికీ.. కోహ్లితో మాత్రం ఒక్కసారి కూడా మాట్లాడలేదని వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించిన ప్రాక్టీస్ సెషన్ వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

గంభీర్ ఎక్కువ సమయం కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు రోహిత్ శర్మ, బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్, ఇతర సహాయక సిబ్బందితోనే చర్చలు జరిపారు. అయితే మొత్తం ప్రాక్టీస్ సెషన్‌లో కోహ్లితో గంభీర్ ప్రత్యక్షంగా మాట్లాడిన దాఖలాలు కనిపించలేదని వార్తలు వస్తున్నాయి. అదే సమయంలో విరాట్ కోహ్లి తన బ్యాటింగ్ ప్రాక్టీస్‌ను సితాన్షు కోటక్ పర్యవేక్షణలో పూర్తి చేశారు. ప్రాక్టీస్ తర్వాత కోటక్ తో కోహ్లి సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది.



గతంలో ఐపీఎల్ సందర్భంగా గంభీర్, కోహ్లి మధ్య వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. గంభీర్ టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రొఫెషనల్ ప్లేయర్లలా ఇద్దరూ కలిసే పని చేశారు. మళ్లీ ఇప్పుడు ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌కు ముందు వీరిద్దరూ మాట్లాడుకోవడం లేదంటూ వార్తలు వస్తున్నాయి.

## 'ఫిఫా' మాయలో పడిపోయా...

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నడుస్తున్న ఫిఫా ప్రపంచకప్ 2026 హడావుడి సామాన్యులనే కాకుండా సెలబ్రిటీలను కూడా ఎంతగానో ఆకర్షిస్తోంది. ఫిఫా ప్రపంచకప్ ముగింపు దశకు చేరుకుంటున్న వేళ.. ఫిఫా మాయలో సమయం తెలియకుండా పోతోందని ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫుట్‌బాల్ టోర్నమెంట్ టైమింగ్స్ వల్ల తన నిద్ర, రోజువారీ పనులు తలకిందులైనప్పటికీ, మ్యాచ్‌లు ఇస్తున్న కిక్ ముందు అవేవీ పెద్ద సమస్య కాదని ఆయన పేర్కొన్నారు. అర్ధరాత్రి, తెల్లవారుజామున జరిగే ఈ మ్యాచ్‌ల వల్ల తన దినచర్య పూర్తిగా తలకిందులైందని ఆయన తన తాజా బ్లాగ్‌లో రాసుకొచ్చారు. సమయం తెలియకుండా పోతున్నప్పటికీ ఈ ఆటను చూడటం, తమకు నచ్చిన జట్లను ప్రోత్సహించడం, పరాజయాల వేళ బాధపడటం ఒక గొప్ప అనుభూతిని ఇస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ టోర్నమెంట్‌లో ఎవరూ ఊహించని అండర్‌డాగ్స్ అద్భుతమైన ప్రదర్శనతో దిగ్గజ జట్లకు చుక్కలు చూపించడం అమితాబ్‌ను ఎంతగానో ఆకట్టుకుంది. ఫుట్‌బాల్ దిగ్గజాలు లీగ్ నుంచి నిష్క్రమిస్తుంటే.. అనామక జట్లు పోరాట పటిమతో గుర్తింపు సాధించడం తనను సంతోషపెట్టిందని బిగ్‌బీ పేర్కొన్నారు. క్లబ్ మ్యాచ్‌ల సమయంలో ఒకరితో ఒకరు తలపడే క్రీడాకారులు, దేశం కోసం ఆడేటప్పుడు మాత్రం విభేదాలు పక్కనబెట్టి ఒక్కటవుతున్నారు. దీనిని మన ఐపీఎల్ క్రీడాకారుల ప్రయాణంతో ఆయన పోల్చారు. విభిన్న ఫ్రాంచైజీల తరఫున ఆడిన ఆటగాళ్లు జాతీయ జట్టు కోసం ఏకమవ్వడం అనేది ఒక అద్భుతమైన వ్యక్తిత్వానికి నిదర్శనమని అమితాబ్ కొనియాడారు. ముఖ్యంగా.. కేవలం 17, 18 ఏళ్ల వయసున్న టీనేజర్లు దేశం తరఫున ఆడుతూ కోట్లాది మంది ఆశలను మోయడాన్ని చూసి అమితాబ్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 'ఆ వయసులో మనం ఏం చేస్తున్నాం?' అని ప్రశ్నించుకుంటే, తాము ఇప్పటి తరం యువతలా అస్సలు ఉండేవారం కాదనిపించింది. ప్రతి తరానికి ఒక ప్రత్యేకత ఉంటుంది. నేటి తరం పొందుతున్న అవకాశాలు, సాంకేతిక ప్రగతి ఎంతో గొప్పవని చెప్తూ.. యువత రాబోయే భవిష్యత్తును చూడటం తనకు ఎంతో తృప్తిని ఇస్తుంది' అని ఆశాభావం వ్యక్తం చేస్తూ బచ్చన్ తన బ్లాగ్‌ను ముగించారు. ప్రస్తుతం అమితాబ్ ప్రస్తుతం 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్ అయిన తన రాబోయే ప్రాజెక్ట్ షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.



చైతన్య రథం
# సినిమా
బుధవారం 15 జులై 2026 X




## చైనా మార్కెట్‌పై 'రామాయణ' నిర్మాతల దృష్టి

బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా నటిస్తున్న 'రామాయణ'చిత్రం మొదటి భాగం ఈఏడాది దీపావళి కానుకగా విడుదల కానుంది.నితీశ్ తివారీతెరకెక్కించిన ఈ సినిమానుప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలచేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఇందులో భాగంగా ఈనెల 24న మూవీ ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నారు. అదే సమయంలో చిత్ర బృందంతో వరల్డ్ టూర్ కూ సన్నాహాలు జరుగుతున్నట్టు సమాచారం.

ప్రస్తుతంభారతీయ సినిమాకు చైనా అతి పెద్ద మార్కెట్‌గా అవతరించింది. భాషతో నిమిత్తం లేకుండా భారతీయ చిత్రాలు చైనాలో సబ్ టైటిల్స్‌తో రిలీజ్ అయి మంచి వసూళ్లు సాధిస్తున్నాయి. అందుకే ఇప్పుడు ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ చైనా మార్కెట్ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. 'రామాయణ' దర్శక నిర్మాతలూ అందుకు మినహాయింపు కాదని తెలుస్తోంది.

'రామాయణ' చిత్రంలో సీతారాములుగా నటించిన సాయిపల్లవి, రణబీర్ కపూర్‌తో పాటు ఇందులో రావణాసురుడి పాత్రనుపోషించిన యశ్ సైతం ఈసినిమా విడుదలకుముందు చైనాలో పర్యటించబోతున్నారు. సెప్టెంబర్‌లో నాలుగు రోజులపాటు వీరి పర్యటన ఉండే అవకాశం ఉందని నిర్మాతలు చెబుతున్నారు. ఈ నాలుగు రోజుల్లోనే అక్కడోమీడియా సమావేశాన్ని ఏర్పాటు చేస్తారని తెలుస్తోంది. దీనితోపాటు అదే సమయంలో పింగ్‌యావో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'రామాయణ'చిత్రం స్పెషల్ స్క్రీనింగ్‌కు ప్లాన్ చేస్తున్నారట. ఇలా కేవలం చైనాలోనే కాకుండా మరి కొన్ని దేశాలలోనూ ఈ సినిమా ప్రమోషనల్ ఈవెంట్స్‌జరిగే ఆస్కారం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే భారతీయ ఇతిహాసమైన రామాయణం వివిధ రూపాలలో పలుదేశాలలో ప్రాచుర్యం పొందింది.ఇప్పుడు సినిమామాధ్యమంగానూ అది పండితులను, పామరులను చేరుకోవడంవిశేషం.మరి నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్న 'రామాయణ'కు గ్లోబల్ మార్కెట్‌లో ఎలాంటి స్పందన లభిస్తుందో చూడాలి.

## సినిమాలకు భాషతో సంబంధం లేదు



సినిమాలకు భాషతో సంబంధం లేదని నటుడు అడివి శేష్ అన్నారు. కథ బాగుంటే ప్రేక్షకులు కచ్చితంగా ఆదరిస్తారని చెప్పారు. ఒక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ఒకే భాషకు పరిమితమయ్యేలా సినిమాలు ఉండకూడదన్నారు. ఇప్పుడున్న ప్రేక్షకులు భాష రాకపోయినా కథ నచ్చితే.. ఇతర భాషా సినిమాలనూ ఆదరిస్తున్నారు. ఇప్పటికీ మనం సినిమాలను 'హిందీ సినిమా', 'తెలుగు సినిమా', 'తమిళ్ సినిమా'అనే పిలుస్తున్నాం.'పాన్-ఇండియా మూవీ' అనే పదాన్ని మాత్రం విడిగా వాడుతున్నాం. కథలను భాషా హద్దులతో కాకుండా ఇండియన్ స్టోరీస్‌గా స్వీకరించినప్పుడే అది పాన్-ఇండియా సినిమా అవుతుంది. ప్రేక్షకుల ఆలోచనా విధానాన్ని సినీ పరిశ్రమ అర్థం చేసుకోవాలి. ప్రేక్షకుల కోసం మంచి సినిమాలుతీయడం మాబాధ్యత. ఒక్క భాషకే పరిమితం కాకుండా దేశమంతాచూసే సినిమాలు చెయ్యాలి"అని అడివి శేష్ అన్నారు. ఇక,ఆయన తదుపరిచిత్రం వినయ్‌కుమార్ సిరిగినీడి దర్శకత్వంలో వస్తున్న స్పై యాక్షన్ థ్రిల్లర్'గూఢచారి2'లో కనిపించనున్నారు.

## వేంకటేశ్వర స్వామిగా రాజేంద్రప్రసాద్

రాజేంద్రప్రసాద్, శ్రీకాంత్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'మిస్టర్ మిడిల్ క్లాస్'. జి. నాగేశ్వరరావు దర్శకత్వం వహించిన ఈ సినిమా జులై 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇందులో వేంకటేశ్వరస్వామిగా రాజేంద్రప్రసాద్ నటించగా.. భక్తుడిగా శ్రీకాంత్ కనిపించి ఆకట్టుకున్నారు.




## బాధకు కన్నీళ్లే కొలమానం కాదు...



ఆత్మీయులు చనిపోయిన బాధ అనేది గుండె లోతుల్లో ఉంటుందని, కేవలం బయటకు కనపడే కన్నీటిలోనే ఉండదని దిగ్గజ గాయని, దక్షిణాది గాన కోకిల ఎస్.జానకి మనవరాలు అప్సర అన్నారు. స్వర సామ్రాజ్ఞి ఎస్ జానకి గత శనివారం కన్ను మూసిన సంగతి తెలిసిందే! ఆదివారం ఆమె అంత్యక్రియలు చిన్న మనవరాలు అప్సర విద్యుల నిర్వహించారు. అయితే అంత్యక్రియల సమయంలో అప్సర ఫొటోలు వైరల్ కాగా కొందరు ట్రోల్ చేశారు. 'నాన్నమ్మ మరణిస్తే కనీసం బాధ లేదని' ఆమెపై కామెంట్స్ చేశారు. దీనిపై బదులిస్తూ అప్సర సుదీర్ఘ పోస్ట్ చేశారు. నాన్నమ్మకు ఈ ప్రపంచంలో అత్యంత ఇష్టమైన వ్యక్తి మా అక్క వర్ష. ఒక మాటలో చెప్పాలంటే ఆమె అంటే ప్రాణం. వాళ్లిద్దరూ ఒకేలా ఉండేవారు. మాట్లాడటం, ఆలోచించే తీరు అన్నీ ఒకేలా ఉంటాయి. ఒకరి కోసం ఒకరు పుట్టారా అనేలా ఉండేవారు. నాన్నమ్మ మరణం తర్వాత నేను చేసిన కార్యక్రమాలన్నీ మా అక్కే చేయాలి. ఆ స్థానం తనదే. కానీ దురదృష్టవశాత్తు ఆమె 2023లో కన్నుమూసింది. ఆ బాధ నుంచి మేం ఇప్పటికీ బయటకు రాలేదు. ఇప్పుడు వర్ష చేయాల్సిన బాధ్యతలను నేను ఎంత బాధతో నిర్వహించానో నాకు, నా మనసుకి మాత్రమే తెలుసు. అయితే ఇప్పుడు నాకు కాస్త ఓదార్పునిచ్చే విషయం ఏంటంటే.. అక్క, నాన్నమ్మ పైన కలిసి ఉంటారనే భావన నా బాధను కాస్త తగ్గించింది. ఒక మనిషిని కోల్పోయినప్పుడు వచ్చే దుఃఖం కొన్ని రోజుల్లో మాయమయ్యేది కాదు. జీవితకాలం బాధ అది. గడిచిన రెండు మూడు రోజుల్లో నన్ను చాలామంది ట్రోల్ చేశారు. నానమ్మ పోతే కనీసం ఏడవలేదని నాపై కామెంట్స్ చేస్తున్నారు. నా కళ్లల్లో నీరు కనిపించకపోవచ్చు. హృదయంలో బాధ ఎంతగా ఉందో నాకు తెలుసు. దయచేసి కళ్లకు కనిపించని కన్నీళ్లతో మా బాధను ముడిపెట్టొద్దు. మరణాన్ని ఒక లోతైన ఆధ్యాత్మిక కోణంలో అర్థం చేసుకోవాలని నానమ్మ ఎప్పుడూ చెబుతుండేది. నా అనుభవాలు నన్ను ఎంతో బలంగా చేశాయి. అసలు ఎదుటి వారి జీవితాల్లో ఏం జరుగుతుందో తెలియని వారు.. ఇష్టం వచ్చినట్లు అభిప్రాయాలు చెప్పడం చూస్తుంటే బాధగా ఉంది. మా నానమ్మ చాలా మంచి వ్యక్తి. మా అక్క కూడా అంతే. వాళ్లిద్దరూ మమ్మల్ని వదిలి వెళ్లారన్నదాని కంటే.. వారు స్వర్గంలో కలిశారనేది నాకు ఓదార్పునిస్తుంది' అని అప్సర పేర్కొన్నారు.

## ఆ సంస్థతో ఎన్టీఆర్‌కు సంబంధం లేదు..



ఎన్టీఆర్ అభిమాన సంఘం పేరుతో ప్రచారం చేస్తూ, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ 'RAW NTR' సంస్థ గురించి ఎన్టీఆర్ అధికారిక బృందం స్పందించింది. ఈ సంస్థ పేరుతో ఎన్టీఆర్ రాజకీయ రంగ ప్రవేశం, ఊరు-వాడ కార్యక్రమం అంటూ మంగళవారం ఓ లేఖ సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే! దీంతో ఆ సంస్థతో ఎన్టీఆర్‌కు ఏ సంబంధం లేదని తారక్ వ్యక్తిగత బృందం అధికారికంగా ప్రకటించింది. ఎన్టీఆర్ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తోన్న సంస్థకు తారక్‌కు ఎలాంటి సంబంధం లేదని ఓ లేఖ విడుదల చేశారు.

'RAW NTR' పేరుతో నిర్వహిస్తున్న కార్యకలాపాల గురించి మా దృష్టికి వచ్చాయి. ఆ సంస్థతో మాకెలాంటి సంబంధం లేదు. ఎన్టీఆర్‌తో సంబంధం ఉన్నట్లుగా ప్రజల్లో భావన కలిగించేలా ఆ సంస్థ వ్యవహరిస్తోంది. ఆయన తరఫున ప్రాతినిధ్యం వహించే హక్కు దానికి లేదు. ఎన్టీఆర్‌కు సంబంధించిన సేవా, ప్రజా సంక్షేమ కార్యక్రమాల వివరాలు కేవలం వ్యక్తిగత లేదా ఆయన అధికారిక బృందం ద్వారా మాత్రమే వెల్లడవుతాయి. అనధికార వ్యక్తులు, సంస్థలు ద్వారా జరిగే ప్రచారాన్ని పరిగణనలోకి తీసుకోకండి. అన్ని అపోహలు, వదంతులు, ఊహాగానాలకు ముగింపు పలుకుతారని ఆశిస్తున్నాం. డిజిటల్, సోషల్ మీడియా వేదికలు అభిమానులు, శ్రేయోభిలాషులు ధృవీకరించని సమాచారాన్ని ప్రచారం చేయకుండా అధికారిక వర్గాల ద్వారా విడుదలయ్యే సమాచారాన్నే నమ్మాలని విజ్ఞప్తి చేస్తున్నాం' అని ఎన్టీఆర్ కార్యాలయం నుంచి విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.

ప్రస్తుతం తారక్ 'డ్రాగన్' మూవీతో బిజీగా ఉన్నారు. ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్ ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. వచ్చే ఏడాది జూన్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని తర్వాత త్రివిక్రమ్ దర్శకత్వంలో ఎన్టీఆర్ నటించనున్నారు. కార్తికేయుని కథాంశంతో భారీ బడ్జెట్‌తో దీనిని రూపొందించనున్నారు.

## విజయ్ కోసం వెనక్కి తగ్గిన కుమారుడు

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ 'సిగ్మా'తో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. విజయ్ సినిమా కోసం సంజయ్ తన సినిమాను వాయిదా వేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. విజయ్ హీరోగా నటించిన 'జన నాయగన్' జులై 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఏడు నెలల నిరీక్షణ అనంతరం వస్తోన్న ఈ సినిమా కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. దీనికి లైన్ క్లియర్ చేయడం కోసం సంజయ్ తన సినిమాను వాయిదా వేసుకుంటున్నారని సమాచారం.

సందీప్ కిషన్ కథానాయకుడిగా రూపొందిన 'సిగ్మా' చిత్రాన్ని జులై 31న విడుదల చేయాలని మొదట భావించారు. అయితే 'జన నాయగన్' జులై చివరి వారంలో వస్తుండటంతో.. సిగ్మా విడుదలను ఆగస్టుకు వాయిదా. వేసినట్లు సమాచారం. గతంలో సంజయ్ ఈ చిత్రం గురించి మాట్లాడుతూ.. ఇది తన జీవితంలో ఎంతో ప్రత్యేకమైన సినిమా అని చెప్పారు. ఆగస్టులో పెద్ద సినిమాలేవీ లేకపోవడంతో అప్పుడు రావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక అప్డేట్ రావాల్సి ఉంది.



### నటుడిగా సంజయ్..

ఇక విజయ్ కుమారుడు సంజయ్‌కు సంబంధించిన మరో వార్త కూడా వినిపిస్తోంది. కేవలం దర్శకుడిగానే కాకుండా త్వరలోనే నటుడిగా కూడా వెండితెరకు పరిచయం కానున్నట్లు సమాచారం. ప్రముఖ నిర్మాత జీకేఎమ్ తమిళ్ కుమారన్ తన సొంత బ్యానర్‌పై సంజయ్‌ను హీరోగా పరిచయం చేయనున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. విజయ్ సినిమాల నుంచి వైదొలగిన నేపథ్యంలో ఆయన కుమారుడు వెండితెరకు పరిచయం కానున్నట్లు వార్తలు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.